ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



16

భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం 2 ఆగస్టు 2017



పడమటనర్సాపురంలో నిర్మిస్తున్న డబుల్ ఇళ్లు

ఆంధ్రజ్యోతి నిఘా

కట్టు తప్పుతోంది!

- 'డబుల్' నిర్మాణాల్లో నాణ్యతకు మంగళం
- నాసిరకమైన ఇసుక, ఇటుక వాడకం
- వాటర్ క్యూరింగ్ అంతంతే
- కానరాని అధికారుల పర్యవేక్షణ..
- కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం
- ప్రజల గగ్గోలు.. నీరుగారుతున్న సర్కారు లక్ష్యం

53 గ్రేడ్‌కు బదులు 43 గ్రేడ్ సిమెంట్ వాడకం.. వాగుల్లో లభించే ఇసుక వినియోగం.. నాసిరకమైన ఐరన్‌తో ఫిల్లర్ల నిర్మాణం.. వాటర్ క్యూరింగ్ లేదు.. అధికారుల పర్యవేక్షణ లేదు. వెరసి కాంట్రాక్టర్లు ఆడిందే ఆట.. పాడిందే పాట.. ఇదీ జిల్లాలో 'డబుల్' ఇళ్ల పనులు జరుగుతున్న తీరు.. ఫలితంగా సర్కారు లక్ష్యం పక్కదారి పడుతోంది. ప్రజల ఆవేదన అరణ్యరోదనేగానే మిగులుతోంది.

-జూలూరుపాడు

11



చర్లలో నాసిరకమైన ఇటుకలను వినియోగిస్తున్న దృశ్యం



ఈ ప్రైవేట్ ఆసుపత్రిలో ఓ ప్రభుత్వ వైద్యుడు సేవలిందిస్తున్నారు

ఆంధ్రజ్యోతి పరిశీలన

వైద్యులు.. అతిథులు!



- ప్రైవేట్ ప్రాక్టీస్‌కే మొగ్గు
- ప్రభుత్వ ఆసుపత్రులపై చిన్నచూపు
- వైద్యారోగ్యశాఖ మంత్రి ఆదేశించినా మారని పనితీరు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రోగులు

ప్రభుత్వం నెలానెలా రూ.వేలల్లో జీతాలు చెల్లిస్తున్నా వైద్యాధికారుల తీరు మారడం లేదు. సర్కారు ఆసుపత్రుల్లో సేవలను గాలికి వదిలేసి సొంత దవాఖానాల్లో ప్రాక్టీస్‌కు మొగ్గు చూపుతున్నారు. దీంతో రోగులు ఇబ్బందిపడుతున్నారు. మంగళవారం 'ఆంధ్రజ్యోతి' ప్రభుత్వ ఆసుపత్రులను పరిశీలించగా పలు విస్మయకర వాస్తవాలు వెలుగు చూశాయి. ఇటీవల వైద్యారోగ్యశాఖ మంత్రి చివాట్లు పెట్టినా పనితీరు మారకపోవడం పరిస్థితి తీవ్రతను తేటతెల్లం చేస్తోంది.

-ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం

11



వ్యసనమే ఆట!

- ఇష్టానుసారంగా నిద్రమాత్రల వినియోగం
- అదనపు 'నిషా' కోసం ఇంజక్షన్లు, టానిక్‌లు
- బానిసవుతున్న ఇరు జిల్లాల యువత

8

ముఖ్యమంత్రి ఆమోదిస్తే...

- మారనున్న భద్రాద్రి రామాలయ రూపు రేఖలు
- చుట్టూ ఆలయాలకు మార్పులు, చేర్పులు
- రామ భక్తుల్లో హర్షాతిరేకాలు
- చిత్రకూట మండపాన్ని తొలగించే అవకాశం

9

పూజకు పూలేవీ?

- రామయ్యకు ఆర్థిక ఆంక్షలు
- రూ. కోట్ల ఆదాయమున్నా కుసుమాలు కరవు
- పొదుపు మంత్రం పాటిస్తున్న దేవస్థానం
- నాలుగు నెలలుగా చెల్లింపులు బంద్
- పలుమార్లు సరఫరా నిలిపివేసిన కాంట్రాక్టర్?



16



బరితెగింపు!

- వేళ్లూనుకున్న రుణమాయ
- పలు బ్యాంకుల్లో అక్రమాల ఆనవాళ్లు
- రూ.లక్షల్లో మొదలై.. రూ.కోట్లకు చేరిన కుంభకోణం
- సత్తుపల్లి 'ఐవోబీ' ఉదంతంతో కదిలిన డొంక
- 2014లోనే బీజం..

6

ట్యూషన్లు చెప్పి చదువుకున్నా..

అడ్డూరి సత్యప్రసాద్, ఎస్‌డీఈ, ఖమ్మం



ఇంటర్వ్యూ Interview

- ఖమ్మం మామిళ్లగూడెం

'మాది పూర్తిబీదకుటుంబం. నాన్న పౌరోహిత్యం చేస్తే ఎనిమిది మంది సభ్యులం ఆధారపడేవాళ్లం. ఆయన కష్టాన్ని దగ్గరగా చూశా. అందుకే 7వతరగతి నుంచే ట్యూషన్లు చెప్పేవాణ్ని...రూ. 300లతో నా అవసరాలను తీర్చుకునే వాణ్ని " అంటూ తన బాల్యస్మృతులను పంచుకున్నారు బీఎస్‌ఎన్‌ఎల్ ఎస్‌డీఈ అడ్డూరి సత్యప్రసాద్. సత్తుపల్లి మండలం సిద్దారం గ్రామానికి చెందిన సత్యప్రసాద్ బాల్యం నుంచే అనేక ఆటుపోటులు ఎదుర్కొని ఉన్నత చదువులు చదివానని చెప్పారు. 'ఆంధ్రజ్యోతి'తో ఆయన చిన్నప్పటి అనుభవాలను పంచుకున్నారు. ఆయన చెప్పిన వివరాలు ఆయన మాటల్లోనే....!

ట్యూషన్ డబ్బులతో చదువుకున్నా

లెక్కలంటే అమితమైన ఇష్టం. ఏడో తరగతి నుంచే హోంట్యూషన్లు చెప్పేవాణ్ని. ఏటా కనీసం రూ 50వేలు వచ్చేవి వాటితో నాన్నకు తోడుగా.. నా చదువుకు కావాల్సిన సొమ్మును సంపాదించకునే వాణ్ని అలా నాన్నకు చేదోడు వాదోడుగా ఉంటూ నా ఉన్నత చదువు సాగింది. 1989లో ఖమ్మం జిల్లా నుంచి ఎమ్మెస్సీలో సెంట్రల్ వర్సిటీలో సీటు సంపాదించిన మెదటి వ్యక్తిగా నాకు గుర్తింపు వచ్చింది. అలిండియా స్థాయిలో పదోర్యాంకు లభించింది.

గురువుల తోడ్పాటు కూడా ..

నాకు చదువు చెప్పేటప్పుడే లక్ష్మణ్ ఇంగ్లీషు మాస్టారు నాకు కావాల్సిన స్కూల్ ఫీజులన్నీ తానే కట్టేవాడు. ఆయన స్ఫూర్తితో.. సహకారంతోనే పదోతరగతి వరకు చదువుకోగలిగాను...బాల్యం నుంచే వివేకానంద స్వామి అంటే మహా ఇష్టం.. ఆయన పుస్తకాలను బాగా చదివే వాణ్ని అందుకే ఆయన ఆశయాలన్నా ఎంతో ఇష్టం ఆయన చెప్పిన విధంగానే పనిని ఇష్టపడి చేస్తుంటా.

ప్రొఫెసర్‌ను కావాలనుకున్నా...!

ట్యూషన్లు చెప్పిన అల వాటుతో నాకు బోధన రంగంపై మక్కువ ఏర్పడింది. ఎమ్మెస్సీ చేసిన తర్వాత ప్రొఫెసర్‌ను అవ్వాలని అనుకున్నా.. కానీ డిగ్రీ చేస్తుండగానే బీఎస్ఎన్ఎల్‌లో జేటీవోగా ఎంపికయ్యాను.

ఉద్యోగంలో చేరాకే పెళ్లి..

ఉద్యోగంలో చేరిన తర్వాతే వివాహం అయ్యింది. నా జీవితంలో ఉద్యోగం ఎంతటి మార్పు తెచ్చిందో నా సహధర్మచారిణి వచ్చిన తర్వాత కూడా అనేక మార్పులు వచ్చాయి. ఆమె రాకతో మాకుటుంబం ఉన్నతంగా మారింది.

పబ్లిక్‌వాయిస్ PUBLIC VOICE



గ్యాస్ సబ్సిడీ తుస్


వినియోగదారులకు గుది'బండ'

క్రమంగా రాయితీ ఎత్తివేతపై

ప్రజల మనోగతం

ఓవైపు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతుంటే మరోవైపు వంట గ్యాస్ గుది బండగా మారనుంది. కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేసి ప్రతీ నెల రూ.నాలుగు చొప్పున పెంచుతూ పోతుందని.. ఈ నిర్ణయం వచ్చే ఏడాది మార్చిలోపు అమలు అవుతుండటంతో గ్యాస్‌బండ వినియోగదారులకు పెనుభారమవుతోంది. దిగువ, మధ్య తరగతి కుటుంబాలకు సబ్సిడీ ఎత్తివేస్తే పెరిగే ధరలకు గ్యాస్‌ను వినియోగించుకునే పరిస్థితి కనపడటం లేదు. ఈ నేపథ్యంలో పలువురి మనోగతం..

- నెట్‌వర్క్



వంటింట్లో బ్లోఔట్



సబ్సిడీ ఎత్తివేయాలనుకోవడం తగదు..

నిరుపేదలకు అందాల్సిన గ్యాస్ సబ్సీడీని ఎత్తివేయడం సరైంది కాదు. దీని వలన బయట మార్కెట్లో రేటు అధికంగా పెరుగుతుంది. దీంతో గ్యాస్ దొరకడం కష్టతరమవుతుంది. ప్రభుత్వాలు ఎన్నికలకు ముందేమో అనేక రాయితీలు, వరాలు ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని ఎత్తివేస్తూ ప్రజలపై మరింత భారాన్ని మోపుతున్నారు.

- గణేష్,వ్యాపారి, ఖమ్మం



ధరల నియంత్రణ లేదు.. మళ్లీ ఇదో భారం

ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరుస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేసే ఆలోచనను విరమించుకోవాలి. సబ్సిడీ ఉంటే నిరుపేదవర్గాలకు గ్యాస్ వినియోగం సులభం అవుతుంది. కేంద్ర నిర్ణయాలు మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు ఉంటున్నాయి.

అనుమాల వాసు, హోటల్ నిర్వాహకులు, కొత్తగూడం



భారమే అయిన తప్పదు మరీ..

ఇప్పటికే గ్యాస్ ధరలు పెరిగి వినియోగదారుడికి భారం అవుతున్నాయి. గ్యాస్‌పై ఇంతకాలం సబ్సిడీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఒకేసారి దాన్ని ఎత్తివేసి గ్యాస్ ధరలు పెంచుతూ ప్రజలపై భారం మోపుతోంది. కేంద్ర నిర్ణయం వెనుక ప్రజల స్థితిగతులను అంచనా వేయాల్సి ఉంది. సిలెండర్లపై సబ్సిడీని కొనసాగిస్తే ప్రజలపై భారం లేకుండా ఉంటుంది.


- సోమరాజు మనోహర్, గ్యాస్ డీలర్, కొత్తగూడెం



నిరుదపేదల నోట్లో మట్టికొడుతున్నారు

రేషన్ దుకాణాల్లో పప్పులు, కిరోసిన్, పంచదార నిత్యావసరాలను తొలగించి భారం మొపారు. తాజాగా సర్కారు గ్యాస్‌పై రాయితీని ఎత్తివేసి మరింత భారంగా చేస్తున్నారు. పెద్ద కంపెనీలకు అనేక రాయితీలు ఇస్తున్న పాలకులు పేదత విషయంలో మాత్రం వివక్ష చూపుతోంది. ఇక నిరుపేదలు మరింతగా ఇబ్బందులు పడే రోజులు కనిపిస్తున్నాయి.

- మున్నీ, గృహిణి, ఖమ్మం



బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా చూడాలి

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలులో ఉంటేనే బయటి మార్కెట్లో రేట్లు అదుపులో ఉంటాయి. ప్రభుత్వం రాయితీలు ఎత్తివేస్తే బయట మార్కెట్లో రేట్లు పెరగడంతోపాటు బ్లాక్ మార్కెట్ పెరిగిపోతుంది. ప్రభుత్వాలు ముందుగా దీన్ని నివారించాలి. రాయితీలు ఎత్తివేస్తూ నిరుపేదల కడుపుకొడుతున్నారు. ఇది సరైంది కాదు.

ప్రేమలత, గృహిణి, ఖమ్మం



కొనలేం.. తినలేం..

ఒక పక్క చూస్తే ప్రస్తుతం పేదవారి నుంచి మధ్యతరగతి కుటుంబాలు పెరిగిన ధరలకు అనుగుణంగా జీవించే పరిస్థితి కనపడటం లేదు. ధరలు పెరగడమే కాకుండ మార్కెట్లో కూరగాయల ధరలు సైతం మండుతున్నాయి. ఎంతో పొదుపుగా వాడుకుంటున్న గ్యాస్‌ను ప్రజలకు భారం అయ్యే పరిస్థితి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఎదురవుతుంది.

- షాహెదా, గృహిణి, కొత్తగూడెం



గ్యాస్‌ధరలు తగ్గించేది పోయి పెంచితే ఎలా..

ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణలో విఫలమవుతున్నాయి. చాలీ చాలని వేతనాలతో మధ్య తరగతి కుటుంబాలు బతుకీడుస్తున్న సందర్భంలో ప్రస్తుతం గ్యాస్ సిలెండర్‌పై సబ్సిడీ ఎత్తివేసి కేంద్ర ప్రభుత్వం చమురు సంస్థలకు అప్పగించి నెలలవారీగా ధరలు పెంచడం భారమే. ప్రభుత్వం ఈ ఆలోచనను విరమించుకోవాలి.

-రజిత, గృహిణి, కొత్తగూడెం



వినియోగదారులపై అంతగా భారం ఉండదు

ప్రభుత్వం వంటగ్యాస్‌పై రాయితీని ఎత్తివేయడం మూలంగా వినియోగదారునికి అంతగా నష్టమేమీ ఉండకపోవచ్చు. ఎందుకంటే రాయితీ సొమ్ము మాత్రమే తగ్గుతుంది కానీ సిలెండర్ ధర మాత్రం పెరగదనే చెప్పాలి. దీనిపై అంతగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

కటకం రాము, గ్యాస్ డీలర్, ఖమ్మం

మైనార్టీ యువకుల ఉపాధికి ఉచిత శిక్షణ

కొత్తగూడెం టౌన్: రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ హైదరాబాద్‌లో నిరుద్యోగ మైనార్టీ యువకులకు వివిధ ఉపాధి రంగాల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అర్హత కలిగి ఆసక్తి నిరుద్యోగ యువతీ, యువకులు బయోడేటాతో దరఖాస్తులను కొత్తగూడెం పాత డిపో వద్ద ఉన్న జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి కార్యాలయంలో ఈ నెల 10తేదీ లోపు దరఖాస్తులు ఇవ్వాలని తెలిపారు. వివిధ కోర్సుల్లో ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ● ఐటీ స్కిల్స్ (వసతి సౌకర్యం లేదు) కాల పరిమితి మూడు నెలలు, విద్యార్హత 10వ తరగతి నుంచి ఎంటెక్ వరకు. వయస్సు 18నుంచి 35 సంవత్సరాల వరకు. ● సెక్యూరిటీ సిస్టమ్స్ (వసతి సౌకర్యం లేదు) కాలపరిమితి 400రోజులు విద్యార్హత 10వ తరగతి నుంచి ఎంటెక్ వరకు. వయస్సు 18నుంచి 35 సంవత్సరాల వరకు. ● కన్‌స్ట్రక్షన్స్ కోర్సు (వసతి సౌకర్యం లేదు) కాలపరిమితి 400రోజులు విద్యార్హత 5 నుంచి 10వ తరగతి, ఐటీఐ, వయస్సు 18నుంచి 35 ఏళ్లు. ● - లైట్, హెవీ మోటార్ వాహనాల డ్రైవింగ్ శిక్షణ (వసతి సౌకర్యంలేదు) కాలపరిమితి 30రోజులు విద్యార్హత 10వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు, వయస్సు 18నుంచి 35 సంవత్సరాల వరకు. ● పారామెడికల్ కోర్సులు (వసతి సౌకర్యం లేదు) కాల పరిమితి 4నెలలు, విద్యార్హత 10వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు. వయస్సు 18నుంచి 35 ఏళ్ల వరకు ● ప్లాస్టిక్ అండ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ (వసతి సౌకర్యం ఉంది) కాల పరిమితి 3నెలలు, విద్యార్హత 10వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు. వయస్సు 18నుంచి 35 ఏళ్ల వరకు. ● ప్రీ ప్రైమరీ టీచర్స్ ట్రైనింగ్ (వసతి సౌకర్యం లేదు) కాల పరిమితి మూడు నెలలు, విద్యార్హత డిగ్రీ, వయస్సు 18నుంచి 35 ఏళ్ల వరకు

● బ్యూటీషియన్ కోర్సు (వసతి సౌకర్యం లేదు) కాల పరిమితి మూడు నెలలు, మైనార్టీ మహిళలు మాత్రమే. వయస్సు 18నుంచి 35 ఏళ్ల వరకు అర్హులు.

సాక్షాత్తు విష్ణుమూర్తి నక్షత్రమే..!



అశ్వారావుపేట రూరల్: శ్రవణా నక్షత్రాన్ని సాక్షాత్తు విష్ణుమూర్తి జన్మనక్షత్రంగా పిలుస్తారు. ఈమాసంలోనే వేదాధ్యాయం, బ్రహ్మాచారులకు ఉపకర్మ అనే సంస్కారాన్ని నిర్వహిస్తారు. ఆనాటి నుంచి గురువు దగ్గర వేదాలు నేర్చుకోవటం ప్రారంభించారు. శ్రవణం అనగా వినటం అనే అర్థం కూడా ఉండటంతో వేదాలు విని వల్లె వేస్తారు. శ్రావణ శని వారాల్లో నేటికి చాలామంది గోపాలం పేరిట బ్రహ్మాచారులను సాంప్రదాయ దుస్తులతో ఏడు మంది ఇంటికి వెళ్లి గోవింద నామాలు చెప్పి భిక్షను స్వీకరిస్తారు.

మినీ లోకం



నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

● రాష్ట్ర ఓపెన్ స్కూలు డైరెక్టర్ బాలయ్య,

అశ్వాపురం: నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర ఓపెన్ స్కూలు డైరెక్టర్ బాలయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి హయగ్రీవాచారి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సీతారాంపురం జడ్పీ హైస్కూల్లో కె-యాన్ ద్వారా డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఉపాధ్యాయుల హాజరు పట్టికలను తనిఖీ చేశారు. పాఠశాలల్లో వసతులు, విద్యార్థుల హాజరు ప్రతిభను పరిశీలించారు. ఉపాధ్యాయుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ విద్యామిషన్ ప్రాజెక్టు అధికారి రవికుమార్, మండల విద్యాశాఖ అధికారి రమణ, ఏఎంసీ చైర్మన్ హనుమంతు, సభ్యుడు రాంబాబు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కస్తూర్బాను సందర్శించిన జాయింట్ డైరక్టర్

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం కస్తూర్బాగాంధీ బాలికల విద్యానిలయాన్ని వయోజన విద్యాశాఖ సంయుక్త సంచాలకుడు వైబాలయ్య మంగళవారం సందర్శించారు. విద్యార్థులకు వసతి సదుపాయం, అదనపు ఏర్పాట్ల అవసరంపై చర్చించారు. మెనూ అమలు, విద్యాబోధన వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్యా సామర్థ్యం పెరగకపోవడాన్ని ప్రశ్నించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు సత్యనారాయణ, డీఈవో హయగ్రీవాచార్య, ఎంఈవోలు సమ్మయ్య, జయరావు, కేజీబీవీ సమన్వయ కర్తరాజా, ఎస్‌వో లలిత, ఆర్‌వీఎం ఈఈ, ఏఈ రాజగోపాల్ పాల్గొన్నారు.



దుమ్ముగూడెం కస్తూర్బా పాఠశాలలో మాట్లాడుతున్న బాలయ్య

ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలి

శాస్త్రీయ విధానంలో బోధించాలి ● బాల విజ్ఞాన మేళాలో పలువురు వక్తలు



మాట్లాడుతున్న ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ శ్రీరామ్మూర్తి



హాజరైన విద్యార్థులు

కొత్తగూడెం అర్బన్: శాస్త్రీయ విధానంలో తరగతి బోధన జరగాలని, చిన్నతనం నుంచే విద్యార్థుల్లో ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోలని, ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ శ్రీరామ్మూర్తి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.శ్రీనాథ్, ప్రొఫెసర్ సత్య ప్రకాశ్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం పరిధిలోని లక్ష్మీదేవిపల్లి మండలం, రేగళ్ల ఆశ్రమ పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక, విజ్ఞాన ప్రసార్ (న్యూఢిల్లీ) ఆధ్వర్యంలో బాలవిజ్ఞాన మేళాను ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ శ్రీరామ్మూర్తి జ్యోతి ప్రజ్వలనంచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. పరిశీలన, ఆలోచన, ప్రశ్నించేతత్వం, సమస్యకు పరిష్కార మార్గం తెలుసుకునే ఆసక్తి విద్యార్థుల్లో పెంపొందించాల్సిందిగా కోరారు. శాస్త్రీయతత్వాన్ని అభివృద్ధి చేయడానికే జనవిజ్ఞాన వేదిక పని చేస్తోందని, దేశం మొత్తం మీద బాలవిజ్ఞాన మేళకోసం 150 పాఠశాలలు ఎంపిక చేయగా తెలంగాణ రాష్ట్రంలో 10 పాఠశాలలు ఎంపిక చేసినట్లు జేవీవి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ తెలిపారు. బాలవిజ్ఞాన మేళ మూఢనమ్మకాలు, ఆరోగ్యం, అవగాహన, ప్రశ్నించేతత్వాన్ని, అభివృద్ధి చేయడం అనే నాలుగు అంశాలపై దృష్టి పెట్టిందన్నారు. తెలిపారు. సదస్సులో జిల్లా సైన్స్ అధికారి చలపతిరాజు, ఎటీడబ్ల్యూ లక్ష్మణ్‌బాబు, జేవీవీ రాష్ట్ర కార్యదర్శి టి.రాజా, ఎ. కస్తూరి, ఎం. అరుణ్‌కుమార్, ఎడ్యుకేషనల్ కన్వీనర్ ఎల్‌వి. రెడ్డి, సోషల్ జస్టేస్ కన్వీనర్ సర్వేశ్వరరావు, జిల్లా ఆర్గనైజర్ అధ్యక్షుడు ఆర్.వెంకటేశ్వరరావు, కార్యదర్శి వీరభద్రం పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో ఎందుకింత జాప్యం..?

● పర్యాటకశాఖ సీఎండీ కృష్ణన్ సాంగ్ చూ



కిన్నెర పర్యాటక పనులను పరిశీలిస్తున్న కృష్ణన్ సాంగ్ చూ

పాల్వంచ రూరల్: పర్యాటక అభివృద్ధి కోసం కేంద్రం నుంచి వచ్చిన నిధులతో చేపట్టిన పనుల్లో ఎందుకు జాప్యం జరుగుతోందని తెలంగాణ పర్యాటక టూరిజం సీఎండీ కృష్ణన్ సాంగ్‌చూ అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం కిన్నెరసాని పర్యాటక కేంద్రాన్ని సందర్శించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు పర్యాటక కేంద్రం పనుల గురించి సీఎండీకి వివరించారు. తొలుత పుట్‌కోర్టు పనులను చూశారు. అక్కడి పనులు పునాదుల వరకే ఉండటంతో ఈ పనులు ఎంతకాలం మొదలు పెట్టారని అడిగారు. అక్కడి నుంచి అద్దాల మేడ, కాటేజీ పనులను పరిశీలించారు. అనంతరం పంచాయతీరాజ్ అధికారులతో మాట్లాడారు. తెలంగాణలో పర్యాటక కేంద్రాలను అభివృద్ధిపర్చి టూరిజాన్ని విస్తృతపర్చేందుకు ప్రణాళిక బద్ధంగా చేస్తున్నామన్నారు. ఆమె వెంట పంచాయతీరాజ్ ఈఈ రామచంద్రయ్య ఉన్నారు.

తల్లిపాలు పిల్లలకు శ్రేష్ఠమైనవి

● జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత



సదస్సులో మాట్లాడుతున్న గడిపల్లి కవిత

కొత్తగూడెం టౌన్: తల్లిపాలు పిల్లలకు శ్రేష్టమైనవని ఖమ్మం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత చెప్పారు. మంగళవారం కొత్తగూడెం మునిసిపల్ కార్యాలయంలో జరిగిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని జరిగిన సదస్సులో ఆమె మాట్లాడారు. పిల్లలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు తల్లిపాలనే పట్టించాలన్నారు. గర్భిణులు మందులు వాడేప్పుడు తప్పని సరిగా ఆ ప్రాంతంలో ఉన్న వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలన్నారు. పౌష్టికాహారాన్ని తీసుకున్నప్పుడు ఆరోగ్యవంతులైన పిల్లలు జన్మిస్తాన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ షఫీఉల్లా, ఐసీడీఎస్ పీడీ ఝాన్సీలక్ష్మి, డాక్టర్ సిరి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
4
పినపాక
బుధవారం 2 ఆగస్టు 2017

రైతు కుటుంబానికి ఆర్థిక సాయం

బూర్గంపాడు: బూర్గంపాడు మండల పరిధిలోని పినపాక పట్టీనగర్ గ్రామానికి చెందిన కారం పిచ్చిబాబు ఆరోగ్యంతో గత కొద్ది రోజుల క్రితం మరణించారు. మంగళవారం పీఏసీఎస్ ఛైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి కుటుంబ సభ్యులకు రూ.50 వేల ఆర్థిక సాయం అంద జేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మేనేజరు వసుమతి, సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, సీఈవో ప్రసాద్, కార్యదర్శులు తిరుపతిరెడ్డి, అమర్ పాల్గొన్నారు.

సినిమాలు

మణుగూరు

- సత్యభాస్కర — గౌతమ్‌చంద్
- సీతారామ — ఫిదా

పినపాక మండల అధికారుల సమాచారం

తహసీల్దార్:9652528386

ఎంపీడీవో : 9440906951

ఎంఈవో : 9959087110

సీఐ బయ్యారం : 9440795328

ఎస్ఐ, కరకగూడెం:9440904284

ఎస్ఐ బయ్యారం:9440904283

రేంజ్ అధికారి : 9440816277

విద్యుత్ ఏడీఈ : 9440811536

వెలుగు ఏపీఎం : 9704789715

సీడీపీవో : 7095556826

పీఆర్ ఏఈ : 9959156956

ఇరిగేషన్ ఏఈ : 9652177622

ఐటీడీఏ ఏఈ : 8142574999

వ్యవసాయాధికారి : 72888942

మునిసిపాలిటీలో మూడోవిడత హరితహారం

మొక్కలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం ● ప్రతీ మొక్కను సంరక్షించాలని పిలుపు



మణుగూరులో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే



పినపాకలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే

మణుగూరు రూరల్: మణుగూరు మునిసిపల్ కార్యాలయంలో మంగళవారం మూడో విడత హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. భవిష్యత్ తరాలకు ప్రకృతి వనరులు అందాలని, భూగర్భజలాలను కాపాడలన్న ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ వందల కోట్లు ఖర్చు పెట్టి హరితహారం కార్యక్రమం చేపట్టారన్నారు. తెలాంగాణాలో గ్రీనరీని పెంచేందుకు హరితహారాన్ని ఓ ఉద్యమంలా చేపట్టి ముందుకు పోతున్నట్లు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం కళ్యాణ లక్ష్మీ, ఆసరా ఫించన్‌లు, కేసీఆర్ కిట్, డబుల్ బెడ్‌రూం, గ్రామీణ ప్రాంత మహిళల కోసం మిషన్ భగీరధ, రైతులకోసం మిషన్ కాకతీయ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. అనంతరం మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎన్.నర్సింహారావు, ఏఎంసీ ఛైర్మన్ విజయలక్ష్మీ, డైరెక్టర్‌లు వట్టం రాంబాబు, కుంజా నాగేశ్వరరావు, నాయకులు ముత్యం బాబు, వలసాల వెంకటరామారావు, పవన్ నాయక్, కుర్రి నాగేశ్వరరావు, జోగా సారయ్య, మేడా నాగేశ్వరరావు, ఆదిలక్ష్మీ, మాదాడి రాజేష్, రమాదేవి, చంద్రకళ, మునుకోటి ప్రమీల, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కల పెంపకం సామాజిక బాధ్యత

పినపాక: మొక్కల పెంపకం సామాజిక బాధ్యత అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవరం పినపాక మండలం సీతారాంపురం, ఉప్పాక గ్రామాల్లో జరిగిన హరితహారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలన్నారు. అడవులు లేకపోతే మానవ మనుగడకే ప్రమాదకరమన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని మొక్కలు నాటాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. గ్రమంలో నిర్మిస్తున్న మిషన్ భగీరధ వాటర్ ట్యాంకు పనులను పరిశీలించారు. సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గడ్డం రమేష్, వైస్ ఎంపీపీ దాట్ల వాసుబాబు, ఎంపీటీసీ కొండేరు రాము, టీఆర్ఎస్ ఊమండల అధ్యక్షులు లక్ష్మిరెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వరరావు, నాయకులు భూషణం, పల్లెపు శ్రీనివాసరావు, సత్తిబాబు, సుదాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

జడ్పీ ఉన్నత పాఠశాలలో హరితహారం

పాల్గొన్న ఓపెన్ స్కూల్ డైరెక్టర్ బాలయ్య, డీఈవో హయగ్రీవాచారి



మొక్కలు నాటుతున్న దృశ్యం

మణుగూరు: మణుగూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం హరితహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ డైరెక్టర్ బాలయ్య, డీఈవో హయగ్రీవచారి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొక్కలను సంరక్షించే బాధ్యత విద్యార్థులప ఉందన్నారు. ఈ సందరర్భంగా పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ డీఆర్‌బీ చారి పాఠశాలలో నెలకొన్న సమస్యలను డీఈవోకు వివ రించారు. పాఠశాలకు ఉన్న ప్రహరీ రెండు చోట్ల కూలి పోయిందని దీంతో పాఠశాలలోకి పశువులు, పందులు వస్తున్నాయన్నారు. పాఠశాలకు వాచ్‌మెన్ లేదని, మంచి నీటి సౌకర్యం లేదని, మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పురుషోత్తం, తహశీల్దార్ నాగప్రసాద్, ఎంఈవో శ్రీనివాస్, హెచ్‌ఎం పటేల్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



నిందితులతో అధికారులు

బూర్గంపాడు: బూర్గంపాడు మండల పరిధిలోని పినపాక పట్టీనగర్ గ్రామ పంచాయతీలో గల ఉప్పసాక గ్రామంలో మంగళ వారం ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. దమ్మపేట మండలానికి చెందిన కాలోజు శ్రీను అనే వ్యక్తి ఏపీ37వై9546 అనే నెంబరు గల ఆటోలో పాల్వంచ మండలం పాండురంగాపురం నుంచి ఉప్పసాక వైపు సరఫరా చేస్తున్న క్రమంలో సమాచారం అందుకున్న సివిల్ సప్లయ్ అధికారులు దాడి చేశారు. పట్టుకున్న రేషను బియ్యాన్ని బూర్గంపాడు తహసీల్దారు కార్యాలయానికి తరలించి 6ఏ కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో పాల్వంచ, భద్రాచలం, కొత్తగూడెం సివిల్ సప్లయ్ అధికారులు భగవాన్‌రెనెడ్డి, కిషోర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు దుకాణాల్లో తనిఖీ



తనిఖీల దృశ్యం

బూర్గంపాడు: బూర్గంపాడు మండల పరిధిలోని పురుగు మందులు విత్తన దుకాణాలను మంగళవారం ప్రత్యేక అధికారి, కొత్తగూడెం ఏడీఏ టి.కరుణశ్రీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తనాలను పరిశీలించారు. రైతులకు విక్రయించే ప్రతి వస్తువుకూ బిల్లు ఇవ్వాలని దుకాణదారులకు సూచించారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయాధికారి తాజుద్దీన్ పాల్గొన్నారు.

'డబుల్' నిర్మాణలపై ఎమ్మెల్యే సమీక్ష

మణుగూరు : నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న 400 డబుల్ బెడ్‌రూంల పనులపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం ఐటీడీఏ అధికారులతో సమీక్ష నిర్వహించారు. త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో మరో వెయ్యి డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వ ఆమోదం తెలిపిందన్నారు. ఆయా మండలాల తహశీల్దార్‌లు స్థలాలు కేటాయించగానే నిర్మాణం మొదలు పెట్టాలని అన్నారు. సమావేశంలో ఐటీడీఏ అధికారులు ఎంకె ప్రసాద్, ఐఎన్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

వేములూరును సందర్శించిన బీజేపీ బృందం

అశ్వాపురం: మండల పరిధిలోని మారుమూల వేములూరు గ్రామాన్ని మంగళవారం బీజేపీ బృందం సందర్శించింది. గ్రామనికి చెందిన కుంజా బొజ్జయ్య సోమవారం ఎలుగుబటి దాడిలో తీవ్రంగా గాయపడి రహదారి సౌకర్యం లేకపోవడంతో 108 అంబులెన్సు కోసం ఇబ్బందులు ఎదుర్కొవల్సిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బీజేపీ బృందం గ్రామాన్ని సందర్శించి సంఘటనా వివరాలు తెలుసుకొంది. అంతకు ముందు భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో బాధితుడిని పరామర్శిచారు.

'సీజనల్ వ్యాధులపై తక్షణం స్పందించాలి'



మాట్లాడుతున్న చిన్నకృష్ణ

గుండాల: సీజనల్ వ్యాధుల పట్ల తక్షణం స్పందించాలని పీవో డీటీటీ చిన్ని కృష్ణ కోరారు. మంగళవారం గుండాల పీహెచ్‌సీలో ఆశా వర్కర్లకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. పలు వ్యాధుల లక్షణాలను వివరించారు. చిన్న పిల్లలకు తప్పకుండా నులిపురుగుల మందు వేయాలని, ఈ నెల 17న మిజిల్స్ రూబెల్లాను విజయవంతం చేయాలన్నారు. వర్షాలకు వాగులు పొంగి ప్రవహించనున్న నేపథ్యంలో గర్భినులు ఇబ్బందులు పడకుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించాలన్నారు. ఈ సమావేశంలో వైద్యులు సుకుమార్, నాగశశి తదితరులు పాల్గొన్నారు.

108 సిబ్బందికి అవార్డు



అవార్డు అందజేస్తున్న దృశ్యం

అశ్వాపురం: మండలానికి చెందిన 108 సిబ్బందికి జిల్లాలో బెస్ట్ కేఎంపీఎల్ అవార్డు దక్కింది. మంగళవారం వరంగల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో సిబ్బందికి జ్ఞాపికలను అందజేశారు.

బోనమెత్తిన పూజారిగూడెం



బోనాలను తీసుకొస్తున్న దృశ్యం

చర్ల: చర్ల మండలం కేంద్రంలోని పూజారిగూడెం గ్రామానికి చెందిన గిరిజన మహిళలు మంగళవారం సోములమ్మ ఆలయంలో భోనాల పండుగ నిర్వహించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు అధికంగా కురవాలని, పంటలు పండాలని సోములమ్మని వేడుకున్నారు. పూజారి సింగా శ్రీను పూజలు చేయించారు.

గ్రామీణ వైద్యులకు కౌన్సెలింగ్

దుమ్ముగూడెం: స్థానిక గ్రామీణ వైద్యులకు ఎస్ఐ బి.బాలకృష్ణ మంగళవారం మండల పోలీస్‌స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. రోగులకు ప్రాథమిక చికిత్సలు మాత్రమే అందించాలని, అవసరం లేని రోగులకు అధిక మొత్తంలో యాంటీ బయాటిక్స్ ఇవ్వకూడదని సూచించారు. అలాగే అత్యవసర సేవలు అందించి రోగులను ప్రాణాపాయస్థితిలోకి నెట్టకూడదని హెచ్చరించారు. కార్యక్రమంలో వైద్యులు నరేష్‌కుమార్, పవన్‌కుమార్, గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

సినిమాలు

భద్రాచలం

- ఉదయభాస్కర్ దువ్వాడ జగన్నాథం
- విజయభాస్కర్ దువ్వాడ జగన్నాథం
- గోపాలకృష్ణ దువ్వాడ జగన్నాథం
- శివం (సారపాక) బాహుబలి

దుమ్ముగూడెం అధికారుల సమాచారం

తహసీల్దార్	: 7680026361
ఎంపీడీఓ	: 9440906956
ఎస్ఐ	: 9440795307
ఎంఈఓ	: 9912170410
రేంజిఅధికారి	: 9440810347
విద్యుత్‌శాఖ ఏఈ	: 9440811554
మండల ఏఓ	: 7288894265
పీఆర్ జేఈ	: 9440564966
ఈఓఆర్డీ	: 9492091891
ఎక్సైజు సీఐ	: 9440902683
వెటర్నరీ వైద్యుడు	: 9704068729
దుమ్ముగూడెం పీహెచ్‌సీ	: 9989027131
నరసాపురం పీహెచ్‌సీ	: 8977425496
పర్ణశాల పీహెచ్‌సీ	: 9963300896
తాలిపేరు డీఈ	: 7075238444
ఇరిగేషన్ ఏఈ	: 9100040649
టెలికాం ఏఈ	: 9441558855

నెరవేరని 'మిషన్'

- అసంపూర్తిగా కుంటల నిర్మాణాలు
- తూతూ మంత్రంగా పూడిక తీత పనులు



షెట్టర్లు ఏర్పాటు చేయకపోవడంతో బయటకు పోతున్న నీరు

అశ్వాపురం: అధికారుల ఉదాసీనత, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వెరసి.. మూడో విడత మిషన్ కాకతీయ పనుల లక్ష్యం నెరవేరేలా కనపడటం లేదు. నేటికి కొన్ని పనులు పూర్తికాకపోగా, మరికొన్ని పనులు ప్రారంభం కాకపోవడమే దీనికి కారణం. మూడో విడత మిషన్ కాకతీయలో భాగంగా మండలంలోని గొందిగూడెం, జగ్గారం గ్రామ పంచాయతీల పరిధిలో ఆరు కుంటలకు రూ.పది లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. వీటి ద్వారా ఆయా కుంటల్లో పూడిక తొలగించి కట్టలు పటిష్టపరిచి తూములు, అలుగుల నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. గొందిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని బాపనయ్య కుంట, కొత్త చెరువు, బురక సహదేవుని కుంట, సరప ముత్తయ్య కుంటల్లో సంబంధిత కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించినా నేటికి అసంపూర్తిగానే ఉన్నాయి. ఒక్క చెరువు మరమ్మతులు పనులు పూర్తికపోవడం గమనార్హం. దీంతో ఈ ఏడాది కూడా చివరి ఆయకట్టుకు నీరందే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారను. మరో వైపు చేసిన పనుల్లో కూడా నాణ్యత లేదనే విమర్శలు కూడా వినవస్తున్నాయి. చెరువుల్లో పనులు జరుగుతున్న సమయంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడిన కారణంగానే ఇష్టారాజ్యంగా పనులు సాగాయన్న ఆరోపణలు వినిపిస్తు న్నాయి. కాంట్రాక్టర్లు రోలింగ్, క్యూరింగ్ లేకుండానే పనులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్న బాపనయ్య కుంటలో 90 శాతం పూర్తయిన తూములకు షెట్టర్లు ఏర్పాటు చేయకపోవడంతో నీరు వృథాగా బయటకు పోతోంది. తేలికపాటి వర్షాలకే చెరువు కట్ట కూడా కుంగిపోతోందని ఆయకట్టు రైతులు పేర్కొంటున్నారు. మిగతా కుంటల్లో 80 శాతం పనులు మాత్రమే పూర్తి కాగా జగ్గారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎర్రబుక్కలవాగు చెరువు నిర్మాణ పనులు ఇప్పటికి ఇంకా ప్రారంభమే కాకపోవడం నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ప్రారంభమైన పనులే ఇప్పటిదాకా పూర్తికాకపోగా.. అసలు ప్రారంభమే కాని పనులు ఎప్పటికి పూర్తయ్యేను అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ రీతిన పనులు సాగితే.. లక్ష్యం పూర్తవుతుందా అన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారుల స్పందించి మిషన్ కాకతీయ పనులను పూర్తి చేయించాలని రైతులు కోరుతున్నారు.



కుంగుతున్న కట్ట



కొత్త చెరువులో తూతూ మంత్రంగా పూడికతీత

వర్షాల కారణంగానే ఆలస్యం

భాస్కర్‌రావు, ఐబీ ఏఈ

వర్షం కారణంగానే మూడో విడత మిషన్ కాకతీయ పనుల్లో జాప్యం జరుగుతోంది. బాపనయ్యకుంటలో షెట్టర్లు ఏర్పాటు చేయని విషయం వాస్తవమే. త్వరలోనే ఏర్పాటు చేయిస్తాం. పనులు నాసిరకంగా జరిగాయనడం అవాస్తవం. పర్యవేక్షణలో పనులు సాగుతున్నాయి.

న్యాయం జరిగే వరకూ పోరాటం

- భద్రాచలం ఎమ్మెల్యే రాజయ్య పిలుపు
- చింతూరులో పోలవరం నిర్వాసితుల రాస్తారోకో



ట్రాక్టర్లపై వస్తున్న నిర్వాసితులు



మాట్లాడుతున్న రాజయ్య

చింతూరు: 'పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ పార్టీలకతీతంగా ఉద్యమిద్దాం... ప్రభుత్వం దిగి వచ్చే వరకూ పోరాడదాం.. మన కేక అమరావతిలో వినిపించాలి.. ఢిల్లీ పెద్దలనూ కదిలించాలి.. అప్పటి వరకు అవిశ్రాంత పోరాటం చేద్దాం' అని భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య పిలుపునిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా చింతూరులో మంగళవారం పోలవరం నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో నిర్వహించారు. చట్టి కూడలి వద్ద మూడు గంటల పాటు జాతీయ రహదారిని దిగ్బంధించారు. ఈ సందర్భంగా సున్నం రాజ య్య మాట్లాడారు. పోలవరంతో విలీన మండలాల ప్రజలు జలస మాధి అవుతుంటే పాలకులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారన్నారు. విలీన మండలాల నిర్వాసితులకు పట్టిసీమ తరహాలోనే భూపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈ నెల 17,18 తేదీల్లో విలీన మండలాల్లో సంపూర్ణ బంద్ పాటిద్దామన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి అరుణ్ ప్రసంగిచారు.

'దాడులను పట్టించుకోని పాలకులు'

భద్రాచలంటౌన్: దళితులపై రోజుకో చోట దాడులు జరుగుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం లేదని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం భద్రాచలంలోని శిల్పినగర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుజరాత్‌లో దళిత దంపతులను అతిదారుణంగా హింసించి వివస్త్రలను చేసి ఊరేగించడాన్ని దళిత జాతి తీవ్రంగా ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కాపుల సూరిబాబు, మహర్షి, కిరణ్, అబ్రహం, మంగయ్య, కాంతమ్మ, రమాదేవి, ఝాన్సీ, ఉజ్వల, కల్పన, రమా తదితరులు పాల్గొన్నారు.

'తీజ్ పండుగకు నిధులు కేటాయించాలి'

భద్రాచలంటౌన్: తీజ్ పండుగకు బతుకమ్మ పండుగతో సమానంగా ప్రభుత్వం నిధులు కేటాయించాలని తెంగాణ గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లకావత్ వెంకటేశ్వర్లు నాయక్ కోరారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం డివిజన్ నాయకులు వెంకన్న, మధు, అనూష, ప్రియాంక, లక్ష్మి, రంజిత్, శిరీష పాల్గొన్నారు.

'స్వయం పాలనే ధ్యేయం కావాలి'



మాట్లాడుతున్న ఆదినారాయణ

భద్రాచలంటౌన్: ఆదివాసీలకు స్వయం పాలన చట్టాన్ని అమలు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని హెచ్ఆర్ఎఫ్ అధ్యక్షుడు దాగం ఆదినారాయణ అన్నారు. మంగళవారం ఐటీడీఏ ఎదుట కొనసాగుతున్న దీక్షలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీలకు స్వయం పాలన చట్టం 1996లో వచ్చిందన్నారు. ఆదివాసీల స్వయం పాలన వ్యవస్థను బలోపేతం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. విద్యా సంస్థలలోనే స్వయం పాలన విధానం పట్ల అవగాహన కల్పించాలన్నారు. భద్రాచలం ఎస్ఎంహెచ్ హాస్టల్స్‌ను యథాతదంగా కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మౌని క, భవానీ, ఉమా, సరిత, మంజుల, సమ్మక్క, రమణయ్య, శిరీష, నవ్య, కల్తి, మౌనిక, జీఎస్పీ నాయకులు సోందె వీరయ్య, ఇర్పా ప్రకాష్, సోడే చలపతి పాల్గొన్నారు.

వీఆర్‌వో బదిలీ

దుమ్ముగూడెం: నారాయణరావుపేట క్లస్టరు వీఆర్‌వో వై.వీరయ్య మంగళవారం చర్లకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో చర్ల మండలంలో విధులు నిర్వర్తిస్తున్న ఆదినారాయణ వచ్చారు. ఆదినారాయణ మంగళవారం బాధ్యతలు చేపట్టారు.

ఎంఆర్‌పీఎస్ నిరాహారదీక్ష

దుమ్ముగూడెం: ఎస్సీల వర్గీకరణ కోరుతూ మండల పరిధి లక్ష్మీనగరంలో ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రిలే నిరాహారదీక్షలను ప్రారంభించారు. కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టి మూడేళ్లు గడుస్తున్నప్పటికీ మాదిగ, ఉపకులాల డిమాండ్లను తీర్చడంలో వైఫల్యం చెందిందని మండల ఇన్‌చార్జ్ తిరుపతి ఆరోపించారు. ఎంపీల అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కమలాకర్, మల్లూరు, గోపాలకృష్ణ, నాగరాజు, చినవెంకటేశ్వర్లు, పవన్, రాములు పాల్గొన్నారు.

డిజిటల్ తరగతుల ప్రారంభం

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో డిజిటల్ తరగతులను జడ్పీటీసీ సభ్యుడు సత్యనారాయణ మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమ ప్రయోజనాలను హెచ్ఎం రాంచందర్ విద్యార్థులకు వివరించారు

కస్తూర్బాలో ఉచిత వైద్యశిబిరం

మండలంలోని కస్తూర్బా బాలికల విద్యానిలయంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరంతో పాటు కంటి పరీక్షలు నిర్వహించారు. 170 విద్యార్థినులను పరీక్షించారు. పదిమందికి కంటిలోపం ఉన్నట్లు గుర్తించారు. కార్యక్రమంలో డా.పవన్‌కుమార్, సిబ్బంది గాలయ్య, అమ్మాజీ, ధర్మా, కరుణ, వీరభద్రమ్మలు పాల్గొన్నారు.

ఎస్సీ రుణ దరఖాస్తుల పొడిగింపు

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు గడువు ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించినట్లు ఎంపీడీవో సత్తి రమాదేవి మంగళవారం విలేకరులకు తెలిపారు. మండలంలో అర్హులైన అభ్యర్థులు మీసేవా కేంద్రాల్లో ఆన్‌లైన్ చేసిన దరఖాస్తులు, సంబంధిత సర్టిఫికెట్లతో దరఖాస్తులను మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

ఐదున భద్రాద్రిలో కంటి శస్త్ర చికిత్స ఉచిత శిబిరం

భద్రాచలంటౌన్: భద్రాచలంలో మారుతి నర్సింగ్ కళాశాలలో ఈ నెల 5న ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ డా.ఎస్.ఎల్. కాంతారావు ఒక ప్రకటనలో తెలిపారు. మారుతి కళాశాల, ఎన్ఎస్ఎస్ యూనిట్, అవోపా, లయన్స్ క్లబ్, ఐఆర్‌సీఎస్, వికాస తరంగిని, మమత జనరల్ వైద్యశాల ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అవసమైన వారికి మమత వైద్యశాలలో ఉచితంగా ఆపరేషన్స్ నిర్వహిస్తామన్నారు.

బరితెగింపు!

● వేళ్లూనుకున్న రుణమాయ ● పలు బ్యాంకుల్లో అక్రమాల ఆనవాళ్లు
● రూ.లక్షల్లో మొదలై.. కోట్లకు చేరిన కుంభకోణం
● సత్తుపల్లి 'ఐవోబీ' ఉదంతంతో కదిలిన డొంక
● 2014లోనే బీజం.. ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం
● రెచ్చిపోయిన అక్రమార్కులు


సత్తుపల్లి ఐవోబీ కార్యాలయం

సత్తుపల్లి: నకిలీ పాస్‌పుస్తకాలు, ఫోర్జరీ డాక్యుమెంట్లతో రుణాలు పొందిన వ్యవహారం... ఇప్పటిది కాదని... గతం నుంచే ఈ కుంభకోణం సాగుతోందని తెలుస్తోంది. దీనిపై గతంలోనే కొందరు ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు మరింత బరితెగించారని అర్థమవుతోంది. ఫలితంగా రుణమాయ విస్తరించి.. రూ.కోట్లకు చేరుకుంది. చివరకు అక్రమార్కులు... అడ్డదారుల్లో రుణం పొందినా ఏమీ కాదన్న ధీమాతో... సొంతంగానే పాస్‌పుస్తకాలు తయారు చేసుకున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. 2014-15లో వేంసూరు మండలానికి చెందిన కొందరు నకిలీ పాస్‌పుస్తకాలతో రుణాలు తీసుకోవడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ కూడా పొందారన్న ఫిర్యాదులు ఉన్నాయి. వీటిపై అప్పట్లో అధికారులు సరైన చర్యలు తీసుకొని ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని అప్పట్లో ఫిర్యాదుచేసిన వారు అభిప్రాయపడుతున్నారు.

2014లో ఇలా..

వేంసూరు మండలం భీమవరం గ్రామానికి చెందిన నరేంద్ర, మధు, కళావతి, శ్రీను, ప్రవీణ, సత్యనారాయణ, సత్తుపల్లి మండలానికి చెందిన రాజేశ్వరి, ఇందిర, విజయలక్ష్మి, శకుంతల అనే వారి పేర్లతో 2014లో నకిలీ పాస్‌పుస్తకాలతో పలు బ్యాంకుల్లో రుణాలు పొందారని కొందరు రెవెన్యూ జిల్లా, మండల స్థాయి అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. భీమవరంలో 1385 సర్వేనెంబర్ ఉండగా దానికి బైనెంబర్లు వేసి నకిలీ పట్టాదారు పాస్‌పుస్తకాలు తయారు చేసుకొని తహసీల్దార్, ఆర్డీవో సంతకాలు లేకుండా స్టాంపులు వేసి రుణాలు పొందినట్లు లిఖిత పూర్వకంగా కే.దాసుతో పాటు మరికొందరు ఫిర్యాదు చేశారు. అయినా ఇన్ని ఏళ్లు గడిచినా ఇంత వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఫిర్యాదుదారులు అంటున్నారు.

నోటీసులతోనే సరి..

అప్పట్లో లిఖిత పూర్వక ఫిర్యాదులు అందుకున్న అధికారులు విచారణకు అదేశించారు. అప్పట్లో తహసీల్దార్ కూడా విచారణ జరిపి వేంసూరు మండలం భీమవరం గ్రామానికి చెందిన వారి పాస్‌పుస్తకాలు నకలీవని తేల్చారు. ఈ మేరకు నివేదిక కూడా ఇచ్చారు. ఈ క్రమంలో ఆర్డీవో కార్యాలయం నుంచి సదరు వ్యక్తులకు నోటీసులు 10-06-2015న జారీ అయ్యాయి. కానీ ఆ తరువాత ఏం జరిగిందో కానీ ఇంత వరకూ ఆ కేసు ముందుకు సాగలేదు.

గత నెలలో ఒక కేసు..

సత్తుపల్లి మండలం యాతాలకుంటకు చెందిన పల్లె రామకృష్ణ అనే వ్యక్తి నకిలీ పాస్‌పుస్తకంతో సత్తుపల్లి డీసీసీబీ బ్యాంకులో రుణం కోసం ప్రయత్నించగా అక్కడి మేనేజర్ అనుమానంతో పాస్‌పుస్తకాన్ని పరిశీలన నిమిత్తం సత్తుపల్లి తహసీల్దార్ కార్యాలయానికి పంపారు. ఆ క్రమంలో ఆ పాస్‌పుస్తకం నకిలీదని తేలటంతో గత నెల 9వ తేదీన పల్లె రామకృష్ణపై కేసు నమోదైంది. కానీ అది కేసు వరకే పరిమితం కావటం, దీనిలో ఎవరినీ అరెస్టు చేయకపోవటంతో దీని వెనుక రాజకీయ ఒత్తిడులున్నాయన్న ప్రచారం జరిగింది. సదరు రామకృష్ణ సిండికేట్ బ్యాంకులో కూడా నకిలీ పాస్‌పుస్తకంతో రుణం పొందినట్లు అధికారులు పరిశీలనలో బయపడినట్లు తెలిసింది.

అధికారుల వైఫల్యం వల్లే..

వెలుగులోకి వచ్చిన, వస్తున్న నకిలీ పాస్‌పుస్తకాల వ్యవహారం కేసులు, సంఘటనలకు సంబంధించి అధికారుల చిత్తశుద్ధితో ముందుకు సాగకపోవటంతో ప్రస్తుతం సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో మరికొందరు అక్రమాలకు తెరతీశారని తెలుస్తోంది. ప్రస్తుతం సిండికేట్ బ్యాంకు, ఐవోబీలో రెండింటిలోనూ అక్రమ పాస్‌పుస్తకాలతో రుణాలు పొందారని తెలుస్తోంది. నకిలీ పాస్‌పుస్తకాల వ్యవహారంపై అధికారులు ఎప్పటికప్పుడు చట్టపరమైన చర్యలు తీసుకొని ఉంటే ఈ రెండు మండలాల్లో ఇలాంటి సంఘటన పునరావృతమయ్యేది కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. అధికారులు ఉదాసీనత వల్లే ఈ దుస్థితి దాపురించిందని ఆరోపిస్తున్నారు.

ఇతర బ్యాంకుల్లోనూ పరిశీలించనున్న అధికారులు..

రుణమాయ.. వ్యవహారం రోజు రోజుకు జటిలమవుతున్న నేపథ్యంలో... మంగళవారం అధికారులు పరిశీలించిన నాలుగు బ్యాంకుల్లో సిండికేట్ బ్యాంకులో భారీమొత్తంలో అక్రమాలు వెలుగు చూశాయి. దీంతో మరిన్ని బ్యాంకుల్లో పరిశీలనలు జరపనున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇతర మం డలాల్లోని బ్యాంకులతో పాటు సత్తుపల్లి పట్టణంలో మిగిలిన బ్యాంకులను కూడా తనిఖీ చేస్తారా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే పట్టణంలోని డీసీసీబీలోని డాక్యుమెంట్లు పరిశీలించగా... పంట రుణాలు ఇచ్చే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను కూడా పరిగణలోకి తీసుకుంటారా? అనే చర్చ జరుగుతోంది. బ్యాంకుల్లో నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్లు పెట్టి రుణాలు పొందిన కేసు విచారణకు ప్రత్యేకంగా అధికారులను నియమించటంతో విచారణ ఇతర బ్యాంకులకు కూడా విస్తరించనున్నట్లు సమాచారం. ఇతర బ్యాంకుల్లో కూడా విచారణ జరిపే విషయం మరో రెండు రోజుల్లో తేలనుంది.

రుణాలు చెల్లిస్తున్న అక్రమార్కులు..

కొద్దిరోజులుగా పోలీసులు రంగంలోకి దిగడంతో అక్రమార్కుల్లో దడ మొదలైంది. అక్రమ పాస్‌పుస్తకాల వ్యవహారం నుంచి బయటపడొచ్చని భావిస్తున్న కొందరు.. వ్యవసాయ సీజన్ అయినా రుణాలను తిరిగి చెల్లిస్తున్నట్లు తెలిసింది. కానీ రెండు, మూడు రోజుల నుంచి రుణాలు చెల్లించిన వారి ఫైళ్లను కూడా పరిశీలిస్తామని ఇప్పటికే పోలీసులు ప్రకటించారు. అంతేకాక రుణాలు చెల్లించిన వారికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు తిరిగి ఇవ్వవద్దని ఏసీపీ బ్యాంకు అధికారులకు సూచించారు. ఇతర బ్యాంకుల్లో కూడా తనిఖీలు కొనసాగుతాయనే సంకేతాలు కన్పిస్తున్నాయి.

కొనసాగుతున్న విచారణ

● రంగంలోకి దిగిన ప్రత్యేక అధికారుల బృందం
● నాలుగు బ్యాంకుల్లో డాక్యుమెంట్ల పరిశీలన
● సిండికేట్ బ్యాంకులోనూ బయటపడిన అక్రమాలు
● డాక్యుమెంట్లు ఇచ్చేందుకు బ్యాంకర్ల నిరాకరణ


సిండికేట్ బ్యాంకులో రికార్డులు తనిఖీచేస్తున్న అధికారులు

సత్తుపల్లి: సత్తుపల్లి పట్టణంలో వెలుగు చూస్తున్న అక్రమా రుణాల వ్యవహారంలో జిల్లా అధికారులు నియమించిన ప్రత్యేక విచారణ అధి కారుల బృందం మంగళవారం రంగంలోకి దిగారు. పట్టణంలోని మరో నాలుగు బ్యాంకుల్లో డాక్యుమెంట్లు పరిశీలించారు. రెవెన్యూ అధికారుల సహకారంతో సత్తుపల్లిలో ని డీసీసీబీ, ఐడీబీఐ, ఏపీజీవీబీ, సిండికేట్ బ్యాంకుల్లో డాక్యుమెం ట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా సిండికేట్ బ్యాంకు ల్లో అక్రమ డాక్యుమెంట్లలో రుణాలిచ్చిన వ్యవహారం తాజా గా వెలుగులోకి వచ్చింది. డీసీసీబీలో 232 ఫైళ్లు పరిశీలించ గా మొత్తం సక్రమంగానే ఉన్నాయి. ఏపీజీవీబోలో 27 ఫైళ్లు పరిశీలించగా సక్రమంగానే ఉన్నాయి. ఐడీబీఐలో 60కిగాను రెండు పాస్‌పుస్తకాలు అనుమానంగా ఉండటంతో అధికారులు వీటిపై ఆరా తీస్తున్నారు.

సిండికేట్ బ్యాంకులో భారీగా..

సిండికేట్ బ్యాంకులో గతేడాది ఏప్రిల్ నుంచి ఇచ్చిన మొ త్తం 245 రుణాలకు సంబంధించిన ఫైళ్లను అధికారులు పరిశీలించారు. అనధికారిక సమాచారం మేరకు 127 ఫైళ్లలో నకిలీ, ఫోర్జరీ ఫైళ్లు బయటపడ్డాయి. దీంతో ఐవోబీతో పాటు పట్టణంలో సిండికేట్ బ్యాంకు ద్వారా అక్రమరుణాల పంపిణీ జరిగినట్లు స్పష్టం అయింది. ఐవోబీలో నకిలీ పాస్‌పుస్తకాలతో రుణం పొందిన వ్యక్తులే సిండికేట్ బ్యాంకులో పథకం ప్రకారం రుణాలు పొందినట్లు తెలిసింది. ఒక్కో వ్యక్తి రెండు మూడు బ్యాంకుల్లో నకిలీ డాక్యుమెంట్లు రుణాలు పొందారనే ఆరోపణలకు ఈ సంఘటన బలం చేకూరుస్తోంది.

డాక్యుమెంట్లు ఇచ్చేందుకు నిరాకరించిన బ్యాంకర్లు

నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్లు సమర్పించి రుణాలు పొందిన ఫైళ్లను విచారణ అధికారులు స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నింగా సిండికేట్, ఐడీబీఐ అధికారులు తిరస్కరించారు. ఫైళ్లు బయటకు ఇవ్వటానికి నిబంధనలు లేవని, అవసరమైతే ప్రత్యేకంగా లాకర్ ఇస్తామని, లాకర్ లో పెట్టుకొని తాళం మీవద్ద ఉంచుకోండని సిండికేట్ బ్యాంకు అధికారులు పోలీసులకు స్పష్టం చేసారు. దీంతో పోలీసులు కూడా లాకర్‌లో పెట్టేందుకు అంగీకరించారు.

విచారణలో అధికారులు..

జిల్లా అధికారులు నియమించిన సీఐలు శ్రీనివాసరెడ్డి, ఆంజనేయులు, ఎస్సై కరుణాకర్‌లతో పాటు పెనుబల్లి ఎస్సై నరేష్, సత్తుపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు మంగళవారం విచారణ చేపట్టారు. వీరికి సత్తుపల్లి, వేంసూరు తహసీల్దార్లు, సిబ్బంది సహకరించారు.

ఆరు తులాల బంగారం చోరీ

ఇల్లెందుటౌన్: ఇల్లెందులోని ఇందిరానగర్ కాలనీలో మంగళవారం చోరీ జరిగింది. పోలీసులు కథనం ప్రకారం.. కాలనీలోని నర్సయ్య ఇంట్లో మంగళవారం తెల్లవారుజామున అందరూ నిద్రిస్తున్న సమయంలో ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు బీరువాను పగులగొట్టి అందులో ఉన్న ఆరు తులాల బంగారం, రూ. ఐదువేల నగదును ఎత్తుకెళ్లారు. ఇల్లెందు సీఐ వేణుచందర్ ఆధ్వర్యంలో కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు.

తల్లి మందలించిందని యువకుడి ఆత్మహత్య

దమ్మపేట: మద్యానికి బానిసై పెళ్లి కూడా చేసుకోకుండా తిరుగుతున్నావని తల్లి మందలించిందని పురుగుమందు తాగి చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందాడు. ఎస్ఐ ప్రవీణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మండల పరిధిలో చలమప్పగూడెనికి చెందిన దారబోయిన నాగరాజు(25) ఐదారేళ్లుగా మద్యానికి బానిసయ్యాడు. పెళ్లికూడా చేసుకోకుండా తిరుగుతున్నావని తల్లి అక్కమ్మ మద్యం సేవించి ఇంటికి వచ్చిన నాగరాజుకు జూలై 29న మందలించింది. దీంతో ఇంటి శివారున ఉన్న జామయిల్ తోటలోకి వెళ్లి పురుగు మందు తాగి ఇంటికి వచ్చాడు. దీన్ని గమనించిన కుటుంబీకులు సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ 31వ తేదీన మృతిచెందాడు. మృతుడి తమ్ముడు బాలమురళి ఫిర్యాదుతో ఎస్ కేసు నమోదు చేశారు.


నాగరాజు మృతదేహం

దురలవాట్లకు దూరమైతేనే బంగారు భవిత

విద్యార్థులకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సులో ఎక్సైజ్ సూపరింటెండెంట్ సోమిరెడ్డి



సదస్సులో మాట్లాడుతున్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ సోమిరెడ్డి

ఖమ్మం కమాన్‌బజార్: దురలవాట్లకు దూరంగా ఉండి విద్యార్థులు, యువత బంగారు భవిష్యత్‌ను నిర్మించుకోవాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ సోమిరెడ్డి , రూరల్‌ఏసీపీ సురేష్‌కుమార్ అన్నారు. మంగళవారం శ్రీకవిత మెమోరియల్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో డ్రగ్స్‌పై వ్యతిరేక సమరంపై అవగాహన సదస్సు జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఫ్యాషన్‌తో మార్చుకున్న చిన్నచిన్న అలవాట్లే పెద్దగా మారుతాయని వాటికి బానిసలై నిండు జీవితాలను బలిచేసుకుంటున్నారన్నారు. తల్లిదండ్రుల కలలన సాకారం చేసే విధంగా విద్యార్థులు నడుచుకోవాలన్నారు.

డ్రగ్స్‌కు అలవాటుపడితే కెరీర్‌తోపాటు ఆరోగ్యం, సమాజంలో చులకన భావం పెరిగిపోతోందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న కొన్ని నేరాలకు మద్యం, డ్రగ్స్ ఒక కారణమన్నారు. డ్రగ్స్, గంజాయి సమాచారం తెలిసిన వారు అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఈఎస్ కిరణ్‌కుమార్, మానిసక వైద్య నిపుణుడు డాక్టర్ సతీష్‌కుమార్, టుటౌన్‌సీఐ రాజిరెడ్డి, ఎక్సైజ్ వన్‌టైన్ సీఐ రాజు, కరస్పాండెంట్ అప్పిరెడ్డి, ప్రిన్సిపాల్ రమణరావు, ఎస్ఐ ప్రసాద్, సిబ్బందినాయక్, బద్రం పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 5



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో ప్రోత్సాహకరం. ఉన్నత విద్యా విషయాలు, సమావేశాలు, చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రయాణాలు, వ్యాపారాలకు అనుకూలం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఇంటి అవసరాలకు సకాలంలో డబ్బు చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.



మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. బంధుమిత్రులతో సమావేశాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. సమావేశాల్లో, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. క్యాటరింగ్, రిటైల్ రంగం, హోటల్, వైద్య రంగాల వారికి ప్రోత్సాహకరం.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. సృజనాత్మక రంగాల వారికి ప్రోత్సాహకరం. చిన్నారుల విషయంలో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. బదిలీలు, మార్పులకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. సంస్కరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సాంత్వన కలిగిస్తాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో అదనపు ఆదాయం అందుకుంటారు. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో పెద్దల నుంచి మంచి సలహాలు లభిస్తాయి.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలించడంతో మనసు ఉల్లాసంగా ఉంటుంది. కొత్త పనులు ప్రారంభిస్తాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం నిధుల సేకరణకు ప్రయత్నిస్తారు. ప్రయాణాలు, సమావేశాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు. పెట్టుబడులు ప్రోత్సాహకరం. బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. భాగస్వామి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

జమలాపురం వెంకన్న



కాటేజ్/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎస్	10	04


సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

భద్రాచలం రామయ్య

కాటేజ్/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	21
వందగదుల సదనం	62	45
శ్రీరామ సదనం	18	12
టీటీడీ సదనం	26	13
సౌమిత్రి సదనం	30	21

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకరికి : రూ.20

దివ్యాంగుల్లో ధైర్యం

స్వయం ఉపాధి రుణాల రాయితీ పెంపు
నిబంధనలు సడలిస్తూ ఉత్తర్వులు
వయో పరిమితిలోనూ మార్పు
ఇరు జిల్లాల్లో 35వేల మందికి లబ్ధి

(ఆంధ్రజ్యోతి- ఖమ్మం)

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో నిర్ణయం తీసుకుంది. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే ఆసరా పింఛన్లను పెంచిన ప్రభుత్వం మళ్లీ అదేస్థాయిలో దివ్యాంగుల్లో ధైర్యం నింపేందుకు కృషి చేస్తోంది. వారికి స్వయం ఉపాధి కోసం ఇచ్చే రుణాల్లో రాయితీని పెంచింది. వారు తీసుకున్న రుణాల ఆధారంగా అందులో రాయితీని కల్పించాలని నిర్ణయించింది. గతంలో గరిష్ఠంగా రూ.30వేలున్న రాయితీని పెంచి 80శాతం వరకు రాయితీ కల్పించనుంది. గతంలో పలు స్వయం ఉపాధి పథకాల కింద రుణాలు పొందేందుకు ఉన్నటువంటి నిబంధనలను సడలిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లోని దివ్యాంగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



వయసు పరిమితిలో మార్పు...

రుణాలు పొందేందుకు కావాల్సిన వయస్సులో పరిమితిలో కూడా మార్పులు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో 18ఏళ్ల నుంచి 60ఏళ్ల వారికి స్వయం ఉపాధి రుణాలిచ్చేవారు. కాగా ప్రస్తుతం ఆ వయసును 21 నుంచి 55 సంవత్సరాల వారికి రుణాలు ఇచ్చేలా మార్పులు చేసింది. కాగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఇరు జిల్లాల్లో 35 వేల మంది లబ్ధి పొందనున్నారు. ఖమ్మం జిల్లాలో 23,158 మంది, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 11,632 మంది దివ్యాంగులు ఉండగా ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వారి లబ్ధి చేకూరనుంది.

పెంచిన రాయితీ ఇలా..

- రూ.లక్ష వరకు రుణం తీసుకుంటే 80శాతం రాయితీ కల్పిస్తుంది.
- రూ.2లక్షల వరకు రుణం తీసుకుంటే 70శాతం రాయితీ ఇస్తుంది.
- రూ.2నుంచి రూ.10లక్షల వరకు రుణం తీసుకుంటే 60శాతం రాయితీ కల్పిస్తుంది.
- అయితే రాయితీ విలువను గరిష్ఠంగా రూ.5లక్షల వరకు పరిమితం చేసింది.

పామాయిల్ సాగు విస్తీర్ణం పెరగాలి

ఆయిల్‌ఫెడ్ సీనియర్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి

అశ్వారావుపేట రూరల్: భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని పామాయిల్ సాగు పెంచాలని ఆయిల్‌ఫెడ్ సీనియర్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి అధికారులకు సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని నారంవారిగూడెంలో పామాయిల్ నర్సరీని మంగళవారం ఆయన సందర్శించారు. మొక్కలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల్లో పామాయిల్ సాగు పట్ల పెరుగుతున్న ఆసక్తి నేపథ్యంలోనే అశ్వారావుపేట, దమ్మపేటలో పరిశ్రమలు నిర్మించారన్నారు. ప్రస్తుతం రెండు ఫ్యాక్టరీలకు 2.80లక్షల టన్నుల పామాయిల్ గెలలు దిగుబడి అవసరమని తెలిపారు. ప్రస్తుతం 1.50లక్షల టన్నుల పామాయిల్ గెలలు వస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో 1.30లక్షల టన్నుల గెలలు అవసరమని తెలిపారు. ప్రస్తుతం జామాయిల్ సాగు తగ్గినందున పామాయిల్ సాగు పెరిగే అవకాశం ఉందన్నారు. ఈఏడాది ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుమారు 1100 హెక్టార్లలో సాగు విస్తీర్ణం పెంపు లక్ష్యంగా నిర్దేశించామని వివరించారు. జూన్ నెలాఖరు వరకు 253 హెక్టార్లలో ప్లాంటేషన్ పూర్తిచేసినట్లు తెలిపారు. ఆయన వెంట డీవో రాజశేఖర్‌రెడ్డి, శ్రావణ్, శంకర్ ఉన్నారు.

నేడు అథ్లెటిక్స్ పోటీలు

ఖమ్మం స్పోర్ట్స్: ఇరుజిల్లాల స్థాయి అథ్లెటిక్స్ పోటీలు బుధవారంకొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించనున్నట్టు అథ్లెటిక్స్ అసోసియేషన్ బాధ్యులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పోటీల్లో అండర్ - 10, 12, 14, 16, 18, 20 విభాగాల్లో బాలికలకు, బాలురకు 60 మీటర్లు, పరుగు పోటీ నుంచి ఐదువేల మీటర్ల పరుగు పోటీ వరకు నిర్వహించ నున్నట్టు తెలిపారు. పోటీల్లో ప్రతిభ చూపిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేసి ఈ నెల 12, 13 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని తెలిపారు.

5,6 తేదీల్లో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

మీడియా అకాడమీ కార్యదర్శి రాజమౌళి

ఖమ్మం కలెక్టరేట్: రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో విలేకరులకు వృత్తి పరమైన శిక్షణ ఇచ్చేందుకు ఆగస్టు ఐదు, ఆరు తేదీల్లో భక్తరామదాసు కళాక్షేత్రంలో రెండు రోజుల పాటు శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు మీడియా అకాడమీ కార్యదర్శి బి రాజమౌళి తెలిపారు. మంగళవారం టీటీడీసీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మీడియా అకాడమీ ఒకవైపు శిక్షణ తరగతులు మరోవైపు సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నట్లు తెలిపారు. 5,6 తేదీల్లో ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల విలేకరులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ జర్నలిస్టుల సంక్షేమానికి రూ.100 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈనెల5న నిర్వహించే శిక్షణ తరగతులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభిస్తారని తెలిపారు. ఆరున ఖమ్మంఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరుకానున్నట్లు చెప్పారు. ఉదయం 10గంటలనుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగుతాయని తెలిపారు. శిక్షణ పూర్తిచేసిన జర్నలిస్టులకు సర్టిఫికెట్లు అందచేయనున్నట్లు తెలిపారు. సీనియర్ జర్నలిస్టులు, తెలంగాణ సంపాదకులు విలేకరులకు వృత్తిలో పలు అంశాలను బోధిస్తారని తెలిపారు. ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పౌరసంబందాల శాఖ అధికారి కార్యాలయల్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసంబందాల అధికారి శ్రీనివాసరావు, మేనేజర్ లక్ష్మణ్‌కుమార్, సీనియర్ జర్నలిస్టు ఆకుతోట ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మీడియా అకాడమీ కార్యదర్శి



వ్యసనమే కాటు!

- అదనపు 'నిషా' కోసం ఇంజక్షన్లు, టానిక్‌లు
- విచ్చలవిడిగా నిద్రమాత్రల వినియోగం
- బానిసవుతున్న ఇరు జిల్లాల యువత
- కొన్ని మెడికల్ షాపులే మత్తు కేంద్రాలు
- తల్లిదండ్రులకు అనుమానం రాకుండా..
- ప్రిస్కిప్షన్ లేకుండా అమ్మకాలు
- యువత భవితను బలిగొంటున్న మహమ్మారి

పండుగలు, శుభకార్యాల సందర్భంలో 'బంధుమిత్రులు' సరదాగా పార్టీలు చేసుకోవడం సర్వసాధారణం. ప్రస్తుతం డోస్ పెరిగి మద్యం మత్తు సరిపోక.. అదనపు కిక్కు కోసం గంజాయితో ఎంజాయ్ చేయడం ప్రారంభించారు. అది కూడా సరిపోక సరికొత్త వ్యసనాలకు బానిసవుతున్నారు. నిద్ర పట్టని కొందరు వ్యక్తులు ఉపశమనం కోసం వాడే నిద్రమాత్రలను వాడుతున్నారు. పిప్పరమెంట్లలా ఎక్కువ మోతాదులో పిల్స్ వేసుకుంటూ మత్తులో తూలుతున్నారు. గతంలో మద్యం, మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన వారు అదేస్థాయిలో మత్తును పొందేందుకు మెడికల్ షాపుల్లో లభించే స్లీపింగ్ పిల్స్‌ను, ఇంజక్షన్లను అలవాటు చేసుకుంటున్నారు.

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం

మోతాదు దాటితే ముప్పే

కొన్ని రకాల మాత్రలు నిద్రపట్టడానికి వాడే తాత్కాలిక మార్గాలు. వైద్యుల సలహా మేరకు తీసుకుంటే పర్వాలేదు.. కాని మోతాదు దాటిందా ముప్పు వాటిల్లినట్లే. ఒక్కోసారి ప్రాణనష్టం కూడా జరగొచ్చు. అయితే కొందరి యువతకు ప్రస్తుతం అది వ్యసనంగా మారుతోంది. గతంలో గంజాయి దమ్ము కొట్టినవారు, మద్యం తాగి ఊగిసలాడినవారు, మాదక ద్రవ్యాల మత్తులో మునిగిపోయినవారు ఆయా అలవాట్లను మానుకోలేకపోతున్నారు. అయితే ప్రస్తుతం ఆయా అలవాట్లను మానుకోలేక అదేస్థాయిలో మత్తును పొందడానికి ఆరాటపడుతున్నారు. అందుకోసం కొత్త కొత్త అంశాలను అన్వేషిస్తున్నారు. అందులో భాగంగానే నిద్రమాత్రల మత్తుకు అలవాటుపడిపోతున్నారు. వాటితోపాటుగా ఫోర్ట్‌విన్, మెడిజోలమ్, కెటమింగ్, ప్రొపటల్ వంటి ఇంజక్షన్లు వేసుకుంటున్నారు. వాటిని కొద్ది రోజులపాటు నిరంతరంగా వాడి వ్యసనంగా మార్చుకుంటున్నారు. వైద్యుల నుంచి ఎలాంటి సలహాలు లేకుండానే ఇష్టారీతిన మోతాదుకు మించిన మాత్రలు వేసుకుని అనారోగ్యం భారిన పడుతున్నారు. వాస్తవానికి వైద్యులు సలహా ఇచ్చేది ఒకటి లేదా రెండు మాత్రమే.. కాగా మత్తు కోసం యువత నాలుగు నుంచి ఆరు మాత్రలు వరకు వేసుకుని దానికి అదనంగా మత్తునిచ్చే పలు రకాల టానిక్‌లను బాటిళ్ల కొద్ది తాగుతున్నట్టు సమాచారం.

ప్రిస్కిప్షన్ లేకుండానే అమ్మకాలు

నిద్రమాత్రలను వైద్యుల ప్రిస్క్రిప్షన్ ప్రకారమే విక్రయించాలి. వైద్యులు సూచించిన మేరకే మాత్రలు ఇవ్వాలి. ఒక్క నిద్రమాత్రలే కాదు అసలు ఎలాంటి మందుల అమ్మకాలైనా డాక్టరు ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మకాలు చేయకూడదని ప్రభుత్వ ఆదేశాలు కూడా ఉన్నాయి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో సుమారు ఐదువేల మెడికల్ షాపులు ఉండగా... అందులో సగానికి పైగా షాపుల వారు డాక్టర్ల నుంచి నిద్రమాత్రలకు సంబంధించి ఎలాంటి ప్రిస్క్రిప్షన్ లేకుండానే అమ్మకాలు సాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు మెడికల్ షాపుల యజమానులు అధికారులకు తెలియకుండా ఉండేలా కేవలం మత్తుకోసం మాత్రలు తీసుకునే వారికంటూ ప్రత్యేకంగా సమయం కేటాయిస్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. దీనిపై అధికారులు పూర్తిస్థాయిలో దృష్టిసారించకపోవడం వల్లనే యువత ఈ రకమైన ధోరణిలో కొత్తగా మత్తుకోసం ఆరాటపడుతున్నట్టు తెలుస్తోంది.



దుష్ప్రభావాలు ఇలా..

- దీర్ఘకాలంగా నిద్రమాత్రలు తరచూ తీసుకుంటుంటే దాని అవశ్యం మరింత పెరుగుతుంది. కాబట్టి ప్రతిసారి ఎక్కువ మోతాదులో తీసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి ఇలాంటి మాత్రలు ఒక వారంకు మించి ఎక్కువగా తీసుకోకూడదు.
- నిద్ర మాత్రలు తినడం వల్ల నిధానంగా కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. ఈ నిద్రమాత్రల ప్రభావం ఉదయం వరకు ఉన్నట్లైతే అది దినచర్య మీద ప్రభావం చూపుతుంది.
- ప్రవర్తనలో మార్పులు వస్తుంటాయి. నిద్రమాత్రలు ఎక్కువగా తీసుకోవడం వల్ల ప్రమాదకరమైన అమ్నీషియా జబ్బుకు దారితీస్తుంది.
- స్లీపింగ్‌పిల్స్ వల్ల కళ్లు తిరగడం, కింద పడిపోవడం జరుగుతుంది. ఈ పరిస్థితుల్లో వెంటనే ఆసుపత్రిలో చేర్చకపోతే చాలా ప్రమాదం.
- నిద్రమాత్రలు వేసుకోవడం వల్ల మోతాదు ఎక్కువైతే కోమాలోకి వెళ్లడం లేదా మరణం పొందవచ్చు. నిద్రమాత్రలు వల్ల శ్వాసలో ఇబ్బందులు కలుగుతాయి.
- నిద్రమాత్రలు శ్వాసను నెమ్మదిస్తాయి. గాఢశ్వాస లేకుండా చేస్తాయి. అస్తమా రోగులకు ఈ మందులుమంచివి కావు.
- ఇవి నిరంతరం వాడితే ఆకలిని చంపేస్తాయి. జీవక్రియ మందగిస్తుంది.
- కొంతమంది నిద్రమాత్రలు ఆల్కహాల్‌తో కలిపి తీసుకుంటారు. ఇది ప్రమాదకరం.. మరణానికి దారితీస్తుంది.
- గర్భిణులు, బాలింతలు వీటిని వాడటం వల్ల ఆ ప్రభావం శిశువుపై పడుతుంది.



తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి

డాక్టర్ ఎం.నాగేశ్వరరావు ఎండీ, ఖమ్మం



ఎవరైనా మత్తుకు అలవాటు పడితే మానడం కష్టమే. యువత మత్తుకోసం ఎక్కువ మోతాదులో తీసుకుంటే అదే వ్యసనంగా మారే అవకాశాలున్నాయి. అల్కహాల్ తీసుకునేవారు అది లేకపోతే ఎలా ఆవేదన చెందుతారో, నిద్రమాత్రలకు అలవాటుపడిన వారు కూడా అలాగే వ్యవహరిస్తారు. వీటిని ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయాలు చేయకూడదు. పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి.



తొలగించనున్న చిత్రకూట మండపం ఇదే

ముఖ్యమంత్రి ఆమోదిస్తే..

- మారనున్న భద్రాద్రి రామాలయ రూపు రేఖలు
- చుట్టూ ఆలయాలకు మార్పులు, చేర్పులు
- చిత్రకూట మండపాన్ని తొలగించే అవకాశం

భద్రాచలం: రామ భక్తులు ఎదురు చూస్తున్న సమయం రానే వచ్చింది. దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచల రామక్షేత్రం అభివృద్ధికి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు, రహదారులు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దేవాదాయ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టిసారించారు. ఫలితంగా భద్రాద్రి రూపు రేఖలు మారే అవకాశం కన్పిస్తోంది. ఇప్పటికే చిన జీయర్‌స్వామి మాస్టర్ ప్లాన్‌కు పచ్చజెండా ఊపారు. ఇక సీఎం కేసీఆర్ ఆమోదమే తరువాయి.. ఏడాదిగా ఇందుకు సంబంధించిన ప్రక్రియ సాగుతోంది. పనులకు సీఎం ఆమోదముద్ర వేసిన తరువాత టెండర్లను ఆహ్వానించనున్నారు. గతంలో సీఎం చంద్రశేఖర్ రావు పలుమార్లు భద్రాద్రి అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. అవసరమైతే భద్రాద్రిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం పేర్కొన్నారు. దీనికోసం ఎన్ని నిధులైనా ఖర్చు చేస్తామని ప్రకటించారు. అభివృద్ధికి చకచకా అడుగులు పడుతుంటంతో భద్రాద్రి వాసుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా రెండు ప్రాకారాలతో సువిశాలంగా ఆలయాన్ని విస్తరించనున్నారు. ఫలితంగా రాబోయే కాలంలో భద్రాద్రి రామాలయం మరింత శోభాయమానంగా భక్తులకు కనిపించనుంది.

రెండు ప్రాకారాలతో ఎన్నో సొబగులు

మాస్టర్‌ప్లాన్‌లో అత్యంత ప్రధానమైన అంశం ఆలయానికి రెండు ప్రాకారాలు నిర్మించడం. ఇందులో తొలి ప్రాకారంలో స్వామి వారి కైంకర్యాలకు ప్రాధాన్యమిచ్చారు. ప్రధాన ఆలయం, లక్ష్మీతాయారు ఆలయం, భద్రుడి కోవెల, చుట్టూ ఆలయాలు, చిన్న యాగశాల, కనకసీతమ్మవారి కోవెల ఉంటాయి.. ఉత్తరం కంటే దక్షిణం తక్కువగా ఉంది. ఉత్తరం ఎంత వెడల్పు ఉందో అంతే వైశాల్యంతో దక్షిణ భాగాన్ని విస్తరింపజేయనున్నారు. దక్షిణం వైపు 35 అడుగుల వెడల్పుతో మొదటి ప్రాకారం నిర్మించనున్నారు. ఈక్రమంలో కొన్ని దశాబ్దాలుగా ఉన్న చిత్రకూట మండపాన్ని సైతం తొలగించనున్నట్టు తెలుస్తోంది. రెండో ప్రాకారం 50 అడుగుల వెడల్పుతో నిర్మించనున్నారు. ఇందులో నిత్య కల్యాణాలు, దర్బారు మండపం, భక్తులు వేచి ఉండేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారని సమాచారం.

ఆలయాలకు మార్పులు, చేర్పులు

రామాలయంలో దక్షిణం వైపు ఉన్న చుట్టూ ఆలయాల్లో మార్పులు, చేర్పులకు శ్రీకారం చుడతారు. కామన్ గుడ్ ఫండ్ నుంచి రూ.30 లక్షలతో 1993-95లో చుట్టూ ఆలయాలను నిర్మించారు. అప్పటి ఈవో సోమ శేఖర్ ఇందుకు శ్రీకారం చుట్టగా 1995-97లో ఈవోగా పని చేసిన రఘునాథ్ సమయంలో నిర్మాణం పూర్తయ్యింది.. చుట్టూ ఆలయాల్లో భగవంతులు, భాగవతుల కోవెలలున్నాయి. పరవాసు దేవులు, కనక సీతమ్మ, వేణుగోపాలస్వామి, వేంకటేశ్వరస్వామి, వరాహ స్వామి, హయగ్రీవస్వామి, చెన్నకేశవ స్వామి ఆలయాలున్నాయి. భాగవతుల్లో మనవాల మహాముడి, రామానుజలవారు, తిరుమంగై ఆళ్వార్, నమ్మాల్వార్, విశ్వక్సేనుల వారి సన్నిధి, సత్యనారాయణస్వామి, గోదాదేవి అమ్మవారి ఆలయాలు సైతం ఉన్నాయి. ఇవన్నీ ప్రస్తుతం ఉన్న చిత్రకూట మండపం ప్రాంతంలో ఏర్పాటు చేయనున్నారు. ఈసారి వీటిని పూర్తిగా రాతితో నిర్మించేందుకు అధికారులు నిర్ణయించారు.

తొలగించనున్న చిత్రకూట మండపం

రామాలయానికి దక్షిణం వైపున ఉన్న చిత్రకూట మండపానికి 1967 జూలై 15న అప్పటి ఉప ప్రధాని మొరార్జీ దేశాయ్ శంకుస్థాపన చేశారు. 1982 ఏప్రిల్ 3న అప్పటి ఉమ్మడి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పీవీ చౌదరి ప్రారంభించారు. చిత్రకూట మండపం నిర్మాణం విడతలవారీగా చేపట్టారు. చివరల్లో చిత్రకూట మండపం అభివృద్ధికి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కామన్‌గుడ్ ఫండ్ నుంచి రూ.10 లక్షలను అభివృద్ధి పనులకు కేటాయించారు. ఆరంభంలో ఇక్కడ సంగీత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం లడ్డూ ప్రసాదం తయారీకి వినియోగించారు. భద్రాద్రి దేవస్థానం ఈవోగా ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ బాధ్యతలు చేపట్టిన అనంతరం 2010-11 నుంచి భక్తరామదాసు జయంతి ప్రయుక్త వాగ్గేయకారోత్సవాల సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా వినియోగిస్తున్నారు. ముఖ్య ఉత్సవాల సమయంలో లడ్డూ ప్రసాదం తయారీకి సైతం వినియోగిస్తున్నారు. చిత్రకూట మండపాన్ని ప్రస్తుతం ఉన్న చోట నుంచి తొలగించి మరో ప్రాంతంలో నిర్మించనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.



వెనక్కి జరగనున్న ఆళ్వార్ల ఆలయాలు



మరింత విస్తరించనున్న మాడ వీధులు

చుంచుపల్లికి శుద్ధజలం

- నవభారత్ చొరవతో ఏర్పాటు
- ఆనందం వ్యక్తం చేస్తున్న గిరిజనులు
- గరళజలం నుంచి విముక్తి



చుంచుపల్లితండాలో ఏర్పాటు చేసిన సురక్షిత నీటి కేంద్రం



తాగునీటిని తీసుకెళ్తున్న చుంచుపల్లి తండా గిరిజనులు

పోస్టాఫీస్ సెంటరు: ఒకరు కాదు ఇద్దరు కాదు పదుల సంఖ్య లో ప్రజలు మృత్యువాతపడ్డారు. మరికొందరు మంచానికి పరిమితమయ్యారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యచికిత్స లు చేయించుకున్నారు. అయినప్పటికీ ఫలితం లేకుండాపోయింది. అధికారులు పర్యవేక్షించారు. తాగేనీటిలో ప్రమాదకర ఖనిజాలు ఉన్నాయని తేల్చారు. చర్యల్లో మాత్రం నిర్లక్ష్యం వహించారు. ఇదేం తెలియని గిరిజనులు అదే నీటిని తాగారు. ఫలితంగా గ్రామంలో మరణమృందం నిరాటంకంగా మోగింది. ఇన్నాళ్లకు నవభారత్ రూపంలో వారి కష్టాలకు చెక్ పడింది.

నవభారత్ చొరవతో..

కొత్తగూడెం పంచాయతీ పరిధిలో చుంచుపల్లితండాలో 20నుంచి 30మంది కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మృత్యువాత పడ్డారు. దీన్ని గమనించిన నవభారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ పాల్వంచ సహకారంతో రూ. 17లక్షల వ్యయంతో చుంచుపల్లితండాలో శుద్ధజల కేంద్రం ఏర్పాటు చేశారు. నీటిని శుద్ధి చేసేందుకు అధునాతనయంత్రాలను ఉపయోగిస్తున్నారు. ఫలితంగా గ్రామప్రజలకు గరళ జలం నుంచి విముక్తి లభించింది. 20 లీటర్ల తాగునీటిని కేవలం రూ. ఐదుకే అందచేస్తున్నారు. దీంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో తమ కష్టాలను 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తెచ్చిందని ఈ సందర్భంగా గిరిజనులు పేర్కొనడం గమనార్హం.

ఇబ్బందులు తొలగుతాయి

సర్పంచ్ బాణోత్ లక్ష్మి




గ్రామంలో పంచాయతీ నుంచి వచ్చే నీటి ద్వారా వ్యాధు లు వస్తున్నాయని గిరిజనులు ఆందోళన చెందారు. చుంచుపల్లితండాల్లో రూ. 17లక్షలతో నవభారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఆర్థిక సహాయంతో శుద్ధజలకేంద్రం ఏర్పాటు చేశారు. దీనివల్ల గ్రామస్థుల ఇబ్బందులు తొలగుతాయి.

సురక్షిత తాగునీరు అందించడం అదృష్టం

భూక్యా భీముడు, చుంచుపల్లితండా



చుంచుపల్లితండాలో సురక్షిత తాగునీరు అందించడం ఎంతో ఆనందంగా ఉంది. కిడ్నీ వ్యాధితో మా అమ్మనాన్న చందూలాల్, జాంకే చనిపోయారు. ఫ్లోరైడ్ నీరే ఇందుకు కారణమని వైద్యులు తేల్చారు. ప్రస్తుతం శుద్ధజల కేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయం.



గతంలో ఈ ట్యాంకు ద్వారానే కలుషిత నీరు సరఫరా అయి ప్రజలకు కిడ్నీ వ్యాధులు ప్రబలాయన్న వార్తలొచ్చాయి.

సూక్తి

లక్ష్య సాధనలో ఎన్నిసార్లు ఓడినా సరే.. మరోసారి ప్రయత్నించు.



వావ్.. చార్లెస్ వంతెన

స్విట్జర్లాండ్‌లోని ఆల్ఫ్స్ పర్వతాల్లో పచ్చదనం పరుచుకున్న అందాలతో, ప్రకృతి శోభతో అలరారే రెండు కొండ ప్రాంత గ్రామాలే.. జెర్మట్, గ్రెచెన్. వాటి మధ్యలో లోతైన గ్రాబెంగూఫర్ లోయ. గ్రెచెన్ నుంచి జెర్మట్‌కు చేరుకోవాలంటే ఆ లోయతో పాటు, చిన్న చిన్న కొండలూ ఎక్కి దిగాల్సిందే. మొత్తంగా మూడు గంటల సమయం పడుతుంది. అక్కడి ప్రజలకు ఇప్పుడు ఆ సమస్య తీరిపోయింది. కేవలం పది నిముషాల్లోనే ఇరు గ్రామాలకు చకచకా వెళ్లిపోవచ్చు. ఎలానో తెలుసా? ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెన అక్కడ ప్రారంభించారు.



ఆల్ఫ్‌పర్వతాల్లోని రెండు కొండల మధ్య ఓ పొడవాటి వంతెన నిర్మించారు. దాని పేరు "చార్లెస్ కువోనెన్'. గాలికి ఊగుతూ, తూగుతూ ఉండే ఆ వంతెనను చూస్తుంటే.. కొందరికి కొండల మధ్య వెండి ఊయల్లా తోస్తుంది. ఇంకొందరికి నడిచే రోలర్ కోస్టర్‌లా కనిపిస్తుంది. ఇది సస్పెన్షన్ మోడల్ బ్రిడ్జి. వంతెనపై నడుస్తుంటే కాస్త ఊగుతూ ఉంటుంది.

జూలై 29న ప్రారంభమైన ఈ వంతేన ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనగా రికార్డుల్లోకి ఎక్కింది. దీని పొడవు 494 మీటర్లు.

ఈ వంతెన భూ ఉపరితలానికి 85 మీటర్ల ఎత్తులో ఉంది.


ఇప్పటివరకు జర్మనీలోని 'టైటాన్ -ఆర్‌టీ' వంతెనను అతి పొడవైనదిగా పేర్కొనేవారు.

ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనల్లో రష్యాలోని 'స్కైపార్క్ బ్రిడ్జ్' మూడో స్థానంలో ఉంది. 2016 సోచి ఒలింపిక్స్ సందర్భంగా దీన్ని నిర్మించారు.

ఎత్తయిన ప్రదేశాలను చూసి భయపడేవారు, 'చార్లెస్ కువోనెన్' వంతెన దాటాలంటే కళ్లు మూసుకోవాల్సిందేనని జెర్మట్ ట్రావెల్ బోర్డు ప్రతినిధి అంటున్నారు.

రోడ్డు మార్గంలో వంతెన కట్టాలంటేనే ఓ నెల రోజుల సమయం పడుతుంది. కానీ రెండు కొండల మధ్యలో నిర్మించిన ఈ బ్రిడ్జిని కేవలం 10 వారాల్లోనే పూర్తి చేయడం విశేషం.

రంగులు వేయండి



బొమ్మ గీయండి



టంగ్ ట్విస్టర్స్



1. I would if I could, and if I couldn't, how could I?You couldn't, unless you could, could you?
2. The crow flew over the river with a lump of raw liver.
3. National Sheepshire Sheep Association

ఒకే అక్షరం

1. TOTAL	మొ	
2. BUD	మొ	
3. PLANT	మొ	

నవ్వుల్ నవ్వుల్



రాహుల్ : కుట్టేముందు దోమలు ఎందుకు శబ్దం చేస్తాయి?
రోహిత్ : దాడి చేయబోతున్నాను అని వర్తమానం ఇవ్వడం యుద్ధనీతిలో భాగం.

చుక్కలు కలపండి



దారి కనుక్కోండి



చెప్ప గలరా?

జాలిలో ఉన్నా కానీ గాలిలో లేను
బిరుదులో ఉన్నా కానీ అరుదులో లేను
లిపిలో ఉన్నా కానీ తాపిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

ఔనా!



వందలో డెబ్బై శాతం మంది 'హైపనిక్ జెర్క్' ఎదుర్కొన్నవారే. ఇదేదో కొత్త వ్యాధి అని అనుకుంటున్నారా? అదేం కాదు. మాంచి నిద్రలో ఉన్నప్పుడు ఎక్కడ నుంచో కింద పడుతున్నట్లు అనిపించి చటుక్కున మెలకువ వస్తుంది. అదే 'హైపనిక్ జెర్క్'.

మీకుతెలుసా?

మీకు చెట్లతో కూడిన అరణ్యాలే తెలుసు.. మరి శిలలతో ఉన్న అడవి తెలుసా? చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో ఉన్న పొడవైన శిలల సముదాయాన్నే 'స్టోన్ ఫారెస్ట్' అని పిలుస్తారు.



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ఐత్యంకమ ▸ ....
2. సందనపా ▸ ....
3. పిగూడుట్ట ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. IRAN ▸ ....
2. IDWE ▸ ....
3. DMBU ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

1.RAIN 2.WIDE 3.DUMB

‘కట్టు’తప్పుతోంది!

●డబుల్ నిర్మాణాల్లో నాణ్యతకు మంగళం

జూలూరుపాడు: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు నాసి రకంగా చేపడుతున్నారు. ఫలితంగా అవి ఎంతకాలం ఉంటాయో అర్థం కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. పనుల ప్రదేశంలో కాంట్రాక్టర్ పత్తా లేకపోవడం, అధికారులు పర్యవేక్షించకపోవడంతో నాణ్యత నేతిబీర చందంగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నాసిరకమైన ఇసుక, కంకర వినియోగించి నిర్మిస్తుండడంతో పునాది నెర్రెలిస్తోంది. వాటర్ క్యూరింగ్ కూడా అంతంతమాత్రంగానే చేపడుతుండటంతో నిర్మాణ దశలోనే గోడలు బీటలు వారుతున్నాయి.

ఇలా అయితే ఎలా..

జిల్లాలో పలు చోట్ల డబుల్ ఇళ్ల నిర్మాణాలు సాగుతున్నాయి. ఇప్పటికే దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి డబుల్ ఇళ్లను ఆర్‌అండ్‌బీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. మంత్రి నిరంతర పర్యవేక్షణతో నిర్మాణాల్లో నాణ్యత పాటించారని స్థానికులు అంటున్నారు. కానీ మిగతా చోట్ల ఆ పరిస్థితి లేదు. పనుల ప్రారంభంలోనే పరిస్థితి ఇలా ఉంటే నిర్మాణం పూర్తయ్యాక ఇళ్లు ఎలా ఉంటాయని వారు ప్రశ్నిస్తున్నారు. ఉదాహరణకు భద్రాచలం నియోజకవర్గంలోని చర్లలో నిర్మిస్తున్న డబుల్ ఇళ్లల్లో స్థానికంగా వాగుల్లో లభించే ఇసుకను వాడుతున్నారు. 53 గ్రేడ్ సిమెంట్ వాడాలి. పునాది, ఫిల్లర్లు, స్లాబ్, బీం ల నిర్మాణానికి ఓపీసీ సిమెంట్‌ను వినియోగించాలి. ఎలివేషన్‌కు పీపీసీ సిమెంట్‌ను ఉపయోగించాలి. కానీ ఎక్కడ కూడా ఇలా చేస్తున్న దాఖలాలు లేవు. కరకగూడెంలో నిర్మిస్తున్న డబుల్ ఇళ్ల నిర్మాణంలో వాటర్ క్యూరింగ్ చేయడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. దీనిపై అధికారులను ప్రశ్నించినా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వాపోతున్నారు.

● జూలూరుపాడు మండలం పడమటనర్సాపురంలో 100 డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలను చేపట్టేందుకు అధికారులు స్థలాలను గుర్తించి నివేదికలు అందజేశారు. సర్వే నెంబరు 119లో 27 ఇళ్ల నిర్మాణాలకు ప్రభు

కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం

త్వం రూ.1.36 కోట్లు కేటాయించింది. కొన్ని నెలల క్రితం పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ వీటి నిర్మాణాలను ప్రారంభించారు. ఇళ్ల నిర్మాణాలను కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా చేపడుతున్నారు. అధికారులు పనులను పర్యవేక్షించకపోవడంతో ఆడింది ఆట పాడింది పాటగా మారుతోంది. ఫిల్లర్ల నిర్మాణంలో వాటర్ క్యూరింగ్ చేస్తున్నపుడు దాని చుట్టూ గోనె బస్తాలను చుట్టాలి. దీనిపై వాటర్ క్యూరింగ్ చేస్తే ఎప్పుడూ తడిగా ఉంటుంది. అది ఫిల్లర్‌ను దృఢంగా మారుస్తుంది. గోనెబస్తాల మాట దేవుడెరుగు కనీసం వాటర్ క్యూరింగ్ చేసే పరిస్థితి కూడా కన్పించడం లేదని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ఇక గోడలకు వాడే సిమెంట్ ఇటుకల గురించి ఎంత తక్కువ చెప్పుకొంటే అంత మంచిది. అసలు ఆ ఇటుకల్లో ఏ స్థాయిల్లో సిమెంట్, ఇసుక వాడుతున్నారో పరిశీలించకుండానే వాడుతున్నారని క్షేత్రస్థాయి పరిస్థితులను చూస్తే అర్థమవుతోంది.

జిల్లావ్యాప్తంగా మంజూరు ఇలా..

కొత్తగూడెం నియోజకవర్గానికి అత్యధికంగా 800 ఇళ్లు మంజూరయ్యాయి. 400 కొత్తగూడెం పట్టణం, మండ లానికి, 400 ఇళ్లు పాల్వంచ మండలం, పట్టణానికి మంజూరయ్యాయి. సుమారు 30వేల పై చిలుకు దరఖాస్తులు అధికారులకు అందాయి.

● ఇల్లెందు నియోజవర్గంలో ప్రభుత్వం 400 ఇళ్లను కేటాయించింది. మొదటి దఫాగా ప్రతి మండలానికి 80 ఇళ్ల చొప్పున కేటాయించారు. కామేపల్లి మండలం మద్దులపల్లికి 20, కామేపల్లికి 20, పండితాపురానికి 20, కెప్టెన్‌బంజర్‌కు 20 ఇళ్లు మంజూరయ్యాయి. కెప్టెన్‌బంజరులో మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. ఇల్లెందు మండలం లలితాపురంలో 20 ఇళ్లు స్లాబ్ దశకు వచ్చాయి. చల్లసముద్రం పంచాయతీ వేముల వాడలో 20 ఇళ్లు శ్లాబ్ లెవల్‌కు వచ్చాయి. రాగబోయిగూడెం పంచాయతీలో తంగెళ్లగడ్డలో 20 ఇళ్లు పునాది దశను దాటాయి. గార్ల మండలం పుల్లూరులో 80 ఇళ్లు మంజూరై నిర్మాణం ప్రారంభమైనా స్థలం వివాదంతో ఆపివేశారు. ముల్కనూరు, సెరిపురం, సీతంపేట గ్రామాల్లో 60 ఇళ్లు మంజూరైనప్పటికి ప్రభుత్వ స్థలం దొరక కపోవడం వల్ల నిర్మాణానికి నోచుకోలేదు. బయ్యారం మండలం నామాలపాడులో 20 ఇళ్లు బేస్‌మెంట్ వరకు నిర్మించారు. బాలాజీపేట, ఇస్కమేరి, రామచంద్రాపురంలో పనులు ప్రారంభానికి నోచుకోలేదు. టేకులపల్లి మండలం తొమ్మిదో మైలు తండాలో 20 ఇళ్లు బేస్‌మెంట్ వరకు వచ్చాయి. సులానగర్, టేకులపల్లిలో 20 ఇళ్లు శ్లాబ్ వరకు, చేరుకొన్నాయి.

● పినపాక నియోజకవర్గంలో మొత్తం ప్రభుత్వం 320 ఇళ్లను మంజూరు చేసింది. వీటిలో పినపాకలో 53 ఇళ్ల నిర్మాణాలు తుది దశలో ఉన్నాయి. కరకగూడెం మండలంలో 27 ఇళ్ల నిర్మాణాలు శ్లాబ్‌లెవల్ వరకు వచ్చాయి. మణుగూరు మండలంలో 80 ఇళ్ల నిర్మాణాలు లెంటల్ లెవల్ వరకు జరిగాయి. అశ్వాపురంలో 40 ఇళ్లు శ్లాబ్, మరో 40 ఇళ్లకు పునాదులు మాత్రమే తీశారు. గుండాల మండలానికి 80 ఇళ్లు మంజూరయ్యాయి. పనులు నత్తనడకన సాగుతున్నాయి.

● భద్రాచలం పట్టణంలో 88 ఇళ్లు తుది దశలో ఉన్నాయి. దుమ్ముగూడెం మండలంలో 90 ఇళ్లు నిర్మిస్తుండగా అది కూడా అంతంతమాత్రంగా.. చర్ల మండలంలోని ఆర్ కొత్తగూడెంలో 40 ఇళ్లు, చర్ల ప్రాంతంలో 40 ఇళ్లు నిర్మిస్తున్నారు. బూర్గంపాడు మండలంలో 31 ఇళ్లు మోరంపల్లి బంజరుకు మంజూరయ్యాయి. వీటిలో 29 ఇళ్ల నిర్మాణాలే ప్రస్తుతం జరుగుతున్నాయి.

●అశ్వారావుపేట నియోజకవర్గంలో 400 ఇళ్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఇక్కడ ఇటీవల ఆర్‌అండ్‌బీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నపురెడ్డిపల్లి శాంతినగర్, దమ్మపేట మండలం గండుగులపల్లి, అశ్వారావుపేట మండలం బచ్చువారి గూడెం పంచాయతీ పెదవాగు ప్రాజెక్టులో డబుల్ ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించారు. ములకలపల్లిలో 15 ఇళ్లు పూర్తయ్యాయి. చంద్రుగొండ మండలంలో బెండాలపాడు, తిప్పనపల్లి గ్రామాలకు మాత్రమే 20 చొప్పున 40 ఇళ్లు మంజూరయ్యాయి. నిర్మాణాలు అంతంతమాత్రంగా సాగుతున్నాయి.



నెర్రెలిచ్చిన ఓ ఇంటి నిర్మాణ బెస్‌మెట్

చర్యలు తీసుకుంటాం
రాంరెడ్డి, ఐటీడీఏ ఏఈ

డబుల్ బెడ్ రూం నిర్మాణాలను కాంట్రాక్టర్ నాశిరకంగా చేపడితే చర్యలు తీసుకుంటాం. నిర్మాణాలను పర్యవేక్షించి నాశిరకంగా చేపట్టినట్లు తేలితే ఉపేక్షించబోం. ఇప్పటికైతే నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపడుతున్నారు. కాంట్రాక్టర్లకు కూడా అవగాహన కల్పించాలి.

బీఎంఎస్ ప్రకటన విడ్డూరం

● ఏఐటీయూసీ విమర్శ

రుద్రంపూర్: తమ కృషితోనే 665మంది గిరిజనులకు ఉద్యోగాలు వస్తున్నాయని బీఎంఎస్ చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని ఏఐటీయూసీ నాయకులు కూసన వీరభద్రయ్య, వంగా వెంకట్ ఎద్దేవా చేశారు. కొత్తగూడెంశేషగిరిభవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. రానున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఓట్ల శాతాన్ని ఇంకొంత పెంచుకోవడానికే ఈ అబద్ధపు ప్రచారం చేసుకుంటోందని ఆరోపించారు. 2013లో నాటి స్పీకర్ నాదెండ్ల మనోహర్‌రావు మణుగూరు ఏరియాను సందర్శించి గిరిజనులకు 665 బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశిస్తే.. మొదటి విడతగా 175 గిరిజనులను ఉద్యోగాల్లోకి తీసుకుంటామని 2014లో నోటిఫికేషన్ జారీ చేశారన్నారు. అయితే కరీంనగర్ గిరిజనులు దీనిని వ్యతిరేకిస్తూ హైకోర్టును ఆశ్రయించడం వల్ల వాటికి బ్రేక్ పడిన సంగతి అందరికి తెలిసిందేనని గుర్తు చేశారు తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ఉన్న గిరిజనులందరికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకే యాజమాన్యం నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు.

ఓర్వలేక ఐఎన్‌టీయూసీపై అక్కసు

● ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు జలీల్

పాల్వంచ టౌన్: కార్మికసంఘాలను ఒక్కతాటిపైకి తెచ్చి సుమారు 21వేల మంది కార్మికుల క్రమబద్ధీకరణకు కృషి చేసిన ఐఎన్‌టీయూసీపై అక్కసుతోనే టీఆర్‌వీకేఎస్ నాయకులు అసత్య ఆరోపణలతో బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్. జలీల్ ధ్వజమెత్తారు. ఈ మేరకు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి కృషితో 13 సంఘాల సహకారంతోనే ఉద్యమాలు చేసి ఎన్‌పీడీసీఎల్, ఎస్‌పీడీసీఎల్‌లో అత్యధికంగా కార్మికులకు పర్మినెంట్ చేసే అవకాశం దక్కిందన్నారు. దీంతో బెంబేలెత్తిన కొందరు వ్యక్తులు కోర్టును ఆశ్రయిస్తే.. అది కాంగ్రెస్ ప్రోద్బలంతోనే జరిగిందని ప్రచారం చేయడం తగదన్నారు. ఈ తప్పుడు ప్రచారాలను దీటుగా ప్రతిఘటించి తీరుతామన్నారు.

ఈ ప్రకటన జారీ చేసిన వారిలో ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదం రామకృష్ణ, పట్టణ ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి శనగ రాంచందర్ తదితరులున్నారు.

వైద్యులు.. అతిథులు!

(ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం)

జిల్లాలో 29 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు న్నాయి. భద్రాచలం, కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో మూడు ఏరియా ఆసుపత్రులు న్నాయి. అశ్వారావుపేట, బూర్గంపాడు, ఇల్లెందుకు మూడు కమ్యూనిటి హెల్త్ సెంటర్లు ఉన్నాయి. జిల్లాలో మొత్తం 15 ఆసుపత్రులు 24గంటల సేవలు అందచేస్తున్నాయి. ఏరి యా ఆసుపత్రిలో పని చేసే వైద్యులు ఉ దయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నాం రెండు గంటల వరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్యం అందించాల్సి ఉంటుంది. కొన్ని సం దర్భాల్లో కాల్ డ్యూటీ డాక్టర్లు మాత్రం పిలవగానే వైద్యసేవలు అందిస్తున్నారు. పీహెచ్‌సీల్లో వైద్యులు ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్యసేవలు అందించాలి. కానీ అలాంటి దాఖలాలు ఎక్కడా కన్పించడం లేదు.

మంత్రి ఆదేశించినా మారరా?

ఇటీవల వైద్యారోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి జిల్లాలో పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణపై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో వైద్యులతో అంతర్గత సమావేశం నిర్వహించారు. పద్ధతి మార్చుకోవాలని సూచించారు. పలువురికి చీవాట్లు పెట్టారు. అయినా వైద్యుల పనితీరులో మార్పు లేదు.

105 మంది ప్రభుత్వ వైద్యులు

జిల్లాలో సుమారు మొత్తం 105 మంది ప్రభుత్వ వైద్యులు ఉన్నారు. వీరిలో సుమారు 30మంది వరకు ప్రైవేట్‌ప్రాక్టీస్ చేస్తున్నట్లు ‘ఆంధ్రజ్యోతి’ పరిశీలనలో వెల్లడైంది. వీటిలో ప్రభుత్వ నిబంధనల ప్రకారంగానే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రాథమిక ఆ రోగ్య కేంద్రాల్లో వారికి ఇచ్చిన సమయాన్ని పాటిస్తూ మిగతా సమయాల్లో ప్రైవేట్ ప్రాక్టీస్ చేస్తున్నారు. ప్రభుత్వ వైద్యశాలలకు వచ్చే రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు రావాలని అక్కడ వైద్యం చేస్తామని పరోక్షంగా చెబుతున్నారనే ఆరోపణలున్నాయి. కొందరు వైద్యులు ఇతర ప్రాంతాల నుంచి పీహెచ్‌సీలకు రావడంతో సమయపాలన పాటించ డం లేదని ఆరోపణలున్నాయి.



ఏరియా ఆసుపత్రిలో
దంత పరీక్ష చేస్తున్న వైద్యుడు

డాక్టర్ల తీరు ఇలా...

●కొత్తగూడెంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న వివిధ విభాగాలకు చెందిన వైద్యులు సమయాన్ని పాటిస్తున్నారు. సాయంత్రం సమయాల్లో వావారు ఏర్పాటు చేసుకున్న ఆసుపత్రుల్లో వైద్యసేవలను నిర్వహిస్తున్నారు. వీరిలో డాక్ట ర్‌రూబీ జాక్సన్, మాలతీక్రిష్టినా, డాక్టర్ రాంకుమార్, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ జనార్ధన్ ఉన్నారు.

●పాల్వంచ ఏరియా ఆసుపత్రిలో ఇద్దరు వైద్యులు ప్రైవేట్ ఆసుపత్రులను ఏర్పాటు చేసుకుని సేవలను అందిస్తున్నారు. వీరిలో సూపరింటెండెంట్ ముక్కంటేశ్వరరావు, జేవీఎల్. శిరీష ఉన్నారు.

● భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఇరువురు వైద్యులు పట్టణంలో ప్రయివేటు వైద్యశాలలను నడుపుతున్నారు. బ్రిడ్జి రోడ్డులో బస్టాండు సమీపంలో ఒకరు, బస్టాండు వెనుక భాగంలో మరొకరు ప్రైవేట్ ప్రాక్టీసు నిర్వహిస్తున్నారు. వీరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో బాధ్యతలు నిర్వహిస్తూనే రోగులను పరోక్షంగా ప్రైవేట్ వైద్యశాలలకు రావాలని ప్రోత్సహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇదే క్రమంలో మెరుగైన వైద్యం కావాలంటే తమ వద్దకు రావాలని పేర్కొంటుండంతో తప్పనిసరి పరిస్థితుల్లో రోగులు వారిని ఆశ్రయిస్తున్నారు. బిల్లులనూ భారీగా వసూలు చేస్తుండటంతో ఇబ్బందిపడుతున్నారు.

●ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలలో ప్రస్తుతం నలగురు వైద్యులు పనిచేస్తున్నారు. ఇందులో డ్రాయింగ్ ఇన్‌చార్జ్‌గా ఉన్న డాక్టర్ చిన్నికృష్ణ జిల్లా టీబీ ఇన్‌చార్జ్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మరో ఇద్దరు వైద్యు లు ఇటీవలనే విధుల్లో చేరారు. ఉన్న మరో వైద్యుడు రమేష్ మాత్రం ప్రైవేట్ సేవలో ఉన్నారు. కొమరారం, రొంపేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నలుగురు డాక్టర్లు పనిచేస్తున్నారు. కొమరారం పీహెచ్‌సీలో ఒకే ఒక్క వైద్యురాలు కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్నారు. కొమరారం, రొంపేడ్ పీహెచ్‌సీలో సిబ్బంది సమయపాలన పాటించడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

●అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్ర భుత్వ వైద్యశాలల్లో వైద్యులు కొరత తీవ్రంగా ఉంది. అశ్వారావుపేట పీహెచ్‌సీలో నాలుగు డాక్టర్లు పోస్టులు ఉండగా, ఇద్దరు మాత్రమే ఉన్నారు. ప్రస్తుతం ఒక్క వైద్యురాలు మాత్ర మే ఉన్నారు. ఓ వైద్యురాలు సెలవుపై వెళ్లినట్టు సమాచారం.

హలో..సింగరేణి

సీఎండీ ఆఫీస్, హైదరాబాద్ 040-23393746
సీఎండీ ఆఫీస్, కొత్తగూడెం 08744-245601
డైరెక్టర్ ఫైనాన్స్ & పీఏడబ్ల్యూ 08744-243021
డైరెక్టర్ ఆపరేషన్స్ 08744-242328
డైరెక్టర్ పీఏడబ్ల్యూ ఆఫీస్ 08744-245606
డైరెక్టర్ ఈ అండ్ ఎం 08744-245005
డైరెక్టర్ పీపీ 08744-242602
జీఎం పర్సనల్ ఐఆర్ 08744-245967

అన్నింటా వృద్ధిరేటు

- గత జూలై కన్నా.. ఈ ఏడాది ఉత్పత్తిలో 14.88 రవాణాలో 21.86 ఓబీ తొలగింపులో 31.07 శాతం అధికం
- సీఎండీ అభినందనలు

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబీ వెలికితీతలో సింగరేణి వృద్ధిరేటు సాధించింది. గత జూలైతో పోల్చుకుంటే..ఈ ఏడాది అన్నింటా అధిక శాతం వృద్ధిరేటుతో ముందంజలో ఉన్నామని సీఎండీ శ్రీధర్ తెలిపారు. జూలైలో 44లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి గత ఏడాది జూలై నెలలో సాధించిన 38. 3లక్షల టన్నుల కన్న 14. 88శాతం వృద్ధిని నమోదు చేసి రికార్డు సృష్టించింది. ఈ జూలైలో 48.5లక్షల టన్నుల రవాణా చేసి గత ఏడాది సాధించిన 39.8లక్షల టన్నుల కన్నా 21. 86శాతం వృద్ధిని సాధించింది. ఓవర్ బర్డెన్ తొలగింపులోనూ గత ఏడాది జూలైలో 169. 9 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యం సాధించగా ఈ జూలై నెలలో 279. 3లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీని తొలగించి గత ఏడాదిపై 31.07శాతం వృద్ధిని నమోదు చేసిందని సింగరేణి సీఅండ్ఎండి ఎన్. శ్రీధర్ తెలిపారు. ఈ ఏడాదిలో గడచిన నాలుగు నెలల కాలాన్ని పరిగణలోకి తీసుకుంటే గత ఏడాది ఇదే కాలానికి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబీ తొలగింపుల్లో సింగరేణి సంస్థ మంచి ప్రగతిని సాధించ గలిగిందన్నారు. బొగ్గు ఉత్పత్తిలో 4.5 శాతం, బొగ్గు రవా ణాలో 13శాతం, ఓబీతొలగింపులో 31శాతం వృద్ధిని సాధించిందన్నారు.

సీఎండి శ్రీధర్ అభినందనలు

సింగరేణి సంస్థ గత ఏడాది కన్న మెరుగైన రీతిలో లక్ష్యాలు సాధిస్తూ ముందుకు సాగడంపై సీఎండీ శ్రీధర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, అధికారులకు అభినందనలు తెలిపారు. ఇదేవిధంగా నెలవారీ ఉత్పత్తి లక్షా ్యలను కూడా అధిగమిస్తూ ఈ ఏడాదికి నిర్దేశించిన 660 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.


సీఎండీ శ్రీధర్


మాట్లాడుతున్న జీఎం లక్ష్మీనారాయణ

ఇల్లెందు ఏరియాలో 75శాతం ఉత్పత్తి

ఇల్లెందుటౌన్: ఇల్లెందు ఏరియాకు నిర్ధేశించిన 75 శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినట్లు ఏరియా జీఎం కందుకూరి లక్ష్మీ నారాయణ తెలిపారు. మంగళవారం తన చాంబర్‌లో డయల్‌యువర్ జీఎం కార్యక్రమం నిర్వహించారు. జూలై లో 4.42 లక్షల టన్నులకుగాను 3.3 లక్షల టన్నులు ఉత్పత్తిసాధించి నట్లు వెల్లడించారు. 2.26 లక్షల టన్నులను రైల్వేద్వారా, 53వేల టన్నుల బొగ్గును రోడ్డు మార్గంలో రవాణా చేశామన్నారు. అనంతరం కార్మికులు వారి కుటుంబ సభ్యులు సివిల్, ఇతర సమస్యలను డయల్ యూవర్ జీఎం ద్వారా ఆయన దృష్టికి తీ సుకువచ్చారు. జేకే కాలనీలో పారిశుధ్యం తీవ్రంగా ఉందని, ఏపుగా పెరిగిన చెట్లను తొలగించాలని, 24ఏరియాలో వీధి దీపా లుఏర్పాటు చేయాలని, చెత్త తొలగించాలని కార్మిక కుటుంబాలు ఫిర్యాదు చేశాయి. ఈ కార్యక్రమంలో ఏఎస్‌వో బొల్లం వెంకటే శ్వర్లు, డీజీఎం ఎం. నర్సింహరావు, సీఎంవో డాక్టర్ నేరళ్ళ, రవికు మార్, గుర్తింపు సంఘం నాయకులు జగన్నాధం, సేవా సమన్వ యకర్త సత్యనారాయణపాసి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జీఎం నర్సింహారావు

మణుగూరు లక్ష్యాన్ని అధిగమించాం

మణుగూరు: సింగరేణి సంస్థ నిర్ధేశించిన జూలై బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిమించి 104 శాతం ఉత్పత్తిని సాధించామని ఏరియా సింగరేణి జీఎం నర్సింహారావు తెలిపారు. తన కార్యాల యంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూలైలో 4.67 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించగా 4.87 లక్షల ఉత్పత్తిని సాధించా మన్నారు. గత ఏడాదిలో ఇప్పటి వరకు 87 శాతం ఉత్పత్తి చేయగా.. ఈ ఏడాది ఇప్పటి వరకు 104 శాతం ఉత్పత్తిని సాధించి ముందున్నామన్నారు. ఓబీ వెలికి తీయడంలో 67 శాతం సాధించామన్నారు. ఏరియాలోని ఓసీ-4 ఎక్స్‌టెన్షన్‌కు సంబంధించి చెట్లను నరికేందుకు కాంట్రాక్ట్ ఇచ్చామని ఆ కాంట్రాక్టర్ త్వరలోనే పనులు ప్రారంభిస్తారని తెలిపారు. మూడో హరితహారం లక్ష్యం 5 లక్షల మొక్కలు నాటాలని నిర్ణయించా మని అందులో ఇప్పటికే 20 వేల మొక్కలు నాటామన్నారు. త్వరలోనే మిగత మొక్కలు నాటుతామన్నారు. సమావేశంలో ఎస్వోటు జిఎం కె నారాయణ. పర్సనల్ మేనేజర్ రాజేంధ్రకు మార్, డిజిఎం ఫైనాన్స్ టివి రమణ, వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్, అధికారులు రవి, సిహెచ్ శ్రీనివాస్, జ్యోతిచంద్ర పాల్గొన్నారు.

సింగరేణిలో సాంకేతిక విజ్ఞాన సదస్సు

కొత్తగూడెం: బొగ్గు పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లపై మంగళవారం కొత్తగూడెం బంగ్లోస్ ఏరియా ఇల్లెందు క్లబ్‌లో సంస్థ డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్టు బి. భాస్కర్‌రావు ఆధ్వ ర్యంలో సాంకేతిక పరిజ్ఞాన విశ్లేషణ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా భూసేకరణ, పర్యావరణ పరిరక్షణ, బొగ్గు నాణ్యత, బొగ్గు నిక్షేపాల వెలికితీత, సవాళ్లను అధిగమించడం, రాష్ట్ర డీఎంఎఫ్ నిధుల డైరెక్టర్ ఇఅండ్‌ఎం ఎస్. శంకర్, మానవ వనరుల విభాగం జనరల్ మేనేజరు ఎస్‌వీఎస్‌ఎస్. రామలింగేశ్వరుడు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఎడ్వైజరీ ప్రాజెక్టు మినిస్ట్రీ ఆఫ్ కోల్ ప్రసాద్, తెలంగాణ చైర్మన్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలాజికల్ బీఆర్‌వీ. సుశీల్‌కుమార్ హాజరయ్యారు.

వర్షాల కారణంగా..

బొగ్గు ఉత్పత్తి కొంతతగ్గింది

- కార్మికులు మరింత శ్రమించాలి
- ఉత్పత్తి పెరగాలి
- కొత్తగూడెం ఏరియా జీఎం రమణమూర్తి


మాట్లాడుతున్న జీఎం రమణమూర్తి

రుద్రంపూర్: వర్షాలు కురిసిన కారణంగా ఏరియాలో బొగ్గు ఉత్పత్తి స్వల్పంగా తగ్గిందని జీఎం కేవీ. రమణమూర్తి పేర్కొన్నారు. అయినా గత ఏడాదితో చూస్తే లక్ష టన్నుల ఉత్పత్తి అదనంగా సాధించామన్నారు. రుద్రంపూర్ జనరల్ మేనేజరు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూలై మాసంలో 6. 31లక్షల టన్నుల లక్ష్యానికి గాను 6.01 టన్నులు (95శాతం) సాధించినట్లు తెలిపారు. రైలు మార్గంలో 643రేకులు రవాణా చేసినట్లు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే 65రేకులు అదనంగా అని తెలిపారు. గౌతంఖని ఓపెన్‌కాస్టు (జీకేఓసీ) జలగం వెంగళరావు (జేవీఆర్‌ఓసీ)లో అనుకున్న ఉత్పత్తి జరుగుతోందని, వీకే 7షాప్టు, 5షాప్టు భూగర్భ గనుల్లో పని చేస్తున్న అధికారులు, సూపర్‌వైజర్లు, కార్మికులు తగిన చర్యలు తీసుకుని ఉత్పత్తిశాతాన్ని పెంచాలని సూచించారు. కొత్తగూడెం మైన్స్‌లో పని చేస్తున్న కార్మికులకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. పెరుగుతున్న బొగ్గు అవసరాల ను దృష్టిలో పెట్టుకుని కార్మికులు మరింత శ్రమిం చాలన్నారు. సింగరేణి యాజమాన్యం ఆదేశాల మేరకు ఎట్టి పరిస్థితుల్లోను గేట్‌మీటింగ్‌లకు అనుమతులు ఇచ్చేది లేదని రమణమూర్తి తేల్చి చెప్పారు. గేటుమీటింగ్‌ల్లో పాల్గొంటే వీడియోక్లిప్‌ల ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు.

రామవరం కమ్యూనిటీ హాలుకు వసతులు

కార్మికవాడలకు ప్రధాన కేంద్రమైన రామవరం కమ్యూనిటీ హాలుకు అవసరమైన ఒక డైనింగ్ హాలు, వంటశాల, మరుగుదొడ్ల నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆ పనులు వేగవంతంగా ముందుకు సాగేందుకు తగిన చర్యలు చేపట్టాలని సవిల్ విభాగం డిప్యూటి జీఎం సూర్యనారాయణను ఆదేశించారు. పారిశుద్యం పనులు సక్రమంగా నిర్వహించేలా తగిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సమయం చూసుకుని కొద్ది వ్యవధిలో కార్మికవాడలను సందర్శించి సమస్యలను నేరుగా తెలుసుకుంటానన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో ఎస్‌వో టు జీఎం షాలెం రాజు, అడిషనల్ జీఎం పీ. శ్రీని వాస్ (పర్సనల్), పలు విభాగాల అధికారులు సత్యనారాయణ, జీపీ.రావు, డి.బైద్యా, ఎస్.జ్యోతి, సూర్యనా రాయణ, ఆర్.నారాయణ రావు, సంజీవరెడ్డి, ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలపై జీఎం(పర్సనల్) సమీక్ష


అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మసూద్ ముజాహిద్

రుద్రంపూర్: సింగరేణి సంస్థ ఆధ్వ ర్యంలో కొత్తగూడెం ప్రకాశంస్టేడియం గ్రౌండ్‌లో ఆగస్టు 15న అత్యంత ప్రతిష్టా త్మకంగా నిర్వహించే 70వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రధాన వేడుకల ఏర్పాట్లపై మంగళవారం సింగరేణి హెడ్డాఫీస్‌లో జీఎం పర్సనల్ (వెల్ఫేర్ అండ్ సీఎస్‌ఆర్) ఎంఎ. మసూద్ ముజాహిద్ ఆధ్వర్యంలో వివిధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహంచారు. ఈ సమావేశంలో డీజీఎం పర్సనల్ బీఆర్ దీక్షితులు, డీజీఎం ఇఅండ్‌ఎం రాజీవ్‌కుమార్, ఎస్ఈ శ్రీనివాస్, గోవర్ధన్, ఈఈ సివిల్ అశోక్, పర్సనల్ మేనేజర్ రమేష్, డీవైపీఎం వర ప్రసాద్, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ వర ప్రసాద్, డాక్టర్ సునీల, అకౌంట్స్ ఆఫీసర్ లక్ష్మీప్రియ, సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నీటి సరఫరాలో జాప్యం..

మహిళల ఆందోళన

- అధికారులతో వాగ్వాదం
- జీఎంకు వినతిపత్రం

ఇల్లెందుటౌన్: ఇల్లెందు జేకే కాలనీలోని సింగరేణి సివిల్ అధికారులు కాలనీలో ఓ ప్రాంతానికి కక్షపూరితంగా వ్యవహరిస్తూ నీటి సరఫరాలో జాప్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మహిళలు మంగళవారం సివిల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సివిల్ అధికారులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తమ లైన్‌కు నీటి సరఫరా చేపట్టడంలేదని ఆందోళన చేశారు. అధికారులతో వాగ్వివాదం చేశారు. సివిల్ అధికారులు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో వెంటనే ఇల్లెందు ఏరియా జీఎం కందుకూరి లక్ష్మీనారాయణకు ఫిర్యాదు చేశారు. రాతపూర్వకంగా వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ మహిళ నాయకురాలు గోచికొండ శ్రీదేవి మాట్లాడుతూ జేకే కాలనీలోని ఫిల్టర్‌బెడ్‌వద్ద ఉన్న సివిల్ అధికారులు తమ పద్దతులు మార్చుకోవాలన్నారు. తమలైన్‌కు అతి తక్కువ నీటిని అందిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.


సివిల్ అధికారితో మహిళల వాగ్వాదం

'పరిశీలించాకే నిర్మాణాలకు అనుమతులివ్వాలి'

దమ్మపేట: భవన నిర్మాణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి క్షేత్ర పరిశీలన తరువాతనే అనుమతులివ్వాలని జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి ప్రభాకర్ సూచించారు. దమ్మపేట పంచాయతీ కార్యాలయంలో మంగళవారం కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రణాళిక లేకుండా నిర్మాణాలు చేపడితే సదుపాయాల కల్పన సాధ్యంకాదన్నారు. సమావేశంలో వేణుగోపాల్, మహేంద్ర, శ్రీరామూర్తి పాల్గొన్నారు.

విధుల పట్ల బాధ్యతతో ఉండాలి

అడిషనల్ డీఎంహెచ్‌వో సింగరాజు ● పలు పీహెచ్‌సీల సందర్శన

అశ్వారావుపేట రూరల్: ప్రభుత్వ వైద్యశాలల్లో పనిచేసే సిబ్బంది విధుల పట్ల బాధ్యతతో అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం ఐటీడీఏ అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌వో సింగరాజు సూచించారు. మండలంలోని వినాయకపురం పీహెచ్‌సీని మంగళవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలోని వివిధ రికార్డులను తనిఖీ చేశారు. సిబ్బంది అందిస్తున్న సేవలను పరిశీలించి పలు సూచనలు చేశారు. సిబ్బంది నిత్యం గ్రామాల్లో తిరుగుతూ వ్యాధులు ప్రబలకుండా చూడాలని సూచించారు. ప్రస్తుతం పీహెచ్‌సీల్లో ఎక్కడా మందుల కొరత లేదన్నారు. కార్యక్రమంలో వైద్యురాలు స్వాతి, సబ్‌యూనిట్ అధికారి వెంకటేశ్వరరావు ఉన్నారు.

ప్రసవాలు పెరగాలి..

వినాయకపురం, గుమ్మడివల్లి ప్రభుత్వ వైద్యశాలల్లో మంగళవారం ఆశాకార్యకర్తలతో జిల్లా అదనపు డీఎంహెచ్‌వో సింగరాజు సమావేశాలను నిర్వహించారు. సబ్‌సెంటర్ల వారీగా పరిస్థితిని సమీక్షించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు ఎక్కువ జరిగేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. వైద్యులు హరీశ్, స్వాతి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారి వెంకటేశ్వరరావు, హెల్త్‌సూపర్‌వైజర్ రమణారావు, శ్రీను, హెచ్‌ఈవో రాజు, సీహెచ్‌వో రేణుకాదేవి, పీహెచ్‌ఎన్ నళిని, హెఏ బాస్కర్, ప్రసాద్, హెచ్‌వీ వెంకటలక్ష్మి, దుర్గ పాల్గొన్నారు.

చంద్రుగొండ: చంద్రుగొండ పీహెచ్‌సీలో సోమవారం ఆశా వర్కర్ల సమావేశం జరిగింది. ప్రభుత్వ వైద్యాధికారి సీతారాంప్రసాద్ వైద్య సిబ్బందికి పలు అంశాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో సీహెచ్ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న సింగరాజు



గిరిజన గ్రామంలో వైద్యశిబిరం

గ్రామాల్లో వైద్య శిబిరాలు

ములకలపల్లి: మండలంలోని జగన్నాథపురం పంచాయతీ మారుమూల గిరిజన గ్రామాలు రేగలకుంట, నల్లివారిగూడెంలలో మంగపేట వైద్యసిబ్బంది వైద్యశిబిరాలను నిర్వహించారు. రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అదేవిధంగా జగన్నాథపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో తట్టు వ్యాక్సిన్‌లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి ప్రియత, హెచ్‌ఈవో ఎస్.వెంకటేశ్వరావు, సిబ్బంది పాల్గొన్నారు.

యువత ఉపాధి వైపు అడుగేయాలి

యూఎన్‌డీపీ జిల్లా మేనేజర్ భరత్‌కుమార్

అశ్వారావుపేట రూరల్: నిరుద్యోగ యువత నిరాశ చెందకుండా స్వయం ఉపాధివైపు దృష్టి సారించి ఉన్నతంగా ఎదగాలని ఐటీడీఏ యూఎన్‌డీపీ జిల్లా మేనేజర్ భరత్ కుమార్, జాబ్స్ ఏపీఎం వెంకన్న సూచించారు. మండలంలోని వినాయకపురంలో మంగళవారం ఐటీడీఏ భవిత ఆధ్వర్యంలో నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండు రోజుల పాటు శిక్షణ జరగనుంది. స్థానిక ఏపీఎం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన శిక్షణలో ఐటీడీఏ అధికారులు మాట్లాడుతూ యువతీ యువకులు మారుతున్న కాలానుగుణంగా ఉద్యోగవకాశాల వైపు దృష్టిసారించాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలు వైపు చూడకుండా ఉపాధిని చూసుకోవాలన్నారు. శిక్షణ పొందిన యువతకు వివిధ కంపెనీల్లో ఉద్యోగాల కల్పన ఉంటుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ, ప్రగతి మండల సమాఖ్య కార్యదర్శి పద్మ, సోషల్ మెబలైజర్ మల్లారెడ్డి, సీసీలు శివకుమార్, సత్తిబాబు, సత్యనారాయణ, జగదీశ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జేడీఎం హరికృష్ణ

భూ నిర్వాసితులకు త్వరలో పరిహారం

తహసీల్దార్ వెంకటేశ్వర్లు

అశ్వారావుపేట రూరల్: వెంకమ్మ చెరువు వరద కాలువ నిర్మాణంలో భూమిని కోల్పోయిన రైతులకు త్వరలో నష్టపరిహారం అందజేస్తామని తహసీల్దారు వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని మంగళవారం రామన్నగూడెం, ఆసుపాక, నారాయణపురం గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించారు. ఊట్లపల్లి సమీపంలోని వెంకమ్మ చెరువు వరద కాలువ నిర్మాణం ద్వారా 21.19 ఎకరాల పట్టాభూమి, 49.20ఎకరాల ప్రభుత్వ భూమి, 22.5 ఎకరాల ఎస్సైన్‌మెంట్ భూమి పోనుంది. గతంలోనే భూమికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియ పూర్తిచేయగా అప్పట్లో కేవలం పట్టాభూములను మాత్రమే పరిహారం అందింది. దాదాపు పదేళ్ల క్రితం ప్రారంభించిన వరదకాలువ నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు ఆలస్యమైంది. కొద్దిరోజుల క్రితం అనుమతులు రావటంతో అధికారులు పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టారు. ఇదే తరుణంలో భూమిని కోల్పోతున్న రైతులకు పరిహారం అందించాల్సి ఉండటంతో సభలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భూమికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా తహసీల్దారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామసభల నివేదికలను ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బరగడ కృష్ణారావు, సర్పంచులు పొట్టా రాజులు, బరగడ కాంతమ్మ, ఎంపీటీసీ కన్నమ్మ, సీహెచ్ పల్లవి, ఆర్ఐ భానుప్రకాశ్, వీర్వోలు వెంకటేశ్వర్లు, ధర్మారావు, రత్తయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



ఆసుపాకలో గ్రామసభ

నకిలీ పట్టాదారులపై చర్యలు తీసుకోవాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి ఐలయ్య

దమ్మపేట: నకిలీ పాస్‌పుస్తకాల తయారీ పాత్రదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కాసాని ఐలయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం మండల కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు నకిలీ పాస్ పుస్తకాలపై అన్ని బ్యాంకుల్లో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిందితులు ఎంతటి వారైనా ఏ పార్టీ వారైనా ఉపేక్షించొద్దని కోరారు. అర్హులైన రైతులందరికీ జాప్యం చేయకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు, 1-బీ, ఈ-పహణీలు ఇవ్వాలన్నారు. పోడు సాగుదార్లకు అటవీ హక్కుల చట్టం ప్రకారం భూ హక్కు పత్రాలు ఇవ్వాలని, పోడుదారులపై దాడులు ఆపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశానికి యంద్రాతి అప్పారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి పుల్లారావు, దొడ్డా లక్ష్మినారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, కేశవరావు, పిల్లినాయుడు, రావుల శోభన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాసాని ఐలయ్య

స్వచ్ఛతకు కృషిచేయాలి

వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ యాకాద్రి

అశ్వారావుపేట: స్వచ్ఛత కోసం అందరూ కృషిచేయాలని, వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ యాకాద్రి కోరారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ద్వారా పదిహేను రోజుల పాటు నిర్వహించే స్వచ్ఛపక్వాడ్ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా మొదటిరోజూ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు విద్యాదర్, గోపాలకృష్ణ, శ్రీనివాసరరెడ్డి, రాంప్రసాద్, సమతా పరమేశ్వరి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: హరితహారంలో భాగంగా మంగళవారం శాంతినగర్ డబుల్ బెడ్‌రూం ఇళ్ల పరిసర ప్రాంతంలో మొక్కలు నాటారు. అనంతరం 1000 మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్‌చైర్మన్ బోయినపల్లి సుదాకర్, ఈవోఆర్‌డీ రమాకాంత్, ఎంపీటీసీ సభ్యుడు మాణికల రాంబాబు, నాయకులు బసవయ్య, గఫార్, సత్యంబాబు తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

తిమ్మంపేటలో

సామూహిక సీమంతాలు



సీమంతం చేస్తున్న దృశ్యం

ములకలపల్లి: తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం మండల పరిధిలోని తిమ్మంపేట అంగన్‌వాడి కేంద్రంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు తీసుకోవాల్సిన ఆహారంపై కేంద్ర నిర్వాహకురాలు గౌరి వెంకటరమణ అవగాహన కల్పించారు. పూసుకుగూడెంలోని అంగన్‌వాడికేంద్రంలో పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా సావిత్రి, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

త్రీఆర్స్ బోధన ప్రారంభం

అశ్వారావుపేట: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంచటమే లక్ష్యంగా విద్యాశాఖ చేపట్టిన త్రీఆర్స్ బోధన మంగళవారం మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోనూ ప్రారంభించారు.

సభను జయప్రదం చేయాలి

బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్

అశ్వారావుపేట టౌన్: బీసీల అభివృద్ధి, హక్కుల సాధనకు ఈనెల ఆరున కొత్తగూడెం ప్రగతినగర్‌లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముదురుకోళ్ల కిషోర్ కోరారు. అశ్వారావుపేటలో మంగళవారం బీసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడారు. బీసీల ఆత్మగౌరవం కోసం అందరూ కలిసికట్టుగా పోరాడాలన్నారు. బహిరంగ సభకు బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ముఖ్య అతిధులుగా హాజరవుతారని, జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ అధ్యక్షుడు లింగిశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నంశెట్టి సత్యనారాయణ, ఉడా లక్ష్మినారాయణ, తాళం సూరి, కొంపెల్ల బాబురావు, శ్రీను, ప్రవీణ్, రవి, బండి రాము, అప్పారావు పాల్గొన్నారు.

కారు ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలు

అశ్వారావుపేట రూరల్: ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనగా ఇద్దరికీ తీవ్రగాయాలైన సంఘటన అశ్వారావుపేటలో సోమవారం రాత్రి జరిగింది. ఆంధ్రలోని జీలుగుమిల్లి మండలం దాట్లవారిగూడెనికి చెందిన కుంజా జగదీశ్, కారం సత్యం అనే వ్యక్తులు అశ్వారావుపేటలో గల పరిశ్రమలో పనిచేస్తున్నారు. విధుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై అశ్వారావుపేట వస్తుండగా రాత్రి 11గంటల సమయంలో రాజమండ్రి నుంచి అశ్వారావుపేటకు వస్తున్న కారు వెనుక నుంచి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ప్రమాదంలో కుంజా జగదీశ్, కారం సత్యం తలకు, శరీరంపై బలమైన గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను అశ్వారావుపేట ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన చికిత్సకు మంగళవారం ఏలూరు వైద్యశాలకు తరలించారు.

సీతారామ కాల్వ ఎలైన్‌మెంట్ మార్చాలి: సీపీఐ

ములకలపల్లి: మండలంలో సీతారామ ప్రాజెక్టు పంపు హౌజ్, కాల్వ నిర్మాణంలో రైతులు సాగుచేసుకుంటున్న భూములు కోల్పోతున్నారని, ఎలైన్‌మెంట్‌ను మార్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గసభ్యుడు నరాటి ప్రసాద్ డిమాండ్ చేశారు. మండలంలోని కమలాపురంలో మంగళవారం నిర్వాసితులతో సమావేశాన్ని నిర్వహించారు. రైతులకు ఎటువంటి అవగాహన కల్పించకుండా, గ్రామసభలు జరపకుండా, పరిహారం తేల్చకుండా భూములు తీసుకున్నారని అన్నారు. దీనిపై గురువారం తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణప్రసాద్, తాటి తిరుపతమ్మ, నారాయణ, పెంటయ్య పాల్గొన్నారు.

'ఆశ్రమ పాఠశాలలపై ఏటీడీవో పర్యవేక్షణ కరవు'

దమ్మపేట: ఆశ్రమ పాఠశాలలపై ఏటీడీవో లక్ష్మణ్ బాబు పర్యవేక్షణ కరువైందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకుడు కొర్సా వెంకటేష్ ఆరోపించారు. దమ్మపేటలో మంగళవారం జరిగిన ఆసంఘం సమావేశంలో వెంకటేష్ మాట్లాడుతూ చీపురుగూడెం విద్యార్థి బలవన్మరణం, పార్కలగండి విద్యార్థులకు అనారోగ్యం, అంకంపాలెం విద్యార్థిని ఆత్మహత్యా యత్నం జరగడానికి కారణం పర్యవేక్షణ లోపమే కారమణమన్నారు. లక్ష్మణ్‌బాబుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమ్మై ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, మంత్రి తుమ్మలకు పిర్యాదు చేస్తామన్నారు. సమావేశంలో గడ్డం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలోచన విధానం, సునిశిత దృష్టి.. ప్రధానం

పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో పదం, దానికి ఒక సంబంధం ఇస్తారు. మరో పదం ఇచ్చి ఆ పదానికి కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు. ఈ విభాగంలోని ప్రశ్నల్లో జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు కూడా ఉంటాయి. అభ్యర్థి ఆలోచన విధానం, విజ్ఞానం, సునిశిత దృష్టి, పరిశీలనాత్మకతను అంచనా వేయడమే ఈ పరీక్ష ముఖ్యోద్దేశం. ఇందులో మూడు రకాల ప్రశ్నలు ఉంటాయి. అవి..
1. పదాల పోలిక పరీక్ష
2. వర్ణమాల అక్షరాల పోలిక పరీక్ష
3. సంఖ్యలతో పోలిక పరీక్ష



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 1

1. చాక్‌పీస్: నల్లబల్ల:: ---- : పలక
ఎ) కలం బి) పెన్సిల్ సి) బలపం డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నల్లబల్లపై చాక్ పీస్‌తో రాస్తారు. అదేవిధంగా పలకపై బలపంతో రాస్తారు.

2. విటమిన్ ఎ : రేచీకటి :: ----- : రికెట్స్
ఎ) విటమిన్ బి బి) విటమిన్ సి
సి) విటమిన్ డి డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: విటమిన్ ఎ లోపంతో వచ్చే వ్యాధి రేచీకటి. అదేవిధంగా విటమిన్ డి లోపంతో వచ్చే వ్యాధి రికెట్స్

3. పత్రం: క్లోరోఫిల్ :: రక్తం : -----
ఎ) కెరోటిన్ బి) జాంథోఫిల్
సి) హిమోగ్లోబిన్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: పత్రాల ఆకులు పచ్చగా ఉండటానికి కారణం క్లోరోఫిల్. అదేవిధంగా రక్తం ఎర్రగా ఉండడానికి కారణం హిమోగ్లోబిన్

4. ధర్మామీటర్: ఉష్ణోగ్రత :: అమ్మీటర్ : -------
ఎ) విద్యుత్ బి) ఉష్ణం సి) తేమ డి) వేగం
సమాధానం : ఎ
వివరణ: ఉష్ణోగ్రతను కొలిచే సాధనం ధర్మామీటర్. అలాగే విద్యుత్‌ను కొలిచేది అమ్మీటర్

5. రైతు : పొలం :: శాస్త్రజ్ఞుడు: -------
ఎ) కర్మాగారం బి) పాఠశాల
సి) ప్రయోగశాల డి) రంగస్థలం
సమాధానం: సి
వివరణ: రైతు పనిచేసే ప్రదేశం పొలం. అదేవిధంగా శాస్త్రవేత్త పనిచేసే ప్రదేశం ప్రయోగశాల

6. పక్షులు : ఆర్నిథాలజీ::గుండె: ------
ఎ) హెమటాలజీ బి) కార్డియాలజీ
సి) సెమన్‌టిక్స్ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: పక్షులను గురించి వివరించే శాస్త్రం ఆర్నిథాలజీ. అదేవిధంగా హృదయ స్పందన గురించి వివరించే శాస్త్రం కార్డియాలజీ

7. రైతు : నాగలి :: సైనికుడు: ---------
ఎ) తుపాకి బి) కత్తి సి) సూది డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: నాగలిని ఉపయోగించే వ్యక్తి రైతు. అదేవిధంగా తుపాకిని ఉపయోగించే వ్యక్తి సైనికుడు

8. పాల స్వచ్ఛత: లాక్టోమీటర్ :: భూకంపాలు: ---
ఎ) బారోమీటర్ బి) అనిమోమీటర్
సి) ఆడో మీటర్ డి) సిస్మోగ్రాఫ్
సమాధానం: డి
వివరణ: పాల స్వచ్ఛతను కొలిచే పరికరం లాక్టోమీటర్. అలాగే భూకంప తీవ్రతను కొలిచే సాధనం సిస్మోగ్రాఫ్

9. బలం: వాట్ :: విద్యుత్ : --------
ఎ) జౌల్ బి) డిగ్రీ సి) ఆంపియర్ డి) సెకండ్స్
సమాధానం: సి
వివరణ: బలానికి ప్రమాణం వాట్ అలాగే విద్యుత్‌కు ప్రమాణం ఆంపియర్

10. ముఖేష్: హాకీ :: చెస్ : -------
ఎ) గగన్ నారంగ్ బి) హరి కృష్ణ
సి) లక్ష్మణ్ డి) ఎవరూకాదు
సమాధానం: బి
వివరణ: ముఖేష్ హాకీ క్రీడాకారుడు. అలాగే హరికృష్ణ చెస్ క్రీడాకారుడు

11. కొలంబో : శ్రీలంక :: ------ : ఆఫ్ఘనిస్థాన్
ఎ) ఇస్లామాబాద్ బి) కాబూల్ సి) తింపు డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: శ్రీలంక రాజధాని కొలంబో. అలాగే ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్

12. హస్తినాపురం : న్యూఢిల్లీ :: మద్రాస్ : -----
ఎ) చెన్నై బి) పనాజి సి) కోల్‌కతా డి) ముంబై
సమాధానం: ఎ
వివరణ: హస్తినాపురానికి కొత్త పేరు న్యూఢిల్లీ, అలాగే మద్రాస్‌కు కొత్త పేరు చెన్నై

13. భరతనాట్యం: తమిళనాడు :: యక్షగానం: -------
ఎ) కేరళ బి) మహారాష్ట్ర సి) కర్ణాటక డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: తమిళనాడు శాస్త్రీయ నృత్యం భరతనాట్యం. కర్ణాటక శాస్త్రీయ నృత్యం యక్షగానం

14. న్యూజిలాండ్ జాతీయ పక్షి : కివి :: మన జాతీయ పక్షి : --------
ఎ) నెమలి బి) పావురం సి) చిలుక డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: న్యూజిలాండ్ జాతీయ పక్షి కివి అదేవిధంగా మన జాతీయ పక్షి నెమలి.

15. చార్మినార్: హైదరాబాద్ :: తాజ్‌మహల్:-------
ఎ) న్యూఢిల్లీ బి) ఆగ్రా సి) మీరట్ డి) ఔరంగాబాద్
సమాధానం: బి
వివరణ: చార్మినార్ హైదరాబాద్‌లో ఉంది. తాజ్‌మహల్ ఆగ్రాలో ఉంది.

16. ఇండియా : రూపాయి :: జపాన్ : -------
ఎ) డాలర్ బి) ఫ్రాంక్ సి) యన్ డి) దీనార్
సమాధానం: సి
వివరణ: ఇండియా కరెన్సీ రూపాయి. జపాన్ కరెన్సీ యన్

17. గ్రహాలు : ఖగోళ శాస్త్రం :: నాణేలు : -----------
ఎ) సిస్మోగ్రాఫ్ బి) పేలియోగ్రఫీ
సి) పాథాలజీ డి) న్యూమిస్‌మాటిక్స్
సమాధానం: డి
వివరణ: గ్రహాల గురించి వివరించే శాస్త్రం ఖగోళశాస్త్రం. అలాగే నాణేల గురించి వివరించే శాస్త్రం న్యూమిస్‌మాటిక్స్

18. ఆర్య సమాజం: దయానంద సరస్వతి:: రామకృష్ణ మిషన్: --------
ఎ) అనిబిసెంట్ బి) స్వామి వివేకానంద
సి) నివేదిత డి) ఎవరూకాదు
సమాధానం: బి
వివరణ: ఆర్య సమాజ స్థాపకుడు దయానంద సరస్వతి. అదేవిధంగా రామకృష్ణ మిషన్ స్థాపకుడు స్వామి వివేకానంద

19. స్వామి వివేకానంద: నరేంద్రదత్:: దయానంద సరస్వతి: -------
ఎ) గదాధరుడు బి) మూల శంకర్
సి) రామచందర్ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్ర దత్. దయానంద సరస్వతి అసలు పేరు మూల్ శంకర్

20. మెగస్తనీస్: ఇండికా:: పాణిని: -----------
ఎ) అష్టాధ్యాయి బి) హర్ష చరిత్ర
సి) చరక సంహిత డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: మెగస్తనీస్ రచించిన గ్రంథం ఇండికా, అదేవిధంగా పాణిని రచించిన గ్రంథం అష్టాధ్యాయి.

21. పాస్కల్: ఒత్తిడి:: ఆంపియర్: -------
ఎ) విద్యుత్ బి) బలం సి) శక్తి డి) స్వచ్ఛత
సమాధానం: ఎ
వివరణ: పాస్కల్ అనేది ఒత్తిడికి ప్రమాణం. అలాగే ఆంపియర్ అనేది విద్యుత్‌కు ప్రమాణం

22. కన్నడం: కర్ణాటక:: మరాఠీ: -------
ఎ) మధ్యప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) గుజరాత్ డి) రాజస్థాన్

23. హాంకాంగ్: చైనా:: వాటికన్: --------
ఎ) నార్వే బి) డెన్మార్క్
సి) నెదర్లాండ్ డి) రోమ్
సమాధానం: డి
వివరణ: చైనాలోని ఒక నగరం హాంకాంగ్. అలాగే రోమ్‌లోని నగరం వాటికన్ సిటీ

24. ఇన్సులిన్: హార్మోన్::ట్రిప్సిన్: -------
ఎ) ఎంజైమ్ బి) విటమిన్ సి) హార్మోన్ డి) గ్రంధి
సమాధానం: ఎ
వివరణ: ఇన్సులిన్ అనేది హార్మోన్. అలాగే ట్రిప్సిన్ అనేది ఒక ఎంజైమ్

25. వినడం: చెముడు:: మాట్లాడడం: --------
ఎ) నిశ్శబ్దం బి) మూగ సి) శాంతి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: వినలేకపోవడం చెముడు అలాగే మాట్లాడలేకపోవడం మూగ

26. భాక్రానంగల్: సట్లెజ్:: హీరాకుడ్ : -------
ఎ) గోదావరి బి) కృష్ణ సి) కావేరి డి) మహానది
సమాధానం: డి
వివరణ: భాక్రానంగల్ డ్యామ్ సట్లెజ్ నదిపై ఉంది అలాగే హీరాకుడ్ డ్యామ్ మహానదిపై ఉంది.

27. హరిత విప్లవం: మొక్కలు:: నీలి విప్లవం: ------
ఎ) చేపలు బి) పాలు సి) నూనె గింజలు డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: మొక్కల అధికోత్పత్తికి చేపట్టిన కార్యక్రమం హరిత విప్లవం. అలాగే చేపల అధిక దిగుబడికి చేపట్టిన కార్యక్రమం నీలి విప్లవం

28. తూర్పు: వాయవ్యం:: నైరుతి: ----
ఎ) ఈశాన్యం బి) తూర్పు సి) ఆగ్నేయం డి) ఉత్తరం
సమాధానం: బి
వివరణ: తూర్పునకు 135 డిగ్రీల అపసవ్యదిశ వాయవ్యం. నైరుతికి 135 డిగ్రీల అపసవ్య దిశ తూర్పు

29. సత్యజిత్ రే: సినిమా:: పికాసో: ------
ఎ) రచయిత బి) నాటక కర్త
సి) చిత్రకారుడు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సినిమా రంగానికి చెందిన ప్రముఖుడు సత్యజిత్ రే. అలాగే సుప్రసిద్ధ చిత్రకారుడు పికాసో

30. రెస్టారెంట్: మెను:: లైబ్రరీ: -----
ఎ) చదువు బి) పుస్తకాలు సి) విద్య డి) క్యాటలాగ్
సమాధానం: డి
వివరణ: మెను అనేది ఐటెమ్స్ లిస్ట్. కేటలాగ్ అనేది బుక్స్ లిస్ట్

31. ఓనం: కేరళ:: బిహు: ------
ఎ) కర్ణాటక బి) మిజోరాం సి) అస్సాం డి) ఒడిశా
సమాధానం: సి
వివరణ: కేరళ ప్రజలు చేసుకొనే పండుగ ఓనం. అస్సాం ప్రజలు చేసుకొనే పండుగ బిహు

32. ప్రమాదం: అజాగ్రత:: వ్యాధులు: -------
ఎ) అపరిశుభ్రత బి) వైద్యుడు
సి) మందులు డి) వైద్యం సమాధానం: ఎ
వివరణ: అజాగ్రత్తతో ప్రమాదం లభిస్తుంది. అలాగే అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలుతాయి.

33. శిల్పం: రూపం:: పాట ------
ఎ) సంగీతం బి) గానం సి) చెప్పలేం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: శిల్పానికి మంచి రూపం ఉండాలి. అలాగే పాటకు మంచి గానం ఉండాలి.

అడ్మిషన్స్

ఐఎన్ఎటి 2017

పుణెలోని ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ (ఐయుసిఏఏ), నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రో ఫిజిక్స్ (ఎన్‌సిఆర్ఏ) సంస్థల్లో పిహెచ్‌డి చేసే వారికి ఉద్దేశించిన రీసెర్చ్ స్కాలర్‌షిప్‌నకు ప్రకటన విడుదలైంది.
విభాగాలు: ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్, ఫిజిక్స్
అర్హత: ఆగస్టు నాటికి 55 శాతం మార్కులతో (బిఎస్సీ/ ఎమ్మెస్సీ/ ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ)(ఫిజిక్స్/ ఎలక్ట్రానిక్స్/ ఆస్ట్రానమీ/ అప్లయిడ్ మేథమెటిక్స్) లేదా బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ పూర్తి.
ఎంపిక: ఐయుసిఏఏ - ఎన్‌సిఆర్ఏ అడ్మిషన్ టెస్ట్(ఐఎన్ఎటి 2017), ఇంటర్వ్యూ ద్వారా
పరీక్ష కేంద్రం: ఐయుసిఏఏ, పుణె
ఇంటర్వ్యూ: డిసెంబరు 7, 8
వేదిక: ఎన్‌సిఆర్ఏ - టిఐఎఫ్ఆర్, పుణె
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 15, 2017
వెబ్‌సైట్: http://inat.ncra.tifr.res.in/inat

పుణె పాలిటెక్నిక్

పుణెలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ - **అడ్వాన్స్‌డ్ డిప్లొమా(ఆటోమోటివ్ మెకట్రానిక్స్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ స్కిల్ బేస్డ్ జాబ్ ఓరియంటెడ్ కోర్సును **'మెర్సిడెజ్ - బెంజ్'** సహకారంతో నిర్వహిస్తున్నారు.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: డిప్లొమా/ డిగ్రీ (ఇంజనీరింగ్)
ఎంపిక: ఎంట్రెన్స్ ఎగ్జామ్ ద్వారా
ఎంట్రెన్స్ ఎగ్జామ్: ఆగస్టు 18
పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.
వెబ్‌సైట్: www.gppuneamc.org

ఎయిమ్స్

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)- పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ఉద్దేశించిన **'ఆన్‌లైన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్'**కు దరఖాస్తులు కోరుతోంది.
ఎగ్జామినేషన్ తేదీ: సెప్టెంబరు 8
పరీక్ష కేంద్రం: ఢిల్లీ/ ఎన్‌సిఆర్
ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3, 2017
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 17, 2017
వెబ్‌సైట్: www.aiimsexams.org

డిఎస్‌సి

ద ఢిల్లీ స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్(డిఎస్‌సి)- పీజీ(కమ్యూనికేషన్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. మ్యాట్/ క్యాట్ అర్హత పొంది ఉండాలి. లేదా డిఎస్‌సి ఇంటర్నల్ అడ్మిషన్ టెస్ట్‌లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 7, 2017
వెబ్‌సైట్: www.dsc.edu.in/

డిఐఎంహెచ్

చెన్నైలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి (డిఐఎంహెచ్)- బిఎస్ఎంఎస్/ బిఏఎంఎస్/ బిఎన్‌వైఎస్/ బియుఎంఎస్/ బిహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: హయ్యర్ సెకండరీ
క్యాంపస్‌లు: తిరునల్వేలి, చెన్నై, మదురై, కన్యాకుమారి **దరఖాస్తు ఫీజు:** రూ.500
అప్లికేషన్ డౌన్‌లోడింగ్‌కు చివరి తేదీ: ఆగస్టు 30, 2017
హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31, 2017
చిరునామా: The Secretary, Selection Committee, Directorate of Indian Medicine and Homoeopathy, Arignar Anna Govt.Hospital of Indian Medicine Campus, Arumbakkam, Chennai-600106
వెబ్‌సైట్: www.tnhealth.org

‘ద లైఫ్ డివైన్’ గ్రంథ రచయిత ఎవరు?

హోంరూల్ ఉద్యమం

1. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉంటూ స్వయంపాలన సాగించుకొనే స్థితిని సాధించే లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమం?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) హోంరూల్ ఉద్యమం
సి) క్విట్ ఇండియా ఉద్యమం డి) ఉప్పుసత్యాగ్రహం

2. హోంరూల్ లీగ్‌ను 1916 ఏప్రిల్‌లో స్థాపించింది?
ఎ) బాలగంగాధర్ తిలక్ బి) సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) పి.కె.తెలాంగ్

3. హోంరూల్ అనే పదాన్ని ఏ ఉద్యమం నుంచి స్వీకరించారు?
ఎ) గ్రీక్ ఉద్యమం బి) లాటిన్ ఉద్యమం
సి) ఐరిష్ ఉద్యమం డి) గ్రీన్‌పీస్ ఉద్యమం

4. 1916 సెప్టెంబరులో హోంరూల్ లీగ్‌ను స్థాపించింది?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) అనిబిసెంట్
సి) పి.కె.తెలాంగ్ డి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్

5. 1897లో హోంరూల్ లీగ్ అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) శ్రీకృష్ణ కార్పడే
సి) నరసింహచింతామన్ కేల్కర్
డి) మోతీలాల్ నెహ్రూ

6. ‘న్యూ ఇండియా’ పత్రికను స్థాపించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) బి.పి.వాడియా
సి) జె.ఎస్.అరుండేల్ డి) అనిబిసెంట్

7. ‘ఇండియన్ ఉమెన్స్ అసోసియేషన్’ అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహమ్మద్ అలీ జిన్నా
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అనిబిసెంట్ డి) సురేంద్రనాథ్ బెనర్జీ

8. 1885లో Fabian societyలో చేరి Fabian Essays అనే పత్రికలో సోషలిజం మీద వ్యాసాలు రాసింది?
ఎ) అనిబిసెంట్ బి) భగవాన్‌దాస్
సి) బి.పి.వాడియా డి) జె.ఎస్.అరుండేల్

9. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజంలో ఎప్పుడు చేరారు?
ఎ) 1885 బి) 1889 సి) 1895 డి) 1899

10. బెనారస్‌లో ‘కేంద్రీయ హిందూ కళాశాల’ను స్థాపించింది?
ఎ) గాంధీ బి) రాస్‌బిహారి ఘోష్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

11. ‘భగవద్గీత’ను అనిబిసెంట్ ఎవరి సహకారంతో ఆంగ్లంలోకి అనువదించారు?
ఎ) రాస్‌బిహారి ఘోష్ బి) బి.పి.వాడియా
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) డాక్టర్ భగవాన్ దాస్

12. భారతీయులు పాశ్చాత్య సంప్రదాయాల పట్ల ఆకర్షితులు కావడాన్ని వ్యతిరేకించింది?
ఎ) సాండర్స్ బి) అనిబిసెంట్
సి) చెమ్స్‌ఫర్డ్ డి) మాంటేగ్

13. 1907లో కల్నల్ ఆల్కాట్ మరణం తరవాత దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలు చేపట్టింది?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) జె.ఎస్.అరుండేల్

14. ‘ద లైఫ్ డివైన్’ అనే గ్రంథాన్ని రచించింది?
ఎ) అరవింద్‌ఘోష్ బి) తిలక్
సి) లాలాలజపతిరాయ్ డి) బిపిన్ చంద్రపాల్

15. 1895-1907 మధ్య బెనారస్ కేంద్రంగా హిందూ మతం గురించి ఉపన్యాసాలు చేసింది?
ఎ) పి.కె.తెలాంగ్ బి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) అనిబిసెంట్

16. 1916 లక్నో సమావేశంలో అతివాదులు తిరిగి కాంగ్రెస్ చేరడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) అనిబిసెంట్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) రాస్‌బిహారి ఘోష్
డి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ

17. 'Englands difficulty is Indian opportunity' అనే నినాదాన్ని ఇచ్చింది?
ఎ) చాంబర్లిన్ బి) అనిబిసెంట్
సి) బి.పి.వాడియా డి) మహమ్మద్ అలీ జిన్నా

18. కాంగ్రెస్, ముస్లిం లీగ్ మధ్య 1916లో లక్నో ఒడంబడిక జరగడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) సి.పి.రామస్వామి అయ్యర్
బి) పి.కె.తెలాంగ్
సి) అనిబిసెంట్ డి) బి.పి.వాడియా

19. ‘న్యూ ఇండియా’ డైలీ ఎప్పుడు ధరావతును కోల్పోయింది?
ఎ) 1914 బి) 1912 సి) 1915 డి) 1916

20. హోంరూల్ ఉద్యమానికి ప్రతిస్పందిస్తూ ఆగస్టు ప్రకటన చేసింది?
ఎ) చాంబర్లిన్ బి) మాంటేగ్
సి) హార్డింజ్ డి) పాల్ రిచర్డ్

21. ఏ సంవత్సరంలో అనిబిసెంట్ రాజకీయ రంగప్రవేశం చేస్తూ భారతదేశానికి హోంరూల్ ఇవ్వాలని కోరారు?
ఎ) 1911 బి) 1912 సి) 1913 డి) 1914

22. 1917లో ఏ ఐఎన్‌సి సమావేశానికి అనిబిసెంట్ నాయకత్వం వహించారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) మద్రాసు డి) గౌహతి

23. ఐఎన్‌సికి అధ్యక్షత వహించిన తొలి మహిళ?
ఎ) దుర్గాభాయి దేశ్‌ముఖ్ బి) విజయలక్ష్మి పండిట్
సి) నిర్మలాదేశ్ పాండే డి) అనిబిసెంట్



కె. చెంచుకుమార్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం-ఇండియన్ హిస్టరీ



బాలగంగాధర్ తిలక్



అనిబిసెంట్

24. ‘బాయ్ స్కౌట్ అసోసియేషన్’ అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహత్మాగాంధీ బి) అనిబిసెంట్
సి) మోతీలాల్ నెహ్రూ
డి) వినాయక దామోదర్ సావర్కర్

25. మద్రాసులోని అడయార్‌లో అనిబిసెంట్ స్థాపించిన జాతీయ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా వ్యవహరించింది?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) శ్యాంజీ కృష్ణవర్మ
సి) విజయలక్ష్మి పండిట్ డి) బి.పి.వాడియా

26. 1916 మేలో చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో ‘థియోసాఫికల్ కళాశాల’ను స్థాపించింది?
ఎ) జె.ఎం.చటర్జీ బి) చాంబర్లిన్
సి) అనిబిసెంట్ డి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య

27. అనిబిసెంట్ ముఖ్య శిష్యుడు?
ఎ) కొండా వెంకటప్పయ్య
బి) పర్వతనేని వీరయ్య చౌదరి
సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) జిడ్డు కృష్ణమూర్తి

28. 'At the feet of master' గ్రంథ రచయిత?
ఎ) జిడ్డు కృష్ణమూర్తి బి) నీలకంఠ బ్రహ్మచారి
సి) అనిబిసెంట్ డి) విజయలక్ష్మి పండిట్

29. బ్రిటిష్ సారథ్యం కింద ఉంచుతూనే భారతీయులకు క్రమానుగతంగా స్వయం పరిపాలన ఇస్తామని ప్రకటన చేసిన భారత రాజ్య కార్యదర్శి?
ఎ) మింటో బి) మాంటేగ్ సి) మార్లే డి) హార్డింజ్

30. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌లో ముఖ్యపాత్ర పోషించింది?
ఎ) గణేష్ శ్రీకృష్ణ కార్పడే
బి) నరసింహ చింతామన్ కేల్కర్
సి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ డి) పైవారందరూ

31. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు అధ్యక్షుడిగా పని చేసింది?
ఎ) చాంబర్లిన్ బి) మార్లే
సి) జోసెఫ్ బాప్టిస్టా డి) పి.కె.తెలాంగ్

32. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు కార్యదర్శి?
ఎ) పాల్ రిచర్డ్ బి) కేల్కర్
సి) మీరా రిచర్డ్ డి) ఎస్.పి.సిన్హా

33. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు పరిమితం అయింది?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) బి, సి

34. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరించింది?
ఎ) సర్ ఎస్.సుబ్రమణ్య అయ్యర్
బి) కేల్కర్ సి) జోసెఫ్ బాప్టిస్టా
డి) బాలగంగాధర్ తిలక్

35. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించింది?
ఎ) జోసెఫ్ బాప్టిస్టా బి) సి.పి.రామస్వామి అయ్యర్
సి) పి.కె.తెలాంగ్ డి) బి, సి

36. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు విస్తరించింది?
ఎ) దక్షిణ భారతదేశం బి) బీహార్, బెంగాల్
సి) యునైటెడ్ ప్రావిన్స్, సింధు డి) పైవన్నీ

37. అనిబిసెంట్ కృషి ఫలితంగా ఏ ఐఎన్‌సి సమావేశంలో బాలగంగాధర్ తిలక్ కాంగ్రెస్‌లో చేరారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) లక్నో డి) పూనా

38. 1916లో జరిగిన లక్నో కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించింది?
ఎ) రాస్‌బిహారి ఘోష్
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అరుండేల్ డి) వాడియా

39. భారతదేశానికి స్వపరిపాలన ఇవ్వాలని ఏ ఐఎన్‌సి సమావేశం తీర్మానించింది?
ఎ) లక్నో బి) భోపాల్ సి) అమృత్‌సర్ డి) లాహోర్

40. కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య రాజ్యాంగ సంస్కరణల విషయమై కుదిరిన ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
ఎ) 1915 బి) 1916 సి) 1917 డి) 1918

41. Common Schemeను రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) మోతీలాల్ నెహ్రూ

42. 1916 డిసెంబర్‌లో ఏ ప్రాంతంలో సమావేశమై కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఒక సామన్య ప్రణాళిక కోసం చెరొక కమిటీని నియమించాయి?
ఎ) మద్రాస్ బి) తిరువనంతపురం
సి) లక్నో డి) బెంగళూరు

43. హోంరూల్ ఉద్యమ కాలం?
ఎ) 1916-18 బి) 1920-22 సి) 1930-32 డి) 1940-42

44. భారతదేశ వైశ్రాయిగా 1916లో నియమితులైనది?
ఎ) మార్లే బి) లార్డ్ చెమ్స్‌ఫర్డ్
సి) మింటో డి) లార్డ్ కర్జన్

45. శాడ్లర్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1914 బి) 1915 సి) 1916 డి) 1917

46. ‘వందేమాతరం’ అనే పత్రికను నడిపిన అతివాద నాయకుడు?
ఎ) మహాత్మాగాంధీ బి) అరవింద్ ఘోష్
సి) తిలక్ డి) లాలాలజపతి రాయ్

47. మితవాద రాజకీయాలను Policy of prayer, petition and protestగా అభివర్ణించింది?
ఎ) తిలక్ బి) లాలాలజపతిరాయ్
సి) అరవింద్ ఘోష్ డి) బిపిన్ చంద్రపాల్

48. ‘సావిత్రి’ అనే గ్రంథం రచించింది?
ఎ) మదన్ మోహన్ మాలవ్యా
బి) లాలాలజపతిరాయ్
సి) బాలగంగాధర్ తిలక్ డి) అరవింద్ ఘోష్

49. అరవింద్ ఘోష్ జన్మస్థలం?
ఎ) గౌహతి బి) కలకత్తా
సి) భువనేశ్వర్ డి) మద్రాసు

సమాధానాలు

1) బి	8) ఎ	15) డి	24) బి	33) డి	42) సి
2) ఎ	9) బి	16) ఎ	25) ఎ	34) ఎ	43) ఎ
3) సి	10) సి	17) బి	26) సి	35) డి	44) బి
4) బి	11) డి	18) సి	27) డి	36) డి	45) సి
5) ఎ	12) బి	19) డి	28) ఎ	37) సి	46) బి
6) డి	13) ఎ	20) బి	29) బి	38) బి	47) సి
7) సి	14) ఎ	21) సి	30) డి	39) ఎ	48) డి
		22) ఎ	31) సి	40) బి	49) బి
		23) డి	32) బి	41) డి	

JOBS ఉద్యోగాలు

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబీబీఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్- జూనియర్ రెసిడెంట్ (నాన్ పీజీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 58
కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది
అర్హత: ఎంబీబీఎస్ డిగ్రీ ఉత్తీర్ణత + ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. అభ్యర్థులు 2015 జూలై 1 తరవాతనే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, కౌన్సెలింగ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500 (ఒబిసిలకు రూ.250 కాగా ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు మినహాయింపు వర్తిస్తుంది).
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును నిర్దేశిత చిరునామాకు పంపాలి
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
చిరునామా: The Medical Superintendent, Safdarjung Hospital & VMMC, New Delhi- 110029
వెబ్‌సైట్: www.vmmc.sjh.nic.in/

ఇండియన్ ఆర్మీ

ఇండియన్ ఆర్మీ కింది పోస్టుల భర్తీకోసం విడివిడిగా దరఖాస్తులు కోరుతోంది.
లా గ్రాడ్యుయేట్స్
ఖాళీలు: 14 (పురుషులకు 10, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: 55 శాతం మార్కులతో లా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/ స్టేట్‌లో రిజిస్ట్రేషన్‌కు అర్హత పొంది ఉండాలి.
వయసు: 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ (43 కోర్స్)
ఖాళీలు: 54 (పురుషులకు 50, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: ఎన్‌సిసి సర్టిఫికెట్‌తోపాటు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బ్యాటిల్ క్యాజువాలిటీస్/ ఆర్మీ పర్సనల్ పిల్లలకైతే ఎన్‌సిసి సర్టిఫికెట్ అవసరం లేదు.
వయసు: 19 నుంచి 25 ఏళ్లు
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ **ఖాళీలు:** 142
ట్రేడ్స్ వారీ ఖాళీలు: మెటీరియల్ అసిస్టెంట్ 6, ఎల్‌డిసి 1, ఫార్మసిస్ట్ 1, టెలీ ఆపరేటర్ 1, ఫైర్‌మన్ 36, ట్రేడ్స్‌మన్(మేట్) 94, ఎంటిఎస్ 1, దోబి 1, టైలర్ 1
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ డిఫార్మసీ/ డిప్లొమా / ఇంటర్/ 10వ తరగతి
వయసు: పోస్టును అనుసరించి 18 నుంచి 27 ఏళ్లు
ఎంపిక: ఫిజికల్ ఎండ్యూరెన్స్ టెస్ట్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ఆధారంగా.
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును స్పీడ్ / రిజిస్టర్డ్/ ఆర్డినరీ పోస్టుద్వారా నిర్దేశిత చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: Commandant 21 Field Ammunition Depot - 909721
వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in

ఖమ్మంలో 17న పైసా వసూల్ పాటల వేడుక

తరలిరానున్న తారాగణం



ఖమ్మం సాంస్కృతికం: ఖమ్మంలో 17న భవ్య క్రియేషన్స్ నిర్మించిన హీరో నందమూరి బాలకృష్ణ 101వ చిత్రం పైసా వసూల్ పాటల వేడుక జరుపుతున్నట్టు ఆ చిత్ర నిర్మాత ఆనంద్ ప్రసాద్ వెనిగళ్ల తెలిపారు. మంగళవారం ఖమ్మంలోని ఆదిత్య థియేటర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మంలోని ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్స్‌లో 17 సాయంత్రం ఈ వేడుక జరుగుతుందన్నారు. హీరో నందమూరి బాలకృష్ణ, హీరోయిన్లు శ్రీయ, కేథరిన్, ముస్తాకౌర్, దర్శకుడు పూరీ జగన్నాథ్, సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్, నటీనటులు ఆలీ, పృధ్వీతోపాటు, సాంకేతికవర్గం హాజరవుతారన్నారు. ఖమ్మంలో తొలిసారిగా పెద్దఎత్తున ఆడియో ఆవిష్కరణ జరుగుతుందని ప్రేక్షకులు, జిల్లావాసులు అందరూ ఫంక్షన్‌లకు స్ఫూర్తినివ్వాలని కోరారు. చిత్రాన్ని సెప్టెంబర్ 1న విడుదల చేస్తామన్నారు. బాలకృష్ణ 101వ చిత్రం సందర్భంగా 23 జిల్లాలో ఎస్ఎస్‌సీ, ఇంటర్‌లో అధిక మార్కులు సాధించిన బాలకృష్ణ అభిమానుల పిల్లలకు 101మందికి ఒక్కొక్కరికి రూ.10వేల స్కాలర్‌షిప్ అందించనున్నట్టు తెలిపారు. బాలకృష్ణ అభిమాన సంఘాల జిల్లా అధ్యక్షుడ్ని సంప్రదించాలన్నారు. ఖమ్మం జిల్లా అభిమానులు టి.శ్రీనివాస్ 9059393778 నెంబర్‌లో సంప్రదించాలన్నారు. విలేకరుల సమావేశంలో ఆదిత్య థియేటర్ యజమాన్యం కాంపాటి పిచ్చయ్య, బాలకృష్ణ అభిమానుల సంఘం టి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నిర్మాత ఆనంద్ ప్రసాద్

ప్రాథమిక పాఠశాలలో 'ఏకలవ్య' ఏర్పాటు

ఆగస్టు 15న ప్రారంభించనున్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు

దమ్మపేట: గండుగులపల్లిలో మంజూరైన ఏకలవ్య పాఠశాల ఆ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల భవనంలో తాత్కాలికంగా ఏర్పాటు చేయనున్నట్టు గురుకులాల రీజినల్ కో-ఆర్డినేటర్ బురాన్ తెలిపారు. ఆయన గండుగులపల్లిలోని ప్రాథమిక పాఠశాల భవనాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తాత్కాలిక భవనాల పరిసరాలను పరిశీలించారు. భవనాల నిర్మాణం పూర్తయ్యే వరకు ఈ భవనంలోనే పాఠశాల కొనసాగుతుందన్నారు. 15న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ట్రైకార్ చైర్మన్, ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ప్రారంభించనున్నట్టు బురాన్ తెలిపారు. రీజినల్ కోర్డినేటర్ వెంట ప్రిన్సిపాల్ సీతామహాలక్ష్మి, ఏఈ ప్రసాద్, వెంకటేశ్వరరావు, తుమ్మల శేషు, కాసాని నాగ ప్రసాద్‌లు వున్నారు.



ప్రాథమిక పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న రీజినల్ కో-ఆర్డినేటర్



గతంలో నిత్య కల్యాణంలో పుష్పాలు ఇలా..



సోమవారం ఇలా...

పూజకు పూలేవీ?


- భద్రాద్రి రామయ్య నిత్యకల్యాణానికి పుష్పాల కరవు
- రూ.కోట్ల ఆదాయమున్నా.. అలంకరణలో కోత
- పొదుపు మంత్రమే కారణమా?
- నాలుగు నెలల నుంచి డబ్బులు చెల్లించని దేవస్థానం
- పలుమార్లు పూల సరఫరా నిలిపివేసిన కాంట్రాక్టర్?
- విషయాన్ని గోప్యంగా ఉంచిన అధికారులు

భద్రాచలం: భద్రాచలంలో సోమవారం నిర్వహించిన నిత్యకల్యాణంలో శ్రీసీతారామలక్ష్మణ స్వాములను మూడు మూరల పుష్పాలతో అలంకరించారు. దీనిని చూసినభక్తులు విస్తుపోతున్నారు. రూ.కోట్లఆదాయం గడిస్తున్న భద్రాద్రి దేవస్థానం చివరకు రాముడికి అలంకరించేపుష్పాలలోనూ కోత విధించడం ఏమిటని భక్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. దీనికి కారణం రామాలయంలో ఇటీవల పొదుపు మంత్రం పేరుతో అన్ని విభాగాలపై ఆర్థికభారాన్ని తగ్గిస్తూ వస్తున్నారు. చివరకు రామయ్యకు సైతం ఆర్థిక ఆంక్షలు విధిస్తున్నారు. గతంలో వివిధ రకాల పుష్పాలతో భారీ దండలతో స్వామిని అలంకరించేవారు. ప్రస్తుతం వ్యాపార కోణంలో రామాలయంలో ఆర్థిక ఆంక్షలు అమలు చేస్తుండటంతో రాముడి పూజకు పూలు అవసరం లేదా అనే స్థాయిలో ఆలోచించేలా అధికారులు వ్యవహరిస్తున్న తీరు పట్ల భక్తులు మనోవేదనకు గురవుతున్నారు. ఈ క్రమంలో నిత్య పూజలకు వాడే పుష్పాలను సైతం తగ్గిస్తున్నారు. పూలు సరఫరా చేసే కాంట్రాక్టర్‌కు ఏప్రిల్‌నెల నుంచి బిల్లుల చెల్లింపులు నిలిపివేశారు. రెండునెలల్లో పలుమార్లు స్వామివారికి పూజలు నిర్వహించే సమయానికి సైతం పూలు అందలేదు. దీంతో దేవస్థానం అధికారులు అప్పటికప్పుడు భక్తుల సహకారంతో పూలను సమకూర్చుకొని పూజలు నిర్వహించారు. స్వామి వారి నిత్యపూజలకు పూలు అందని విషయాన్ని సైతం దేవస్థానం అధికారులు బయటకు రాకుండా జాగ్రత్త వహించినట్లు సమాచారం. ఈ సమస్యకు కారణం దేవస్థానం పూల కాంట్రాక్టర్‌కు నిర్ణీత సమయంలో బిల్లులు ఇవ్వకపోవడమని తెలుస్తోంది. జూన్, జూలై నెలల్లో కొన్ని రోజుల పాటు కాంట్రాక్టర్ పూలను సరఫరా చేయలేదు. దీంతో దేవస్థానం అధికారులు అతనికి మెమో జారీ చేశారు. అతడికి చెల్లించాల్సిన బిల్లులను సైతం నిలిపివేసినట్టు సమాచారం. ఏప్రిల్‌లో శ్రీరామనవమికి సంబంధించిన పూల బిల్లులు సైతం నేటికి చెల్లించలేదని విశ్వసనీయంగా తెలుస్తోంది. కాగా అధికారులు మాత్రం కాంట్రాక్టర్ బిల్లును సకాలంలో దాఖలు చేయకపోవడమే కారణమంటున్నారు. అయితే ఒకవేళ అధికారులు పేర్కొన్నదే వాస్తవ మనుకున్నా నేటికీ ఆ బిల్లుచెల్లింపులు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటో అధికారులకే తెలియాలనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. పూలు సరఫరా చేసే కాంట్రాక్టర్‌కు ఏప్రిల్, మే, సంబంధించిన బిల్లులు చెల్లించలేదు. జూన్ నెలలో పూలు సరిగా సరఫరా చేయకపోవడంతో జూలై నెలలో ఇవ్వాల్సిన జూన్ నెల బిల్లు సైతం నిలిపివేశారు. దీంతో దేవ స్థానంలో నిత్య పూజలకు పూల సరఫరా అంతా అస్తవ్యస్తంగా తయారైంది. వాస్తవానికి ఏప్రిల్ నుంచి మార్చి వరకు పూల సరఫరాకు టెండరు నిర్వహించాల్సి ఉంది. టెండరులో పాల్గొనేందుకు ఎవరూ రాకపోవడంతో కొటేషన్ పద్ధతిపై పూల సరఫరా కాంట్రాక్టర్‌ను నియమించుకున్నారు. ప్రతి నెలా పూల కాంట్రాక్టర్‌కు నెలకు రూ.1.80 లక్షలు చెల్లిస్తారు. ముఖ్య మైన రోజుల్లో పూలు సరఫరా చేస్తే రూ.2.50 లక్షల వరకు బిల్లులు చెల్లిస్తున్నారు. ఇటీవల కాలంలో నాలుగు నెలల బిల్లుల చెల్లింపులు వివిధ కారణాలు చూపుతూ దేవస్థానం అధికారులు నిలిపేశారు. దేవస్థానంలో స్వామివారికి నిర్వహించే నిత్య పూజలకు పలుమార్లు పూలు సరఫరాలో ఇబ్బందులు తలెత్తాయని సాక్షాత్తు దేవస్థానం ఉద్యోగ వర్గాలే అంగీకరిస్తున్నాయి.

నేటి నుంచి భద్రాద్రిలో పవిత్రోత్సవాలు

భద్రాచలం: భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో బుధవారంనుంచి పవిత్రోత్సవాలను నిర్వహించనున్నారు. సాయంత్రం పవిత్ర గోదావరి నదీ జలాలనుంచి తీసుకొచ్చిన తీర్థ బిందెతో పవిత్రోత్సవాలకు అంకురార్పణ గావించనున్నారు. ఈ సమయంలో ఆచార్య బ్రహ్మ రుత్వికులకు, వేద పారాయణదారులకు దీక్షా వస్త్రాలను అందచేయనున్నారు. 3న అష్టోత్తర శత కలశావాహన, అగ్ని ప్రతిష్టాపన, సాయంకాలం పవిత్రాదివాసం నిర్వహించనున్నారు. పవిత్రోత్సవాలను పురస్కరించుకొని ఆగస్టు 3 నుంచి 7 వరకు ఆలయంలో నిర్వహించే నిత్య కల్యాణాలను నిలిపివేయనున్నారు.

ఆకాశమెందుకో పచ్చబడ్డది...



మంగళవారం సాయంత్రం 6.50గంటల ప్రాంతంలో పసుపు వర్ణంలో ఆకాశం

చిత్రం: రామకృష్ణాచారి, ఏన్కూరు, ఖమ్మం జిల్లా

ఉపాధి కూలీల ఆధార్ నెంబర్లను అనుసంధానించాలి

జూలూరుపాడు:ఉపాధి సిబ్బంది గ్రామాల్లో పర్యటించి కూలీల ఆధార్ నెంబర్లను సేకరించి బ్యాంకు ఖాతాలకు అనుసంధానించాలని కొత్తగూడెం క్లస్టర్ డీఆర్‌డీఏ ఏపీడీ కరుణాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని అనంతారం గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆధార్ అనుసంధాన ప్రక్రియను పరిశీలించారు.ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ప్రతి ఒక్క కూలీ ఆధార్ నెంబర్ బ్యాంకు ఖాతాకు అనుసంధానమై ఉండాలని, లేకుంటే వేతనాలు అందవని తెలిపారు. కోరిన కూలీలందరికీ పనులు కల్పించేలా క్షేత్ర సహాయకులు చర్యలు తీసుకోవాలన్నారు. సెర్ప్ క్లస్టర్ ఏరియా కో-ఆర్డీనేటర్ కె.రామ్మోహన్‌రావు, క్షేత్ర సహాయకురాలు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

వర్షం రాకతో...
పత్తి రైతుల్లో హర్షం

జూలూరుపాడు: కొన్ని రోజుల నుంచి వర్షాలు ముఖం చాటేయడంతో రైతుల్లో ప్రారంభమైన ఆందోళన వరుణుడు కరుణించడంతో హర్షం వ్యక్తమవుతోంది. మంగళవారం మండలంలోని మాచినేనిపేటతండా, బేతాళపాడు, పడమటనర్సాపురం, జూలూరుపాడు, గుండెపుడి, వినోభానగర్ తదితర గ్రామాలలో ఒక మోస్తారు వర్షం కురవడంతో పత్తి రైతులు ఆనందం వ్యక్తచేస్తున్నారు. వర్షాలు కురవకపోవడంతో కలుపు తీత పనులు సాగక పోవడంతో పాటు, పత్తి మొక్కలు వడిపడి పోతుండడంతో వరుణి కరుణ కోసం ఎదురు చూస్తున్న తరుణంలో కురిసిన వర్షం ఎంతో మేలు చేస్తుందని రైతులు అభిప్రాయ పడుతున్నారు.

రుణమాఫీ అందేనా?

- జాబితాలో పేర్లున్నా దక్కని మాఫీ
- ఆందోళనలో రైతులు
- ఆలస్యమైనా వస్తాయంటున్న అధికారులు



సుజాతనగర్: డివిజన్‌లోని కొందరు రైతులకు రుణమాఫీ అందని ద్రాక్షగా మారింది. రుణమాఫీ జాబితాలో రైతుల పేర్లున్నా ఒక్క విడత రుణమాఫీ కూడా దక్కలేదు. సుజాతనగర్, కొత్తగూడెం, పాల్వంచ అయా బ్యాంకుల పరిధిలోని 1,839 మంది రైతులకు మాఫీ ఫలం అందలేదు. అందరికీ విడతల వారీగా చెల్లించిన ప్రభుత్వం జాబితాలో ఉన్న 1839మందికి చెల్లించకపోవడం పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీరిలో సుజాతనగర్‌కు చెందిన ఏపీజీవీబీలో 359 మంది రైతులు రూ. 1.6కోట్ల బకాయిలున్నాయి. తాము అన్ని ధ్రువపత్రాలూ సక్రమంగానే అందించినా రుణమాఫీ ఎందుకు రావడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. రుణమాఫీ జాబితాలో పేర్లున్నా రుణమాఫీ రాకపోవడంతో బ్యాంకుల్లో వడ్డీ పెరగడం, కొత్తరుణం ఇవ్వకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రుణమాఫీ రాక.. కొత్తలోన్ ఇవ్వక వ్యవసాయ సాగుకు బయటి నుంచి అప్పులు తేవాల్సి వస్తుందని బాధపడుతున్నారు.

అధికారులకు,ఎమ్మెల్యేకు ఎన్నోసార్లు విన్నవించాం..

ఎమ్మెల్యే వెంకటరావు, సంబంధిత అధికారులకు రుణమాఫీకి సంబంధించి సమస్యను విన్నవించామని అయిన ఫలితం రాలేదని రైతులు వాపోతున్నారు. పలు సమావేశాల్లో కలెక్టర్, తహసిల్దార్, ఎమ్మెల్యే, ఎంపీకి సైతం వినతిపత్రాలు అందించినా.. పరిష్కారం కాలేదని వాపోతున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం రుణమాఫీ జాబితాలో ఉండి డబ్బులు ఖాతాల్లో వేయని రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

పట్టించుకోవడం లేదు



జాబితాలో నాపేరున్నా.. రుణమాఫీ రాలేదు. సుజాతనగర్ బ్యాంకులో నాలాంటి రైతులు చాలామంది ఉన్నారు. ఎందుకు చెల్లించడం లేదో అధికారులు చెప్పడం లేదు. మళ్లీ అప్పులు చేసిన వ్యవసాయం చేయాల్సివస్తోంది. **- సీహెచ్.కృష్ణారెడ్డి, రైతు**

సకాలంలో జాబితా వెళ్లక..ఇబ్బందులు

అయా బ్యాంకులు రైతుల జాబితాను సకాలంలో ప్రభుత్వానికి పంపించకపోవడం వల్ల ఇబ్బందులు వచ్చాయి. రుణమాఫీ రాని రైతుల జాబితాను జేడీ దృష్టికి తీసుకెళ్లాం. సమస్య పరిష్కారం అవుతుందని ఆయన చెప్పారు. ఎప్పటిలోగా వస్తుందో కానీ కచ్చితంగా వస్తుంది. కొందరు తొలివిడత జాబితాలో లేరు.కాబట్టి డబ్బులు విడుదల కాలేదు. **-అశోకచక్రవర్తి, తహసీల్దార్**

సినిమాలు

కొత్తగూడెం

- దుర్గా: ఫిదా
- పూర్ణ: గౌతమ్‌నంద
- పరమేశ్వరి: మాయామార్
- విశ్వరూప: వాసుకి
- మహేశ్వరి: నిన్నుకోరి

పాల్వంచ

- వెంకటేశ్వర ఫిదా
- వేణుగోపాల్ వాసుకి
- శాంతి గౌతమ్‌నంద

ప్రధాన ఆసుపత్రి

సూపరింటెండెంట్
డాక్టర్ జనార్దన్ 8008553195
బుధవారం డ్యూటీ డాక్టర్
రూబీజాక్సన్

గ్యాస్ సమాచారం

కొత్తగూడెం ఇండియన్ గ్యాస్ గోడౌన్ నుంచి 1న గ్యాస్ బుక్ చేసుకున్న వారికి 8న సిలిండర్ అందజేస్తారు.
గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్
9848824365

రైతు బజార్ ధరలు

కిలోకి (రూ.ల్లో)		క్యాబేజీ	30
టమోట	50	ఉల్లిగడ్డలు	15
పచ్చిమిర్చి	50	(రైతుబజారు)	
వంకాయ	40	గోరుచిక్కుళ్ల	30
బెండకాయ	40	చామగడ్డ	50
కాకరకాయ	40	అలుగడ్డ	20
బోడకాకర	180	క్యారెట్	80
బీరకాయ	30	తెల్లవంకాయ	30
దొండకాయ	15	తోటకూర	4
చిక్కుళ్ల	40	కొత్తిమీర	20
దోసకాయ	20	చుక్కకూర	3
సొరకాయ	12	బచ్చలకూర	3

పోలీస్ సమాచారం

- డీఎస్పీ 9440795310
- వన్‌టౌన్ సీఐ 9440795314
- టు టౌన్ సీఐ 9440904304
- త్రీ టౌన్ సీఐ 9440904305
- ఓఎస్‌డీ 9440795302

అనుమతి పొందిన గోదాముల్లోనే ఎరువులను నిల్వ చేయాలి

- తనిఖీ స్క్వాడ్ అధికారి సుధాకర్

జూలూరుపాడు: ఎరువుల దుకాణం దారులు తమ నిల్వలను అనుమతి పొందిన గోదాంలలోనే ఉంచాలని, అక్రమంగా వేరే ప్రదేశాలలో నిల్వ చేస్తే.. వాటిని సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని తనిఖీ స్క్వాడ్ అధికారి బి.సుధాకర్ తెలిపారు. జూలూరుపాడులోని పలు ఎరువుల దుకాణాలలో మంగళవారం ఆయన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓఫామ్స్, స్టాక్ నిల్వలకు సంబంధించిన రిజిస్ట్రర్లు, బిల్లుపుస్తకాలను పరిశీలించారు. ఓ ఫామ్స్‌ను లైసెన్సులో జతపరిచిన తరువాతే ఎరువులను విక్రయించాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనాలు, ఎరువులను మాత్రమే విక్రయించాలని, నకిలీ వాటిని విక్రయిస్తే పీడీయాక్ట్ కేసులు నమోదు చేస్తామన్నారు. లైసెన్సులను రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. పోలీస్, టాస్క్ ఫోర్స్, విజిలెన్స్, వ్యవసాయశాఖ అధికారులు కలిసి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో నారెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



ఎరువుల దుకాణంలో ఓఫామ్స్‌ను పరిశీలిస్తున్న అధికారి సుధాకర్

4న టి మాస్ ఫోరం సన్నాహక సమావేశం

కొత్తగూడెం టౌన్: కొత్తగూడెం ఆర్యవైశ్య సత్రంలో నాలుగో తేదీ నిర్వహించే తెలంగాణ సామాజిక, ప్రజా సంఘాల ఐక్యవేదిక (టీ మాస్‌ఫోరం) జిల్లా స్థాయి సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని టి. మాస్‌ఫోరం సన్నాహక నిర్వహణ కమిటీ ఆహ్వాన సంఘం సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు కోరారు. కొత్తగూడెంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచీకరణ నేపథ్యంలో కేంద్రంలో మోడీ పాలన, రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబపాలన తెలంగాణలో ప్రజల ఆశలు ఆకాంక్షలను నీరు గారుస్తున్నాయన్నారు. వీరిపాలనలో ప్రజల జీవన ప్రమాణాలు పెరగక పోగా అంతకంతకు ప్రజాస్వామిక ఫాసిస్టు ధోరణులు ముందుకు వస్తున్నాయన్నారు. జిల్లాలో ఉన్న సంఘాలు, సంస్థలు ఒక తాటిపైకి వచ్చి ప్రజాస్వామ్యాన్ని, హక్కులను కాపాడుకోవాలనే లక్ష్యంతో నిర్వహించే ఈ సన్నాహక సమావేశంలో అందరి అభిప్రాయాలు, సూచనలు, సలహాలు తీసుకుని ఉమ్మడిగా జిల్లా సదస్సులో నిర్ణయిస్తామన్నారు.

మిగతా క్రమబద్ధీకరణకు సానుకూల స్పందన: వజీర్



సీఎండీ ప్రభాకర్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న వజీర్

పాల్వంచ టౌన్: టీఎస్ జెన్కో కాంట్రాక్టు కార్మికులను కొంతమందినే క్రమబద్ధీకరించి మిగిలిన కార్మికులను కూడ క్రమబద్ధీకరరించేందుకు బోర్డు సీఎండి దేవపల్లి ప్రభాకర్‌రావు అంగీకరించినట్లు ఇ 1535 రాష్ట్ర అధ్యక్షుడు వజీర్ తెలిపారు. ఈమేరకు సోమవారం జరిగిన బోర్డు మీటింగ్‌లో సీఎండిని కలిసి వినతిపత్రాన్ని అందచేసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు.జెన్కోలో 4,242 ధరఖాస్తులకు 2,917 క్రమబద్ధీకరణకు నోచుకున్నాయన్నారు. మిగిలిన 1,328కార్మికుల పరిస్థితిపై ఆయనకు వివరించగా సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.

సీఎండిని కలిసిన సీఐటీయూ నాయకులు..: సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిరణ్ కూడ సోమవారం సీఎండి దేవపల్లి ప్రభాకర్‌ను కలిసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. పలు సమస్యలను బోర్డు దృష్టికి తీసుకెళ్లినట్లు వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించినట్లు కిరణ్ తెలిపారు.

న్యాయం జరిగే వరకూ పోరాటం

- భద్రాచలం ఎమ్మెల్యే రాజయ్య పిలుపు
- చింతూరులో పోలవరం నిర్వాసితుల రాస్తారోకో



మాట్లాడుతున్న రాజయ్య

చింతూరు: 'పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ పార్టీలకతీతంగా ఉద్యమిద్దాం... ప్రభుత్వం దిగి వచ్చే వరకూ పోరాడదాం.. మన కేక అమరావతిలో వినిపించాలి.. ఢిల్లీ పెద్దలనూ కదిలించాలి.. అప్పటి వరకు అవిశ్రాంత పోరాటం చేద్దాం' అని భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య పిలుపునిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా చింతూరులో మంగళవారం పోలవరం నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో భారీ రా స్తారోకో నిర్వహించారు. చట్టి కూడలి వద్ద జా తీయ రహదారిని దిగ్బంధించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడారు. పోలవరంతో విలీన మండలాల ప్రజలు జలస మాధి అ వుతుంటే పాలకులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారన్నారు. వి లీన మండలాల నిర్వాసితులకు పట్టిసీమ తరహాలోనే భూపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈ నెల 17,18 తేదీల్లో విలీన మండలాల్లో సంపూర్ణ బంద్ పా టిద్దామన్నారు.



ట్రాక్టర్లపై వస్తున్న నిర్వాసితులు

ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

బూర్గంపాడు: బూర్గంపాడు మండల పరిధిలోని పినపాక పట్టీనగర్ గ్రామ పంచాయతీలో గల ఉప్పసాక గ్రామంలో మంగళ వా రం ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యా న్ని పట్టుకున్నారు. దమ్మపేట మం డలానికి చెందిన కాలోజు శ్రీను అనే వ్యక్తి ఏపీ37వై9546 అనే నెం బరు గల ఆటోలో పాల్వంచ మండలం పాండురంగాపురం నుం చి ఉప్పసాక వైపు సరఫరా చేస్తున్న క్రమంలో సమాచారం అం దుకున్న సివిల్ సప్లయ్ అధికారులు దాడి చేశారు. పట్టుకున్న రేషను బియ్యాన్ని బూర్గంపాడు తహసీల్దారు కార్యాలయానికి తరలించి 6ఏ కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో పాల్వంచ, భద్రాచలం, కొత్త గూడెం సివిల్ సప్లయ్ అధికారులు భగవాన్‌రెనెడ్డి, కిషోర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి

నామా బుచ్చయ్య, వైద్యాధికారి, శేఖరంబంజర

పాల్వంచ టౌన్: ప్రభుత్వం కల్పిస్తున్న ఆధునిక సౌకర్యాలతో రోగులకు మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి చేస్తున్నామని శేఖరంబంజరు యూపీహెచ్‌సీ వైద్యాధికారి నామ బుచ్చయ్య తెలిపారు. ఆయనతో 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూ..

ఆంధ్రజ్యోతి: మీ ఆసుపత్రి పరిధిలో ఎన్ని గ్రామాలున్నాయి? జనాభా ఎంత..?

డాక్టర్: ఆసుపత్రి పరిధిలో 20 గ్రామాల వరకు ఉన్నాయి. సుమారు 26వేల పైచిలుకు జనాభాకు వైద్యసేవలను అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: రోజు వారి ఎంతమంది వైద్య సహాయం పొందుతారు..?

డాక్టర్: ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు పని చేస్తుంది. రోజు సుమారు 70నుంచి 80మంది వరకు వైద్య సహాయం పొందుతారు. ఎమర్జెన్సీ అయితే ఏ సమయంలోనైనా నేనూ అందుబాటులో ఉంటాను.

ఆంధ్రజ్యోతి: ఎక్కువ ఎలాంటి కేసులు వస్తుంటాయి?

డాక్టర్: ఎక్కువగా జ్వరాలు, వాంతులు, విరోచనాలు, పారిశ్రామిక ప్రాంతం కావడంతో చిన్న దెబ్బలు తగిలిన వాళ్లు వస్తుంటారు. ప్రతి బుధవారం తల్లి పిల్లలకు ఇమ్యూనైజేషన్ అందిస్తాం. (గర్భిణులకు, చిన్న పిల్లలకు వ్యాక్సిన్).

ఆంధ్రజ్యోతి: ఆసుపత్రిలో ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయి? సిబ్బంది ఎందరు?

డాక్టర్: ఆసుపత్రిని ఇటీవలనే అదనపు గదులు, ఏసీ, ఈసీజీ మిషన్ సౌకర్యం కల్పించారు. నాతో సహా 12మంది ఉన్నారు. నలుగురు ఎఎన్‌ఎంలు ఇద్దరు స్టాఫ్‌నర్సులు, ఎల్‌టీ, ఎకౌంటెంట్, సీవో, వాచ్‌మెన్, స్వీపరు ఒకరు చొప్పునఉన్నారు.

జిరాక్స్ సెంటర్ల వద్ద సందడి



జిరాక్స్ సెంటర్ వద్ద కార్మికులు

పాల్వంచ టౌన్: విద్యుత్ కర్మాగారాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణకు అర్హత సాధించిన కేటీపీఎస్ కార్మికులతో జిరాక్స్ సెంటర్ల వద్ద సందడి నెలకొంది. సమర్పించాల్సిన ధ్రువపత్రాలు, అగ్రిమెంట్ చేసేందుకు బాండ్ పేపర్ల అవసరంతో అయా షాపుల వద్ద ధ్రువీకరణపత్రాల నకళ్ల కోసం కార్మికులు జిరాక్స్ సెంటర్ల వద్ద బారులు తీరారు. అక్కడే కూర్చొని కావాల్సిన ధ్రువపత్రాల కోసం ధరఖాస్తులను సైతం నింపే పక్రియను చేపట్టారు. కేటీపీఎస్ ఐదు,ఆరు దశలు, వోఅండ్ఎం మొత్తం 1,600పై చిలుకు కార్మికులు క్రమబద్దీకరణకు అర్హత సాధించారు.



సెంటర్ వద్ద కాంట్రాక్టు కార్మికులు

హరితహారం ఆవశ్యకతను గుర్తించాలి: ఎమ్మెల్యే జలగం



ప్రజాప్రతినిధులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే జలగం వెంకటరావు

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: చెడుగాలిని పీల్చి మంచి గాలిని ఇచ్చే చెట్లు మానవ జీవితంలో ఓ భాగమేనని అందరూ గుర్తించి మొక్కలు నాటడం అలవాటుగా మార్చుకోవాలని ఎమ్మెల్యే జలగం వెంకటరావు కోరారు. లక్ష్మీదేవిపల్లి వ్యవసాయ మార్కెట్‌లో మంగళ వారం హరితహారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జలగం, ఎంపీపీ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, కార్యదర్శి, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. నాటిన ప్రతి మొక్క బతికేలా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే సూచించారు. పండ్లనిచ్చే మొక్కలకే అధికంగా నాటాలన్నారు. పాఠశాల విద్యార్థుల్లో సి విటమిన్ లోపం ఎక్కువగా కనిపిస్తోందని.. ఆ లోటును భర్తీ చేసేందుకు పాఠశాలల్లో జామ, ఉసిరి మొక్కలను నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణోత్ కేస్లీ, మార్కెట్ చైర్మన్ హరిలాల్, సెక్రటరీ నిర్మల, వ్యవసాయశాఖ ఎడి కరుణ శ్రీ, ఎంపీటీసీ పద్మ, సర్పంచ్ వశ్యానాయక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



నాటిన మొక్కకు నీరు పోస్తున్న ఎమ్మెల్యే జలగం

ఐరన్ పదార్థాలు అధికంగా తీసుకోవాలి

- వైద్యురాలు గీత సూచన
- ఏఎన్‌ఎంలు, ఆశాలతో సమావేశం

జూలూరుపాడు: గర్భిణులు, బాలింతలు ఐరన్ పదార్థాలు అధికంగా ఉన్న వాటిని తీసుకోవడం ద్వారా రక్త హీనత తలెత్తకుండా ఉండడంతో పాటు, సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉంటారని, పుట్టబోయే బిడ్డల్లో కూడా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని వైద్యురాలు ఎస్.గీత తెలిపారు. మంగళవారం జూలూరుపాడులోని పీహెచ్‌సీలో ఏఎన్‌ఎంల, ఆశా కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి ఐరన్ అధికంగా ఉండే పాలు, కోడి గుడ్డు, ఆకు కూరలు తీసుకునే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. కిషోర బాలికల్లో కూడా రక్త హీనత తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలన్నారు. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల కలిగే అనార్థాలను గ్రామస్థులకు వివరించాలన్నారు. మిజిల్స్ రుబిల్లా వ్యాక్సిన్ ఆగస్టు 17నుంచి ప్రభుత్వం అందుబాటులోకి తెస్తుందని, చిన్నారులు, విద్యార్థులకు ఈ వ్యాక్సిన్‌ను అందించాలని తెలిపారు. పుట్టిన బిడ్డలకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలనే అందించాలని, ఆ తరువాత పౌష్టికాహారాన్ని అందిస్తూ రెండు సంవత్సరాల వయస్సు వరకు తల్లి పాలను ఇవ్వాలని తెలిపారు.టీబీ సూపర్ వైజర్ లాలయ్య, హెల్త్ సూపర్ వైజర్ సుభద్ర, ఆరోగ్య మిత్ర రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల ద్వారానే సంపూర్ణ రక్షణ

శిశువులు తల్లిపాల ద్వారానే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండడంతో పాటు, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ టీచర్లు సూచించారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మంగళవారం మండలంలోని పలు గ్రామాలలో వారు పర్యటించి తల్లిపాలను ద్వారా కలిగే లాభాలపై బాలింతలకు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తల్లి పాలు అమృతం వంటివని, బిడ్డ ఆరోగ్యానికి తల్లి పాలే శ్రేయస్కకరమని తెలిపారు. పుట్టిన గంటలోపే చిన్నారులు ముర్రుపాలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు లలిత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న వైద్యురాలు గీత, హాజరైన ఏఎన్‌ఎంలు



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి కాసాని అయిలయ్య

పట్టణాలను తాకట్టు పెడుతున్న ప్రభుత్వం: అయిలయ్య


కొత్తగూడెం టౌన్: ప్రభుత్వ, ప్రైయివేట్ భాగస్వామ్యం-పీపీపీ నిధులతో టీఆర్ఎస్ ప్రభుత్వం పట్టణాలను అతివేగంగా ముందుకు వెళుతోందని ఫలితంగా సామాన్య, మధ్య తరగతి ప్రజలపై భారాలు మోపేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని, ఈ మేరకు ఇప్పటికే 1500 కోట్ల నిధులను సేకరించారని జిల్లా సీపీఎం కార్యదర్శి కాసాని అయిలయ్య తెలిపారు. మంగళవారం మంచికంటిభవన్‌లో జరిగిన కొత్తగూడెం పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కీలకరంగాలైన నీటి పారుదల, సరఫరా నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల్లో అభివృద్ధి పనుల పేరుపై ప్రపంచ బ్యాంకు, జపాన్ ఇంటర్నేషనల్ కో ఆపరేషన్ ఏజెన్సీ సంయుక్తంగా తెలంగాణ ప్రభుత్వానికి ఆంక్షలతో కూడిన నిధులు ఇవ్వడం రాష్ట్ర ప్రజలపై భారాలు మోపడమేనన్నారు. టీడీపీ, కాంగ్రెస్ నడిచిన బాటలోనే నేటి ప్రభుత్వం కూడా నడుస్తోందని, వాటి విధానాలనే అవలంభిస్తోందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ పట్టణ కార్యదర్శి భూక్యా రమేష్, కార్యదర్శివర్గసభ్యులు జునుమాల నగేష్, తాటిపర్తి అనిల్, నాయకులు పాల్గొన్నారు.

టువీలర్ మెకానిక్‌ల నూతన కమిటీ

పాల్వంచ టౌన్: పాల్వంచ మోటారు సైకిల్ మెకానిక్ వర్కర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటైంది. సోమవారం జరిగిన అసోసియేషన్ సమావేశంలో అధ్యక్షుడిగా బొబ్బిశెట్టి శ్రావణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా గుండ్రాతి మోహన్‌రావు, కోశాధికారిగా మొగిలిశెట్టి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా ఎస్‌కె. అలీం, గౌరవ అధ్యక్షుడిగా ఎర్ర శ్రీనివాస్‌రావు, గౌరవ సలహాదారుగా చిన్నం లక్ష్మీనారాయణ సహా ఉపాధ్యక్షులుగా ముగ్గురు, కార్యవర్గసభ్యులుగా ఐదుగురుతో కమిటీని ఏర్పాటు చేశారు.



మోహన్‌రావు
ప్రధానకార్యదర్శి



నాగేశ్వరరావు
కోశాధికారి

నేడు ఇల్లెందులో కంటి వైద్య శిబిరం

ఇల్లెందుటౌన్‌: ఇల్లెందు పట్టణంలోని జేకే కాలనీ సీతఆర్‌ క్లబ్‌లో జమాతే ఇస్లామి హింద్‌ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వ హిస్తున్నట్లు డాక్టర్‌ టీ. సుధాకర్‌ తెలిపారు. మంగళవారం ఇల్లెందులో ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జామాతే అధ్య క్షులు ఎస్‌ఏ. సమద్‌, అనీస్‌, డాక్టర్‌ సుధాకర్‌ మాట్లాడారు.

ఇల్లెందు సినిమాలు

కళాంజలి	- ఫిదా
లలిత్‌ కళామందిర్‌	- గౌతమ్‌నంద
శ్రీ సీతారామ	- వాసుకి

గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే కోరం కనకయ్య ● తడికలపూడిలో గొర్రెల పంపిణీ ● ఇల్లెందులో కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత


గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే


చెక్కు అందజేస్తున్న దృశ్యం

టేకులపల్లి: గ్రామీణాభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. మండలంలోని తడికలపూడి గ్రామంలో మొదటి విడతలో మంజూరైన 14యూనిట్లకు గాను ఎనిమిది యూనిట్లు లబ్ధిదారులకు గొర్రెలను మంగళ వారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను సద్విని యోగం చేసుకోని అభివృద్ధి చెందాలని లబ్ధిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు లక్కినేని సురేందర్‌రావు, ఎంపీటీసీ సభ్యురాలు లాకావతు లక్ష్మీ, సర్పంచులు పూ నెం సురేందర్‌, భట్టు శివ, పశువైద్యాధికారి సంతోష్‌, టేకులపల్లి సీఐ దోమల రమేష్‌, తడికలపూడి మాజీ సర్పంచ్‌ బానోతు కిషన్‌, సంఘం అధ్యక్షుడు చీమల రాంబాబు, పెదబోయిన మదనయ్య తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాల్లో వెలుగులు..

ఇల్లెందురూరల్‌: కల్యాణలక్ష్మీ పథకంతో పేదల కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత టీఆర్‌ఎస్‌ ప్రభుత్వానికే దక్కుతుం దని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పే ర్కొన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్‌ కార్యాలయంలో కల్యాణలక్ష్మీ, షాదీముబారక్‌ ద్వారా మంజూరైన చెక్కులను 28 లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు జరుగుతు న్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహ సీల్దార్‌ శ్రీనివాసులు, వ్యవసాయ మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ భూక్య నాగేశ్వర్‌రావు, వైస్‌చై ర్మన్‌ తాటిభిక్షం, ఆత్మ కమిటీ చైర్మన్‌ ముక్తి కృష్ణ, ఎంపీపీ మూడ్‌ సరస్వతి, టీఆర్‌ఎస్‌ కౌన్సిలర్‌ ఎస్‌డీ. జానీ పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్‌కు స్థలం పరిశీలన

మండలంలోని లచ్చగూడెం గ్రామంలో రూ. 1.68 కోట్లతో విద్యుత్‌సబ్‌స్టేషన్‌ నిర్మా ణానికి శ్రీకారం చుట్టారు. మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య, తహసీల్దార్‌ శ్రీనివాసులు, విద్యుత్‌శాఖ డీఈ పురుషోత్తం, ఇతర అధికారులు సబ్‌స్టేషన్‌ నిర్మాణానికి స్థ లాన్ని పరిశీలించారు.

హాస్టల్‌ను సందర్శించిన ఏఎస్‌డబ్ల్యూవో


వార్డెన్‌ను వివరాలు అడుగుతున్న జయరాజు

ఇల్లెందుటౌన్‌: ఇల్లెందు పట్టణం కోర్టు ఏరియా లోగల ఎస్సీ బాలుర హాస్టల్‌కు వార్డెన్‌ను విధులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యా ర్థులు ఆందోళన చేపట్టడంతో మంగళవారం కొత్త గూడెం ఏఎస్‌డబ్ల్యూవో జయరాజు ఎస్సీ హాస్టల్‌ను సందర్శించారు. హాస్టల్‌ విద్యార్థులకు అందిస్తున్న సౌక ర్యాలను అడిగి తెలుసుకున్నారు. వార్డెన్‌ పూర్ణచందర్‌ రావును రెగ్యులర్‌గా హాస్టల్‌లో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. తనకు వేరే హాస్టల్‌లో పూర్తిస్థాయి బాధ్యతలు ఉన్నాయని అనారోగ్య కారణంగా ఇల్లెందు ఎస్సీ హాస్టల్‌లో విధులు నిర్వహించే అవకాశంలేదని ఏఎస్‌డబ్ల్యూవోకు ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా ఏఎస్‌డబ్ల్యూవో జయరాజు మాట్లాడుతూ పూర్తిస్థాయి వార్డెన్‌ను కేటాయించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బం దులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

బాంచన్‌ సారు.. మా పొట్ట కొట్టొద్దు

పోలీసుల ఇక్కట్లపై ఎమ్మెల్యే కనకయ్యకు మొరపెట్టుకున్న మహిళలు


ప్రాధేయపడుతున్న మహిళలు

ఇల్లెందు: అయ్యా... మీకు దండం పెడ్తం మేము రోజూ బజార్ల కూరగాయలు అమ్ము కుంటేనే పొట్టనిండుద్ది... పోలీసోళ్లు రోడ్డు పక్కన అమ్ముకోనియట్టే... రోజూ ఇబ్బందులు పెడ్తన్రు... నీ కాల్మొక్తం సారు... మా పొట్ట కొట్టొద్దని పోలీసోళ్లకి చెప్పండి... అంటూ ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు మెయిన్‌ బజారులో కూరగాయలు అమ్మే మహిళలు మొరపెట్టుకున్నారు. మంగళ వారం సాయంత్రం కూరగాయల మార్కెట్‌ సమీపంలో మెయిన్‌రోడ్డు చెంత కూరగా యలు, కొత్తిమీర, నిమ్మకాలు తదితర నిత్యా వసరాలు అమ్ముకునే మహిళలంతా ఎమ్మెల్యే కనకయ్యను కలిసి తమ గోడు వెల్లబోసుకు న్నారు. పట్టణంలోని మెయిన్‌రోడ్డులో ట్రాఫిక్‌ నియంత్రించేందుకు, రహదారిపై రాకపోక లకు అడ్డుగా ఉంటున్న వివిధ రకాల అమ్మ కందార్లను తొలగించేందుకు పోలీసులు చర్యలు చేపడుతున్నారు. మహిళలంతా తర లివచ్చి ఎమ్మెల్యే కనకయ్యకు సమస్య చెప్పగా స్పందించిన ఆయన బాధితులకు న్యాయం చేస్తానంటూ హామీ ఇచ్చారు.

'హరితహారంపై అవగాహన కల్పించాలి'


తడికలపూడి గ్రామంలో..

ఇల్లెందురూరల్‌: హరితహారంలో విద్యా ర్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రజలను చైతన్య పర్చాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. టీఆర్‌ఎస్వీ జిల్లా కన్వీనర్‌ పడిదల నవీన్‌ ఆ ధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎస్‌ఎంఎస్‌ హాస్టల్‌ ప్రాంగణంలో హరితహారం కార్యక్ర మాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ దిండిగాల రాజేం దర్‌, సిలివేరు సత్యనారాయణ, సదానందం, ఎస్‌డీ. జానీ, అక్కిరాజుగణేష్‌, మండలరాము, ధనుంజయ్‌, టీఆర్‌ఎస్వీ నాయకులు చికటి కార్తీక్‌, మెరుగు కార్తీక్‌, ఏటీడబ్ల్యూవో సత్యనా రాయణ, వార్డెన్‌ రూపాదేవి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌ సెట్‌రామ్‌ పాల్గొన్నారు.

టేకులపల్లి: హరితహారంలో భాగంగా మండలంలోని స్టేషన్‌ తడికలపూడి గ్రామంలో ఎమ్మెల్యే మంగళవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు లక్కినేని సురేందర్‌రావు, సీఐ రమేష్‌, ఈజీఎస్‌ ఏపీవో ప్రమీల, సర్పంచులు సురేందర్‌, శివ, నాయకులు వెంకన్న, కిషన్‌, లాకావతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పట్టాదారు పుస్తకాలపై సమగ్ర సర్వే

ఇల్లెందురూరల్‌: ఇల్లెందు మండలంలో నకిలీ పట్టాదారు పాస్‌పుస్తకాలు, పహణీలు, ఆర్‌వోఎఫ్‌ఆర్‌లపై సమగ్ర సర్వే చేపట్టనున్నట్లు తహసీల్దార్‌ శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో వివిధ బ్యాంకుల్లో, నకిలీ పత్రాలతో రూ. కోట్లాది ప్రభుత్వ రుణాలు పొందినట్లు ఫిర్యాదులు అందాయని, వాటిపై సమగ్ర విచారణ చేసడతామన్నారు. రైతులు, రుణదారులు సహకరించాలని కోరారు.

ఆంజనేయస్వామికి ఆభరణాల బహూకరణ


ఆభరణాలు ఇస్తున్న దృశ్యం

ఇల్లెందురూరల్‌: మండల పరిధిలోని ఆంజనేయ పురం అభయాంజనేయస్వామి ఆలయానికి గార్లపాటి రాంరెడ్డి, ఉమాదేవి దంపతులు రూ. నాలుగు లక్షల వి లువైన వెండి ఆభరణాలను బహూకరించారు. ఆంజనేయ స్వామికి వెండి కిరీటంతోపాటు ఇతర ఆభరణాలను మేళ తాళాలతో, గ్రామంలో ఊరేగించి స్వామి వారికి అలంక రించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఆలయ కమిటీ నాయకులు బైరెడ్డి అనిల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, బొగ్గారపురాము, రాంబాబు, రంగారావు పాల్గొన్నారు.

'తీజ్‌ వేడుకలను అధికారికంగా నిర్వహించాలి'

ఇల్లెందుటౌన్‌: లంబాడాలు ఎంతో పవి త్రంగా నిర్వహించే తీజ్‌ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారింగా నిర్వహించాలని భగవాన్‌ సంత్‌ సేవాలాల్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు అజ్మీర మాంజ్యానాయక్‌, ప్రధాన కార్యదర్శి బానోత్‌ రవినాయక్‌ మంగళవారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

'డిటెన్షన్‌ విధానాన్ని ఉపసంహరించుకోవాలి'

టేకులపల్లి: రాబోయె విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలనుకొంటున్న డిటెన్షన్‌ విధానాన్ని ప్రభుత్వాలు ఉపసంహరించు కోవాలని టీఎస్‌యూటీఎఫ్‌ ఉపాధ్యక్షురాలు వాసం వరలక్ష్మీ డిమాండ్‌ చేశారు. టేకు లపల్లిలో మంగళవారం జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. డిటెన్షన్‌ ప్రవేటీకరణకు అనుకూలమని, విద్యార్థులకు నష్టమన్నారు. ఈ సమావేశంలో సంఘ మండల అధ్యక్షుడు కిషోర్‌ సింగ్‌, నాయకులు మధుసూదన్‌రావు, రవికుమార్‌, నాగలక్ష్మీ, హరికుమార్‌, రాంచందర్‌రావు, వీరన్న, కృష్ణ, పాండురాజు, రాంజీ, ప్రసాదరావు, మాన్‌సింగ్‌ పాల్గొన్నారు.

ఉద్యోగాలు కల్పిస్తే కోర్టుకెళ్లటం దుర్మార్గం: జడ్పీటీసీ

టేకులపల్లి: చాలీచాలని జీతాలతో ఏళ్లతరబడి విద్యుత్‌శాఖలో బతుకులీడుస్తున్న ఔట్‌ సోర్సింగ్‌ ఉద్యోగులను పర్మినెంట్‌ చేస్తే హర్షించేదిపోయి ఉద్యోగాలు ఎలా ఇచ్చారని కాంగ్రెస్‌ నాయకులు కోర్టు వెళ్లటం దుర్మార్గపు చర్యఅని టేకులపల్లి జడ్పీటీసీ సభ్యులు లక్కినేని సురేందర్‌రావు అన్నారు. టేకులపల్లిలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

ప్రముఖ వ్యాపారి తేలుకుంట్ల మోహన్‌రావు కన్నుమూత



ఇల్లెందుటౌన్‌: ఇల్లెందు పట్టణంలోని పటేల్‌చౌక్‌ ఏరియాకు చెందిన ప్రముఖ కెమిస్ట్‌, డ్రగ్గిస్ట్‌ వ్యా పారి తేలుకుంట్ల మోహన్‌రా వు(80)మంగళవారం మృతిచెందారు. గత 10 రోజుల క్రితం ఇంట్లో కాలు జారీ కిందప డిపోవడంతో తలకు తీవ్రగాయాలు కాగా కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఓ ప్ర వేట్‌ వైద్యశాలకు తరలించారు. తగిన చికి త్సలు నిర్వహించినప్పటికీ ఫలితం లేకపోవ డంతో మంగళవారం ఉదయం తెల్లవారుజా మున మృతిచెందారు. మృతదేహాన్ని ఇల్లెందు పట్టణంలోని పటేల్‌చౌక్‌లోగల స్వ గృహానికి తరలించారు.

'కాంట్రాక్టు ఉపాధ్యాయుడి కుటుంబాన్ని ఆదుకోవాలి'

టేకులపల్లి: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కారేపల్లి మండలం బాగ్యనగర్‌ తండాకు చెందిన కాంట్రాక్టు ఉపాధ్యాయుడు గుగులోతు రాందాస్‌ కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ గిరిజన సమితి జిల్లా అధ్యక్షుడు గుగులోతు కిషన్‌ నాయక్‌ డిమాండ్‌ చేశారు. టేకులపల్లిలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాందాస్‌ మృతితో మరణించటంతో కుటుంబం వీధిన పడిందన్నారు. సమావేశంలో తెలంగాణ గిజన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్యా లక్ష్మణ నాయక్‌, ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోతు రవి నాయక్‌, మండల కార్యదర్శి మూడు వాపునాయక్‌, నాయకులు ధర్మయ

సమస్యలు పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ ఆందోళనలు

ఇల్లెందుటౌన్‌: ఇల్లెందుపట్టణం, మండ లంలోని జేబీఎస్‌, సుభాష్‌నగర్‌ హైస్కూల్‌లో విద్యార్థుల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్‌ చేస్తూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లెందులో వేర్వేరుగా ఆందోళ నలు చేపట్టారు. తొలుత పట్టణంలోని జేబీఎస్‌ పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించా రు. విద్యార్థులకు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు అందించాలని డిమాండ్‌ చేస్తూ తహసీల్దార్‌ శ్రీనివాసులకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కాళంగి హరికృష్ణ మాట్లాడుతూ ఎస్సీ హాస్టల్‌ వార్డన్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బయ్యా అభిమన్యూ, సాగర్‌, సాయి, వివేక్‌, ఆజాద్‌, షాహిద్‌ పాల్గొన్నారు.

దరఖాస్తుల్లో తప్పుల్లేకుండా చూడాలి

టేకులపల్లి: కళ్యాణలక్ష్మి పథకం కోసం అర్హులైనవారు ఆన్‌లైన్‌లో చేసుకొనే దరఖాస్తులను తప్పులతడకలుగా చేస్తున్నా రని, తప్పులు లేకుండా దరఖాస్తు చేయా లని టేకులపల్లి తహసీల్దార్‌ అంజలరాజు మంగళవారం సూచించారు.

108 సిబ్బందికి ప్రశంసా పత్రాలు

టేకులపల్లి: టేకులపల్లిలో 108 ఈఎంటీ లుగా పనిచేస్తున్న రామకృష్ణ, ఉజ్వల్‌ మంగళవారం వరంగల్‌ కేయూలో జరిగిన కార్యక్రమంలో వారు ఉత్తమ సేవలందిం చినందుకు గాను ప్రశంసా పత్రాలను అందుకున్నారు.